# సులభశైలిలో దివ్యఖుర్ఆన్
# ఇరవై ఎనిమిదవ కాండము

[ తెలుగు ]

## ترجمة معاني القرآن الكريم - الجزء 28

[اللغة التلغو ]


రబువ జాలియాత్

الجاليات بالربوة

అనువాదం : - ఇఖ్బాల్ అహ్మద్

ترجمة: - إقبال أحمد

పునర్విమర్శ : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రీ

مراجعة: مولانا عبد السلام أمري



రబువ జాలియాత్ - రియాద్

المكتب التعاوني للدعوة وتوعية الجاليات بالربوة بمدينة الرياض

2009 –1430

islamhouse.com

**28**

قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ: خَيْرُكُمْ مَنْ تَعَلَّمَ الْقُرْآنَ وَعَلَّمَهُ (بخاری)

ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన్ తఅల్లమల్ ఖుర్ఆన వ అల్లమహూ
దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం సెలవిచ్చారు. ''ఖుర్ఆన్‌ను
అభ్యసించి ఇతరులకు నేర్పిన వాడే మీలో అందరికన్నా ఉత్తముడు'' (బుఖారీ)




# ఇరవై ఎనిమిదవ భాగం - ఖద్ సమిఅల్లాహు

ఇందులో ఖుర్ఆన్‌తో పాటు దాని అనువాదం వ్యాఖ్యానం కూడా ఉన్నాయి దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. ఇందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయి, మౌలానా సనావుల్లా అమృతసరీ తర్జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్. తైసీరుల్ ఖుర్ఆన్ హాఫిజ్ అతీఖుర్రహ్మాన్ కీలానీ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్ మరియు మౌలానా సఫీఉర్రహ్మాన్ ముబారక్ పూరీ, తఫ్సీరుల్ ఖుర్ఆన్ కరీమ్ మౌలానా జూనాగడీ మక్కాముకర్రమహ్ సౌదీ అరబ్‌లు చేర్చబడి ఉన్నాయి.


సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం : మౌలానా ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ

98667 52878



ప్రకాశకులు : ఇదార ఫిక్రె ఆఖిరత్

అధ్యక్షులు : ముహమ్మద్ హారూన్ అన్సారీ గారు


---


Contact Address :

**MOULANA ABDUL SALAM UMRI**

Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad - 500 008, A.P.

**Phone : 94407 24403**

**28**

قَالَ رَسُوْلُ اللهِ ﷺ: خَيْرُكُمْ مَنْ تَعَلَّمَ الْقُرْآنَ وَعَلَّمَهُ (بخاری)

ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన్ తఅల్లమల్ ఖుర్ఆన వ అల్లమహూ
దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం సెలవిచ్చారు. ''ఖుర్ఆన్‌ను అభ్యసించి ఇతరులకు నేర్పిన వాడే మీలో అందరికన్నా ఉత్తముడు'' (బుఖారీ)

# ఇరవై ఎనిమిదవ భాగం - ఖద్ సమిఅల్లాహు

ఇందులో ఖుర్ఆన్‌తో పాటు దాని అనువాదం వ్యాఖ్యానం కూడా ఉన్నాయి దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. ఇందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయి, మౌలానా సనావుల్లా అమృతసరీ తర్జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్. తైసీరుల్ ఖుర్ఆన్ హాఫిజ్ అతీఖుర్రహ్మాన్ కీలానీ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్ మరియు మౌలానా సఫీఉర్రహ్మాన్ ముబారక్ పూరీ, తఫ్సీరుల్ ఖుర్ఆన్ కరీమ్ మౌలానా జూనాగడీ మక్కాముకర్రమహ్ సౌదీ అరబ్‌లు చేర్చబడి ఉన్నాయి.


సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం : మౌలానా ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ

98667 52878



ప్రకాశకులు : ఇదార ఫిక్రె ఆఖిరత్

అధ్యక్షులు : ముహమ్మద్ హారూన్ అన్సారీ గారు



Contact Address :

**MOULANA ABDUL SALAM UMRI**

Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad - 500 008, A.P.

**Phone : 94407 24403**

## సూరతుల్ ముజాదలహ్ పరిచయం

ఈ సూరహ్ మదీనాలో అవతరించబడింది. ఇందులో 33 వాక్యాలు 3 రుకూలు ఉన్నాయి. వ్యాఖ్యాన కర్తల ప్రకారం ఈ వాక్యం ఖౌల బిన్తె సఅలబ, ఆమె భర్త గురించి అవతరించబడింది. ఒక రోజు ఔస్ బిన్ సామిత్ కోపంగా తన భార్యను నీవునా తల్లితో సమానం అని అన్నారు. ఆరోజుల్లో జిహార్‌ను తలాఖ్‌గా భావించేవారు. వీరిద్దరికీ చిన్న చిన్న పిల్లలు ఉండేవారు. ఇంకా ఇద్దరూ అధికవయస్కులే అందుచేత ఖౌల(ర) ప్రవక్త (స) వద్దకువచ్చి జరిగినదంతా విన్నవించుకుంది. ఒక ఉల్లేఖనలో ఆమె "ఓ ప్రవక్తా! యవ్వనంలో నేను అతనికి సుఖ పెట్టాను, ఇప్పుడు ఆయన నన్ను జిహార్ చేసారు. అని విన్నవించుకుంది. దానికి ప్రవక్త (స) దీన్ని గురించి ఏవిధమైన దైవవాణి అవతరించలేదని సమాధానమిచ్చారు. అప్పడు ఆమె ప్రతి విషయానికి దైవవాణి అవతరిస్తుంది మరి దీన్ని గురించేనాదైవవాణి రాలేదు అని నిరాశగా అన్నారు. దానికి ప్రవక్త (స) అవును విషయం ఇదే "అని సమాధానం ఇచ్చారు. అప్పుడు ఆమె అయితే నేను అల్లాహ్‌కే పిర్యాదు చేస్తాను అని అన్నారు. అప్పుడు ఈసమస్యకు ప్రవక్త(స) కాదు అల్లాహ్ పరిష్కరించి ఈ వాక్యం అవతరించబడిందని పేర్కొనడం జరిగింది.

ఇంకా గ్రంథప్రజలు జిహాద్‌ను వ్యతిరేకించారని, కపటాకారులు ముస్లిములు దీనికి వ్యతిరేకంగా స్పందించారని దీని వల్ల ముస్లిములు బలహీనుమలౌతారని భావించారని, అయితే ఇటువంటి వారే అవమానానికి గురవుతారని అల్లాహ్ హెచ్చరించారని, ఇది అల్లాహ్ అంతిమ తీర్పు అని, జయం, సాఫల్యం కేవలం అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తలకే చెందుతాయని పేర్కొనడం జరిగింది.

## 1-10 వాక్యాల అనువాదం

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

1. తన భర్త వ్యవహారంలో నీతో వాదిస్తూ ఉన్న, అల్లాహ్‌తో మొరపెట్టుకుంటూ ఉన్న స్త్రీ మాటలను అల్లాహ్ విన్నాడు. అల్లాహ్ మీ ఉభయుల సంభాషణను వింటున్నాడు; ఆయన అన్నీ వినేవాడు, అన్నీ చూసేవాడూను. 2. మీలో ఎవరు తమ భార్యలను "జిహార్" ద్వారా దూరంగా ఉంచుతారో వారికి వారి భార్యలు తల్లులు కాలేరు. వారిని కన్నవారే వారికి తల్లులు, వారు ఎంతో అనుచితమైన, ఎంతో అసత్యమైన మాటను పలుకుతున్నారు. యధార్థమేమిటంటే అల్లాహ్ ఎంతో క్షమించేవాడు, ఉపేక్షించేవాడూను. 3. ఎవరైనా తమ భార్యలను "జిహార్" ద్వారా దూరంగా ఉంచి, ఆ తరువాత తాము అన్న మాటను వారు ఉపసంహరించు కోదలిస్తే, వారు ఉభయులు ఒకరినొకరు తాకకముందే, ఒక బానిసను విడుదల చేయవలసి ఉంటుంది. దీని ద్వారా మీకు ఉపదేశం చేయబడుతోంది; మీరు చేసేదంతా అల్లాహ్‌కు తెలుసు. 4. ఎవరికైనా బానిస లభించని పక్షంలో, ఉభయులు ఒకరినొకరు తాకకముందే, అతను వరసగా రెండు నెలలపాటు ఉపవాసముండాలి. దీన్నికూడ చేసే శక్తిలేనివాడు, అర్వై మంది నిరుపేదలకు భోజనం పెట్టాలి. మీరు అల్లాహ్‌నూ, ఆయన ప్రవక్తనూ విశ్వసించేందుకు ఈ అజ్ఞ ఇవ్వబడుతోంది. ఇవి అల్లాహ్ నిర్ణయించిన హద్దులు. తిరస్కారులకు బాధాకరమైన శిక్షపడుతుంది. 5. అల్లాహ్‌నూ, ఆయన ప్రవక్తనూ

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۝

قَدْ سَمِعَ اللّٰهُ قَوْلَ الَّتِيْ تُجَادِلُكَ فِيْ زَوْجِهَا
وَتَشْتَكِيْٓ اِلَى اللّٰهِ ۖ وَاللّٰهُ يَسْمَعُ تَحَاوُرَكُمَا ۭ اِنَّ اللّٰهَ
سَمِيْعٌۢ بَصِيْرٌ ۝١ اَلَّذِيْنَ يُظٰهِرُوْنَ مِنْكُمْ مِّنْ نِّسَاۗىِٕهِمْ
مَّا هُنَّ اُمَّهٰتِهِمْ ۭ اِنْ اُمَّهٰتُهُمْ اِلَّا الّٰۗـِٔيْ وَلَدْنَهُمْ ۭ وَ
اِنَّهُمْ لَيَقُوْلُوْنَ مُنْكَرًا مِّنَ الْقَوْلِ وَزُوْرًا ۭ وَاِنَّ اللّٰهَ
لَعَفُوٌّ غَفُوْرٌ ۝٢ وَالَّذِيْنَ يُظٰهِرُوْنَ مِنْ نِّسَاۗىِٕهِمْ
ثُمَّ يَعُوْدُوْنَ لِمَا قَالُوْا فَتَحْرِيْرُ رَقَبَةٍ مِّنْ قَبْلِ اَنْ
يَّتَمَاۗسَّا ۭ ذٰلِكُمْ تُوْعَظُوْنَ بِهٖ ۭ وَاللّٰهُ بِمَا تَعْمَلُوْنَ
خَبِيْرٌ ۝٣ فَمَنْ لَّمْ يَجِدْ فَصِيَامُ شَهْرَيْنِ مُتَتَابِعَيْنِ
مِنْ قَبْلِ اَنْ يَّتَمَاۗسَّا ۚ فَمَنْ لَّمْ يَسْتَطِعْ فَاِطْعَامُ سِتِّيْنَ
مِسْكِيْنًا ۭ ذٰلِكَ لِتُؤْمِنُوْا بِاللّٰهِ وَرَسُوْلِهٖ ۭ وَتِلْكَ حُدُوْدُ
اللّٰهِ ۭ وَلِلْكٰفِرِيْنَ عَذَابٌ اَلِيْمٌ ۝٤ اِنَّ الَّذِيْنَ يُحَاۗدُّوْنَ

اللهَ وَرَسُولَهُ كُبِتُوا كَمَا كُبِتَ الَّذِينَ مِن قَبْلِهِمْ وَقَدْ
أَنزَلْنَا آيَاتٍ بَيِّنَاتٍ ۚ وَلِلْكَافِرِينَ عَذَابٌ مُّهِينٌ ۝
يَوْمَ يَبْعَثُهُمُ اللهُ جَمِيعًا فَيُنَبِّئُهُم بِمَا عَمِلُوا ۚ
أَحْصَاهُ اللهُ وَنَسُوهُ ۚ وَاللهُ عَلَىٰ كُلِّ شَيْءٍ شَهِيدٌ ۝
أَلَمْ تَرَ أَنَّ اللهَ يَعْلَمُ مَا فِي السَّمَاوَاتِ وَمَا فِي الْأَرْضِ ۖ
مَا يَكُونُ مِن نَّجْوَىٰ ثَلَاثَةٍ إِلَّا هُوَ رَابِعُهُمْ وَلَا خَمْسَةٍ
إِلَّا هُوَ سَادِسُهُمْ وَلَا أَدْنَىٰ مِن ذَٰلِكَ وَلَا أَكْثَرَ إِلَّا هُوَ
مَعَهُمْ أَيْنَ مَا كَانُوا ۖ ثُمَّ يُنَبِّئُهُم بِمَا عَمِلُوا يَوْمَ الْقِيَامَةِ ۚ
إِنَّ اللهَ بِكُلِّ شَيْءٍ عَلِيمٌ ۝ أَلَمْ تَرَ إِلَى الَّذِينَ نُهُوا
عَنِ النَّجْوَىٰ ثُمَّ يَعُودُونَ لِمَا نُهُوا عَنْهُ وَيَتَنَاجَوْنَ
بِالْإِثْمِ وَالْعُدْوَانِ وَمَعْصِيَتِ الرَّسُولِ وَإِذَا جَاءُوكَ
حَيَّوْكَ بِمَا لَمْ يُحَيِّكَ بِهِ اللهُ وَيَقُولُونَ فِي أَنفُسِهِمْ
لَوْلَا يُعَذِّبُنَا اللهُ بِمَا نَقُولُ ۚ حَسْبُهُمْ جَهَنَّمُ يَصْلَوْنَهَا ۖ
فَبِئْسَ الْمَصِيرُ ۝ يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا إِذَا تَنَاجَيْتُمْ فَلَا
تَتَنَاجَوْا بِالْإِثْمِ وَالْعُدْوَانِ وَمَعْصِيَتِ الرَّسُولِ
وَتَنَاجَوْا بِالْبِرِّ وَالتَّقْوَىٰ ۖ وَاتَّقُوا اللهَ الَّذِي إِلَيْهِ
تُحْشَرُونَ ۝ إِنَّمَا النَّجْوَىٰ مِنَ الشَّيْطَانِ لِيَحْزُنَ
الَّذِينَ آمَنُوا وَلَيْسَ بِضَارِّهِمْ شَيْئًا إِلَّا بِإِذْنِ اللهِ ۚ
وَعَلَى اللهِ فَلْيَتَوَكَّلِ الْمُؤْمِنُونَ ۝

వ్యతిరేకించేవారు తీవ్రంగా అవమానంపాలు అవుతారు, వారికి పూర్వం గతించిన వారు అవమానంపాలు చేయబడినట్లు. మేము స్పష్టమైన వాక్యాలను అవతరింపజేశాము, ఇక తిరస్కారులకు తీవ్ర అవమానంతో కూడుకున్న శిక్షపడుతుంది. 6. అల్లాహ్ వారందరినీ మళ్లీ బ్రతికించి లేపి వారేమేమి చేసివచ్చింది వారికి తెలియజేసే రోజున. వారు మరిచిపోయారు కాని, అల్లాహ్ వారు చేసినవన్నీ ఒక్కొక్క దానిని లెక్కకట్టి భద్రంగా ఉంచాడు. అల్లాహ్ ప్రతి ఒక్కదానికి సాక్షిగా ఉన్నాడు. 7. భూమీ, ఆకాశాలలో ఉన్న ప్రతి వస్తువును గురించి అల్లాహ్‌కు తెలుసనే విషయం నీకు తెలియదా? ముగ్గురు వ్యక్తులు కలసి ఏవైనా ఆలోచనలు జరిపినప్పుడు, వారి మధ్య నాలుగోవాడుగా అల్లాహ్ కాకుండా ఉండటం అనేది ఎన్నడూ జరగదు. లేదా ఐదుగురు వ్యక్తులు కలసి మంతానలు జరిపినప్పుడు, వారిలో ఆరోవాడుగా అల్లాహ్ కాకుండా ఉండటం అనేది కూడ ఎన్నడూ జరగదు. రహస్యాలోచనలు జరిపేవారు వీరికంటె తక్కువ మంది ఉన్నా లేక ఎక్కువమంది ఉన్నా, వారు ఎక్కడ ఉన్నా, అల్లాహ్ వారితో పాటు ఉంటాడు. ఆ తరువాత ప్రళయదినాన, ఆయన వారికి వారేమేమి చేసివచ్చారో అంతా తెలియజేస్తాడు. 8. అల్లాహ్ ప్రతి విషయం తెలిసినవాడు. రహస్యసమాలోచనలు చేయవద్దని నిషేధించటం జరిగినప్పటికీ, తిరిగి, నిషేధించబడిన దానినే చేస్తున్న వారిని నీవు చూడలేదా? వారు రహస్యంగా, పాపమూ, దౌర్జన్యమూ ప్రవక్త పట్ల అవిధేయతలకూ సంబంధించిన విషయాలను పరస్పరం మాట్లాడుకుంటారు. వారు నీ వద్దకు వచ్చినప్పుడు, అల్లాహ్ నీకు సలామ్ చేయని రీతిలో వారు నీకు సలామ్ చేస్తారు. మనం చెప్పుకునే ఈ మాటలకు అల్లాహ్ మనల్ని ఎందుకు శిక్షించడు? అని వారు తమ మనస్సులలో అనుకుంటారు - వారికి నరకమే చాలు; వారు దానికే ఇంధనమవుతారు. వారి పర్యవసానం అత్యంత ఘోరమైనది. 9. విశ్వాసులారా! మీరు గనక పరస్పరం రహస్య విషయాలు మాట్లాడుకుంటే, పాపమూ, దౌర్జన్యమూ, దైవప్రవక్త పట్ల అవిధేయతలకూ సంబంధించిన విషయాలు కాకుండా, సత్యానికీ, దైవభీతికీ సంబంధించిన విషయాలు మాట్లాడుకోండి. మీరు దేవునికి భయపడుతూ ఉండండి. తీర్పు దినాన మీరు ఆయన సన్నిధిలో హాజరుకావలసి ఉంది. 10. రహస్యమంతనాలు జరపటం షైతాను చేష్ట, విశ్వాసులకు మనస్తాపం కలిగించటానికే ఈ చేష్టచేయబడుతుంది. వాస్తవానికి దైవాజ్ఞ లేనిదే అది వారికి ఏమాత్రం నష్టం కలిగించజాలదు, విశ్వాసులు అల్లాహ్‌నే నమ్ముకోవాలి.

**వాక్యాల సంబంధం :-** ఒక విశ్వాసురాలికి ఒకపెద్ద ఆపద వచ్చిపడింది. అయితే ఆమె తన ధర్మం పట్లనిరాశచెందకుండా తనకు వచ్చిన కష్టాన్ని, నష్టాన్ని అంకితభావంతో, నమ్మకంతో అల్లాహ్, ఆయన ప్రవక్తకు విన్నవించుకుంది అల్లాహ్(త) ఆమె సమస్యను పరిష్కరించి ఆమెను ఆదర్శంగా నిలిపాడు ధార్మిక విషయాల్లో ఎవరికి ఏసమస్య వచ్చినా ఇదే సరైన మార్గం అని సూచించాడు. ఈ ప్రపంచంలో సమస్యల పరిష్కారం కేవలం అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త విధేయతలోనే ఉంది. ఈ ప్రపంచంలో అవిశ్వాసులు, కపటాకారులు అవమానానికి, పరాభవానికి గురవుతారని, దీనికి చారిత్రకసాక్ష్యాధారాలు ఎన్నో ఉన్నాయని పరలోకంలో కూడా వారికి వ్యధాభరితమైన శిక్ష ఉందని పేర్కొనడం జరిగింది.

**1-10 వాక్యాల వ్యాఖ్యానం :-**

1. వ్యాఖ్యాన కర్తల ప్రకారం ఈ వాక్యం ఖౌలబిన్తె సలలబ మరియు ఆమె భర్త ఔస్ బిన్ సామిత్ గురించి అవతరించ బడింది. ఆయన తన భార్యపై ఆగ్రహించి నీవు నా తల్లితో సమానం అని అన్నారు. దాన్ని వారు విడాకులుగా భావించారు. వారికి చిన్న చిన్న పిల్లలు కూడా ఉన్నారు. వీరిద్దరూ అధిక వయస్కులే. అందువల్లే ఆమె ప్రవక్త (స) వద్దకు వచ్చి సమస్యకు పరిష్కారం కోరారు.

ప్రామాణిక హదీసుల ప్రకారం ఆమె ప్రవక్త(స)తో ఆయన నా యవ్వన మంతా అనుభవించారు. నా గర్భాన్ని ఆయనకు సమర్పించాను నాయవ్వనం తరిగిపోగానే ఇప్పుడు నన్ను విడాకులు (జిహార్) ఇచ్చివేసారు అని విన్నవించుకున్నారు. దానికి ప్రవక్త (స) దీన్ని గురించి ఎటువంటి ఆదేశం అవతరించ లేదని సమాధాన మిచ్చారు. దానికి ఆమె నిరాశచెంది ప్రతి విషయానికి దైవవాణి అవతరిస్తుంది ఈ ఒక్క దానికేనా అవతరించ లేదు. అని అన్నారు. దానికి ప్రవక్త(స) అవును అని సమాధానం ఇచ్చారు. అప్పుడామె నేను అల్లాహ్‌తో పిర్యాదు చేస్తాను ఆయన ప్రవక్తతో కాదు అని అన్నారు. అప్పుడు ఈ వాక్యం అవతరించింది.

ఆయిషహ్(ర) ఉల్లేఖన ప్రకారం :- అన్ని వినే ఆ అల్లాహ్‌కే సర్వస్తోత్రములు అని ఆమె అన్నారు. ఆమె ప్రవక్త(స) వద్దకు వచ్చింది. మాట్లాడసాగింది. నేను ఇంట్లో ఒక మూల ఉన్నాను అయితే నేను ఆమెమాటలు వినలేక పోయాను. అప్పుడు అల్లాహ్(త) ఈవాక్యాన్ని అవతరింపజేసాడు. (బుఖారీ అహ్మద్)

2. ఒకవేళ మీలో ఎవరైనా తమ భార్యలతో నీవు నా తల్లితో సమానం అని అన్నంత మాత్రాన భార్యతల్లితో సమానం అయిపోదు. ఇలా అనటం కూడా చాలా పెద్ద పొరపాటు అని వారించడం జరిగింది.

3. జిహార్ పరిష్కారం :- భార్యతో సంభోగించడానికి ముందు పరిహారం చెల్లించాలి బానిసను విడుదల చేయాలి లేదా నిరంతరంగా రెండు నెలలు ఉపవాసాలు ఉండాలి (వ్యాధి ప్రయాణంవల్ల ఉపవాసాలువదలవచ్చు)

4. ఒకవేళ నిరంతరం రెండునెలలు ఉపవాసాలు ఉండే శక్తి లేకపోతే 60 మంది పేదలకు కడుపునిండా అన్నం పెట్టాలి.

5. ఈవాక్యం ఖందఖ్ యుద్ధానికి ముందు అవతరించింది. ఇందులో అవిశ్వాసులు ఎన్ని బలగాలు తీసుకొని మదీనా పైదాడి చేసినా ఎట్టి పరిస్థితుల్లోనూ వారు పరాజయానికి, అవమానానికి గురవుతారని ప్రవక్త(స)కు అల్లాహ్(త) శుభవార్త తెలియజేసాడు.

6. అల్లాహ్, ఆయన ప్రవక్త ఆదేశాలను కాదని ఇతరుల ఆదేశాలను పాలించే వారు అని అర్థం. అంటే అవిశ్వాసులే ఇలా ప్రవర్తిస్తారు.

8,7 - ఈ వాక్యం మదీనా యూదుల గురించి అవతరించబడింది కొందరు కపటాకారులు రహస్యంగా మంతనాలు జరిపేవారు. అది చూచి ముస్లిములు ఏదైనా అపద ముంచు కొస్తుందేమోనని భయపడేవారు కపటా కారులు ముస్లిములను ఏవిధంగానైనా భయానికి గురిచేసేవారు. ప్రవక్త(స)కు ఈవిషయం తెలిసిన వెంటనే ప్రవక్త (స) ప్రజలను రహస్యసంభాషణలు చేయరాదని వారించారు. హాఫిజ్ ఇబ్నెకసీర్ ప్రకారం అల్లాహ్(త) తన భక్తుల వెంటే ఉంటాడు దాసుల ఏవిషయమూ అల్లాహ్‌కు తెలియకుండాలేదు.

ఇబ్నెమస్ ఊద్ ఉల్లేఖన :- "మీరు ముగ్గురు ఉన్నప్పుడు ఇద్దరు రహస్యంగా సంభాషించరాదు. "అని

ప్రవక్త (స) ప్రవచించారు ఎందుకంటే ఈ విషయం మూడోవానికి బాధకలిగిస్తుంది. కాని యూదులు, కపటాచారులు తమచేష్టల్ని మానలేదు. అందువల్ల అల్లాహ్(త) వీరి కుట్రలను బట్టబయలు చేసాడు. వీరు అల్లాహ్, ఆయన ప్రవక్త శత్రువులని, వీరు ముస్లిములకు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నారని తెలియ పరిచాడు. వీరు ప్రవక్త (స) వద్దకు వచ్చినపుడు "అస్సలాముఅలైకుమ్" కి బదులు "అస్సాము అలైకుమ్" అని అనేవారు. అంటే "మీకు మరణం సంభవించుగాకొ" అన అర్థం.

## 11-22 వాక్యాల అనువాదం :-

11. విశ్వసించిన ఓ ప్రజలారా! మీ సమావేశాలలో చోటు కల్పించండని మీతో అన్నప్పుడు, మీరు జరిగి చోటు కల్పించండి. అల్లాహ్ మీకు విశాలమైన చోటును ప్రసాదిస్తాడు. మిమ్మల్ని లేచివెళ్ళండి అని అన్నప్పుడు, లేచివెళ్ళండి. మీలో విశ్వసించిన వారికి, జ్ఞానం ప్రసాదిస్తాడు. మీరు చేసేదంతా అల్లాహ్‌కు తెలుసు. 12 విశ్వాసులారా! మీరు దైవప్రవక్తతో ఏకాంతంలో మాట్లాడదలిస్తే, మాట్లాడబోయేముందు, ఏదైనా కొంచెం దానం చెయ్యండి. ఇది మీ కొరకు ఉత్తమమైనది, ఎంతో పవిత్రమైనది. అయితే దానం చేయటానికి మీవద్ద ఏమీ లేక పోతే, అప్పుడు అల్లాహ్ క్షమించేవాడు, కరుణించేవాడు అని తెలుసుకోండి. 13. మీరు ఏకాంతంలో మాట్లాడే ముందు, దానం చేయవలసి వస్తుందని భయపడ్డారా? సరే, ఒకవేళ మీరు అలా చేయకపోతే, పోనివ్వండి - అల్లాహ్ ఈ విషయంలో మిమ్మల్ని మన్నించాడు- అందువల్ల నమాజ్‌ను స్థాపిస్తూ ఉండండి, జకాత్ చెల్లిస్తూ ఉండండి, అల్లాహ్‌కూ, ఆయన ప్రవక్తకూ విధేయత చూపుతూ ఉండండి. మీరు చేసేదంతా అల్లాహ్‌కు తెలుసు. 14. అల్లాహ్ ఆగ్రహానికి గురైన ఒక వర్గం వారిని మిత్రులుగా చేసుకున్న ప్రజలను మీరు చూడలేదా? వారు మనుషులుకారు, వారు బుద్ధిపూర్వకంగా అసత్య విషయాలపై ప్రమాణం చేస్తారు. 15. అల్లాహ్ వారి కోసం కఠిన శిక్షను సిద్ధపరచి ఉంచాడు. వారు చేస్తున్నవన్నీ అతి చెడ్డ పనులు. 16. వారు తమ ప్రమాణాలను డాలుగా చేసుకుని; దాని చాటున ప్రజలను అల్లాహ్ మార్గం నుండి నిరోధిస్తున్నారు. దీనికి గాను వారికి అవమానకరమైన శిక్షపడుతుంది. 17. అల్లాహ్ నుండి వారిని కాపాడటానికి వారి సంపదలూ పనికిరావు, వారి సంతానమూ ఉపయోగపడదు. వారు నరకవాసులు, అందులోనే వారు శాశ్వతంగా ఉంటారు. 18. అల్లాహ్ వారందరినీ లేపేరోజున, వారు ఆయన ముందుకూడ, మీ ముందు చేసినట్లే ప్రమాణాలు చేస్తారు, దీనివల్ల తమ పని కొంత వెరవేరుతుందని వారు అనుకుంటారు. బాగా తెలుసుకోండి, వారు పరమ అసత్యవాదులు 19 షైతాను వారిని ఆవహించి ఉన్నాడు, వారు తమ హృదయాలలో దేవుని

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْۤا
اِذَا قِيْلَ لَكُمْ تَفَسَّحُوْا فِي الْمَجٰلِسِ فَافْسَحُوْا يَفْسَحِ
اللّٰهُ لَكُمْ ۚ وَاِذَا قِيْلَ انْشُزُوْا فَانْشُزُوْا يَرْفَعِ اللّٰهُ
الَّذِيْنَ اٰمَنُوْا مِنْكُمْ ۙ وَالَّذِيْنَ اُوْتُوا الْعِلْمَ دَرَجٰتٍ ؕ
وَاللّٰهُ بِمَا تَعْمَلُوْنَ خَبِيْرٌ ﴿11﴾ يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْۤا
اِذَا نَاجَيْتُمُ الرَّسُوْلَ فَقَدِّمُوْا بَيْنَ يَدَيْ نَجْوٰىكُمْ
صَدَقَةً ؕ ذٰلِكَ خَيْرٌ لَّكُمْ وَاَطْهَرُ ؕ فَاِنْ لَّمْ تَجِدُوْا
فَاِنَّ اللّٰهَ غَفُوْرٌ رَّحِيْمٌ ﴿12﴾ ءَاَشْفَقْتُمْ اَنْ تُقَدِّمُوْا بَيْنَ
يَدَيْ نَجْوٰىكُمْ صَدَقٰتٍ ؕ فَاِذْ لَمْ تَفْعَلُوْا وَتَابَ اللّٰهُ
عَلَيْكُمْ فَاَقِيْمُوا الصَّلٰوةَ وَاٰتُوا الزَّكٰوةَ وَاَطِيْعُوا اللّٰهَ
وَرَسُوْلَهٗ ؕ وَاللّٰهُ خَبِيْرٌ ۢ بِمَا تَعْمَلُوْنَ ﴿13﴾ اَلَمْ تَرَ اِلَى
الَّذِيْنَ تَوَلَّوْا قَوْمًا غَضِبَ اللّٰهُ عَلَيْهِمْ ؕ مَا هُمْ مِّنْكُمْ
وَلَا مِنْهُمْ ۙ وَيَحْلِفُوْنَ عَلَى الْكَذِبِ وَهُمْ يَعْلَمُوْنَ ﴿14﴾
اَعَدَّ اللّٰهُ لَهُمْ عَذَابًا شَدِيْدًا ؕ اِنَّهُمْ سَآءَ مَا كَانُوْا
يَعْمَلُوْنَ ﴿15﴾ اِتَّخَذُوْۤا اَيْمَانَهُمْ جُنَّةً فَصَدُّوْا عَنْ
سَبِيْلِ اللّٰهِ فَلَهُمْ عَذَابٌ مُّهِيْنٌ ﴿16﴾ لَنْ تُغْنِيَ
عَنْهُمْ اَمْوَالُهُمْ وَلَاۤ اَوْلَادُهُمْ مِّنَ اللّٰهِ شَيْـًٔا ؕ
اُولٰٓئِكَ اَصْحٰبُ النَّارِ ؕ هُمْ فِيْهَا خٰلِدُوْنَ ﴿17﴾ يَوْمَ
يَبْعَثُهُمُ اللّٰهُ جَمِيْعًا فَيَحْلِفُوْنَ لَهٗ كَمَا يَحْلِفُوْنَ لَكُمْ
وَيَحْسَبُوْنَ اَنَّهُمْ عَلٰى شَيْءٍ ؕ اَلَاۤ اِنَّهُمْ هُمُ الْكٰذِبُوْنَ ﴿18﴾
اِسْتَحْوَذَ عَلَيْهِمُ الشَّيْطٰنُ فَاَنْسٰىهُمْ ذِكْرَ اللّٰهِ ؕ اُولٰٓئِكَ حِزْبُ
الشَّيْطٰنِ ؕ اَلَاۤ اِنَّ حِزْبَ الشَّيْطٰنِ هُمُ الْخٰسِرُوْنَ ﴿19﴾ اِنَّ

الَّذِيْنَ يُحَآدُّوْنَ اللّٰهَ وَرَسُوْلَهٗٓ اُولٰٓئِكَ فِى الْاَذَلِّيْنَ ۝
كَتَبَ اللّٰهُ لَاَغْلِبَنَّ اَنَا وَرُسُلِىْ ۭ اِنَّ اللّٰهَ قَوِىٌّ عَزِيْزٌ ۝
لَا تَجِدُ قَوْمًا يُّؤْمِنُوْنَ بِاللّٰهِ وَالْيَوْمِ الْاٰخِرِ يُوَآدُّوْنَ
مَنْ حَآدَّ اللّٰهَ وَرَسُوْلَهٗ وَلَوْ كَانُوْٓا اٰبَآءَهُمْ اَوْ اَبْنَآءَهُمْ
اَوْ اِخْوَانَهُمْ اَوْ عَشِيْرَتَهُمْ ۭ اُولٰٓئِكَ كَتَبَ فِىْ قُلُوْبِهِمُ
الْاِيْمَانَ وَاَيَّدَهُمْ بِرُوْحٍ مِّنْهُ ۭ وَيُدْخِلُهُمْ جَنّٰتٍ تَجْرِىْ
مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ خٰلِدِيْنَ فِيْهَا ۭ رَضِىَ اللّٰهُ عَنْهُمْ وَرَضُوْا
عَنْهُ ۭ اُولٰٓئِكَ حِزْبُ اللّٰهِ ۭ اَلَآ اِنَّ حِزْبَ اللّٰهِ هُمُ الْمُفْلِحُوْنَ ۝

సంస్మరణను మరిచిపోయేలా చేసాడు వారు షైతాన్ పక్షానికి చెందినవారు. జాగ్రత్త; షైతాన్ పక్షం వారే నష్టానికి గురి అయ్యేవారు. 20. నిశ్చయంగా అల్లాహ్‌నూ, ఆయన ప్రవక్తనూ వ్యతిరేకించేవారు నీచాతి నీచమైన సృష్టికి చెందినవారు. 21. నేనూ, నా ప్రవక్తమాత్రమే ఆధిక్యం వహించితీరుతాము అని అల్లాహ్ వ్రాసిపెట్టాడు. నిజానికి అల్లాహ్ సర్వశక్తిమంతుడు, సర్వాధికుడూను. 22. అల్లాహ్‌నూ, పరలోకాన్నీ విశ్వసించేవారు, అల్లాహ్‌నూ ఆయన ప్రవక్తనూ వ్యతిరేకించే వారిని ప్రేమించటాన్ని నీవు ఎన్నడూ చూడలేవు. ఆ వ్యతిరేకించేవారు వారి తల్లిదండ్రులైనా, వారి కుమారులైనా, వారి సోదరులైనా సరే లేదా వారి కుటుంబీకులైనా సరే. అల్లాహ్ వారి హృదయాలలో విశ్వాసాన్ని స్థిరంగా నాటాడు, తన తరపునుండి ఒక ఆత్మను ప్రసాదించి వారికి బలాన్ని ఇచ్చాడు. ఆయన వారిని క్రింద కాలువలు ప్రవహించే స్వర్గవనాలలో ప్రవేశింపజేస్తాడు. ఆవనాలలో వారు శాశ్వతంగా ఉంటారు. అల్లాహ్ వారి పట్ల ప్రసన్నుడయ్యాడు, వారు అల్లాహ్ పట్ల సంతుష్టి చెందారు. వారు అల్లాహ్ పక్షానికి చెందినవారు. జాగ్రత్త! అల్లాహ్ పక్షం వారే సాఫల్యం పొందేవారు.

**వాక్యాల సంబంధం :-** ప్రవక్త(స) సమావేశాల్లో వినయవిధేయతలు పాటించమని, రహస్య సంభాషణలు చేయరాదని, ఆతరువాత కపటాకారులు యూదుల రాయబారులని విశదపర్చటం జరిగింది. వీరు కేవలం తమ మాటల ద్వారా, ప్రమాణాల ద్వారా ముస్లిములను మోసం చేస్తున్నారు. వీరి హృదయాల్లో ఇస్లాంపట్ల శత్రుత్వం నిండిఉంది. వీరు ధన సంతాన ప్రేమలో పడి ఉన్నారు. షైతాన్ వీరి హృదయాల్లో దైవబీతి లేకుండా చేసాడు. వీరు అపజయం పాలౌతారు. విశ్వసించి అల్లాహ్, ఆయన ప్రవక్త పట్ల శత్రుత్వం ఉన్న తమ బంధువులతో, స్నేహితులతో సంబంధాలు త్రెంచాకున్నవారినే అల్లాహ్ ప్రేమిస్తాడు.

**11-22 వాక్యాల వ్యాఖ్యానం :-**

11. ఈ వాక్యాం పైవాక్యంతో సంబంధం కలిగిఉంది. ఇందులో ప్రజలను రహస్య సంభాషణలపట్ల వారించడం జరిగింది ప్రజలు సమావేశాల్లో, సభల్లో కూర్చోవచ్చు, అయితే వాటి నియమాలను తప్పకుండా పాటించాలి. ఈ వాక్యంలో ప్రవక్త(స) సమావేశాల్లోని నియమని బంధనలను గురించి పేర్కొనడం జరిగింది. ముందు వచ్చినవారు తరువాత వస్తున్న వారికి కూర్చునే చోటును కల్పించాలి దీని వల్ల అల్లాహ్(త) వారికి గొప్పప్రతిఫలం ప్రసాదిస్తాడు. అని ఖతాద అన్నారు.

హాఫిజ్ ఇబ్నెకసీర్ ప్రకారం ప్రతిఫలం కర్మకు సమానంగా ఉంటుంది. ఉస్మాన్ బిన్ అప్ఫాన్ ఉల్లేఖన :- అల్లాహ్ ప్రీతి కోసం మస్‌జిద్‌ను నిర్మించిన వారి కొరకు అల్లాహ్(త) స్వర్గంలో ఒక భవనం నిర్మిస్తాడు, కష్టాల్లో ఉన్న వానికి పరిష్కారం చూపే వానికి అల్లాహ్(త) ఉభయలోకాల్లోనూ విజయ మార్గాలు ప్రసాదిస్తాడు, తన సోదరునికి సహాయం చేస్తున్నంత వరకు అల్లాహ్(త) అతనికి సహాయం చేస్తూ ఉంటాడు. అని ప్రవక్త(స) ప్రవచించారు.

షౌకాని ప్రకారం అల్లాహ్(త) విశ్వాసులకు అవిశ్వాసులపై జ్ఞానులకు అజ్ఞానులపై ఆధిక్యతను ప్రసాదిస్తాడు. విశ్వాసం, జ్ఞానం ద్వారా లాభం పొందిన వ్యక్తికి అల్లాహ్ ఉన్నత స్థానాలను ప్రసాదిస్తాడు.

సమావేశాల్లో, సభల్లో ఎవరినీ వారి స్థానం నుండి లేపరాదు ఇబ్నె ఉమర్(ర) ఉల్లేఖన :- "ఏవ్యక్తి ఇతరుల్ని లేపి అక్కడ తాను కూర్చో కూడదు. పైగా ఇతరుల కొరకు సౌలభ్యం కల్పించండి." అని ప్రవక్త(స) ప్రవచించారు. (బుఖారీ, ముస్లిమ్, అహ్మద్,)

12. ఇది ముస్లిముల కొరకు అవతరించ బడిందని హసన్ బస్రీ అభిప్రాయం. ముస్లిముల్లోని కొందరు చీటికి మాటికి ప్రవక్త(స)తో రహస్య సంభాషణలు జరిపేవారు. ఇతరులు అది చూచి చెడు ప్రభావానికి గురయ్యారు. ప్రవక్త(స) వద్దమాకు సరైన స్థానం లేదని విచారించేవారు. అందుకే అల్లాహ్(త) ప్రవక్త(స)తో రహస్యమంతనాలు జరపడానికి ముందు దాన ధర్మాలు చేయమని ఆదేశించాడు దానివల్ల వీరిసంఖ్య తగ్గుముఖం పడుతుంది. ఈ ఆదేశం రాగానే అంకిత భావంలేని ధనవ్యామోహం గల యూదులు, కపటా కారులు దీన్నుండి తొలగిపోయారు. అయితే పేద ముస్లింములకు ఇది భారంగా అనిపించింది. ఆతరువాత కొన్ని రోజుల్లోనే ఈ ఆదేశం రద్దయింది. ఆతరువాత ప్రవక్త(స)తో మాట్లాడినపుడు వినయ విధేయతలు పాటించమని ఆదేశించడం జరిగింది.
17. ఈ సూరహ్ అవతరించిన రోజుల్లో కపటాకారుల కుట్రలకు హద్దుల్లేకుండా పోయాయి. ఈ వాక్యం వారి కుట్రలను బట్టబయలు చేసింది. వీరు ముస్లిములు కారు, యూదులు కారు రెంటికీ మధ్య తచ్చాడు తున్నారు. అని పేర్కొనడం జరిగింది.
21. ఈ వాక్యంలో అల్లాహ్‌కూ, ఆయన ప్రవక్తకూ వ్యతిరేకత ప్రదర్శించే వారి యొక్క పర్యవసానాన్ని గురించి చర్చించటం జరిగింది. అల్లాహ్(త) వారిని ఘోరఅవమానానికి గురిచేస్తాడు. వీరు ఉభయలోకాల్లోనూ పరాభవం పాలౌతారు. వీరికి ఎన్నడూ గౌరవం లభించదు. వీరు షైతాన్‌ను అనుసరిస్తున్నారు అల్లాహ్‌యే ఆధిక్యతగలవాడు.
22. ఈ వాక్యంలో దైవభక్తుల గురించి పేర్కొనడం జరిగింది. వీరు అల్లాహ్ శత్రువులతో స్నేహసంబంధాలు కలిగి ఉండరు. ఎందుకంటే అల్లాహ్ పై విశ్వాసం, అల్లాహ్ శత్రువులపట్ల ప్రేమ ఒకే హృదయంలో ఉండ లేవు అంటే అవిశ్వాసులు మీ బంధువులైనా, స్నేహితులైనా సరే వారితో ఎటువంటి సంబంధాలు కలిగి ఉండరాదు.

హాఫిజ్ ఇబ్నెకసీర్ సయిద్ బిన్ అబ్దుల్ అజీజ్ ద్వారా ఇలా పేర్కొన్నారు. "ఈ వాక్యం అబూ ఉబేదహ్ బిన్ జర్రాహ్ గురించి అవతరించబడింది. ఇతను బద్ర్‌మైదానంలో తన తండ్రిని హతమార్చారు, అబూబకర్ సిద్దీక్(ర) తన కుమారులైన అబ్దుర్రహ్మాన్‌ని హతమార్చ ప్రయత్నించారు. ముసి అబ్ బిన్ ఉమైర్ తన సోదరుడైన ఉబైద్ బిన్ ఉమైర్‌ని హతమార్చారు, ఉమర్(ర) తన బంధువును ఒకరిని హతమార్చారు, అలీ, ఉబేదహ్ బిన్ హారిస్‌లు కలిసి ఉత్బ, షీబవలీద్‌లను హతమార్చారు.

## సూరతుల్ హష్ర్ పరిచయం

సూరెహష్ర్ మదీనాలో అవతరించబడింది. ఇందులో 24 వాక్యాలు, 2 రుకూలు, ఉన్నాయి. వెనుకటి సూరాలో చేసిన వాగ్దానాలకు సంబంధించిన సంఘటనలను, సాక్ష్యాధారాలను పేర్కొనడం జరిగింది. అల్లాహ్(త) కపటాకారులను గుణపాఠం నేర్చుకోమని మందలిస్తున్నాడు. నమ్మినవారే వారిని మంచివేస్తారని హెచ్చరిస్తున్నాడు.

ఈసూరహ్‌లో విశ్వాసులను ద్దేశించి ప్రసంగించడం జరిగింది. వారి అనుమానాలను, సందేహాలను తొలగించటానికి ఖుర్ఆన్‌లో అనేకవిషయాలను పేర్కొన్నాడు. ఒక వేళ ఈ ఖుర్ ఆన్ ఏదైనా కొండపై అవతరించబడితే అదితునాతునకలు అయిపోతుంది ఖుర్ఆన్ ద్వారా మీరు ప్రభావితులు కావటం లేదంటే మీహృదయాలు రాళ్ళకన్నా కఠినంగా తయారయ్యాయి అయితే మీపట్ల కూడా కఠినంగానే ప్రవర్తించడం జరుగుతుంది అని పేర్కొనడం జరిగింది.

**1 – 10 వాక్యాల అనువాదం :–**

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

1. ఆకాశాలలోనూ, భూమిలోనూ ఉన్న ప్రతి వస్తువూ అల్లాహ్‌నే ప్రార్థిస్తోంది. ఆయనే సర్వాధికుడు, వివేకవంతుడూను. 2. ఆయనే గ్రంథ ప్రజలలోని తిరస్కారులను మొదటి దెబ్బలోనే వారి గృహాలనుండి గెంటివేశాడు. వారు వెళ్లిపోతారని మీరు ఏమాత్రం ఊహించలేదు. వారు కూడ తమను అల్లాహ్ నుండి తమ కోటలు రక్షిస్తాయని భావించారు. కాని అల్లాహ్ వారిపైకి వారు ఊహించని వైపునుండి వచ్చాడు. ఆయన వారి హృదయాలలో

سَبَّحَ لِلّٰهِ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ ۚ وَهُوَ
الْعَزِيْزُ الْحَكِيْمُ ① هُوَ الَّذِيْٓ اَخْرَجَ الَّذِيْنَ كَفَرُوْا مِنْ
اَهْلِ الْكِتٰبِ مِنْ دِيَارِهِمْ لِاَوَّلِ الْحَشْرِ ۭ مَا ظَنَنْتُمْ اَنْ
يَّخْرُجُوْا وَظَنُّوْٓا اَنَّهُمْ مَّانِعَتُهُمْ حُصُوْنُهُمْ مِّنَ اللّٰهِ فَاَتٰىهُمُ
اللّٰهُ مِنْ حَيْثُ لَمْ يَحْتَسِبُوْا وَقَذَفَ فِيْ قُلُوْبِهِمُ
الرُّعْبَ يُخْرِبُوْنَ بُيُوْتَهُمْ بِاَيْدِيْهِمْ وَاَيْدِي الْمُؤْمِنِيْنَ ۤ
فَاعْتَبِرُوْا يٰٓاُولِي الْاَبْصَارِ ② وَلَوْلَآ اَنْ كَتَبَ اللّٰهُ عَلَيْهِمُ

الْجَلَاءَ لَعَذَّبَهُمْ فِي الدُّنْيَا ۖ وَلَهُمْ فِي الْآخِرَةِ عَذَابُ
النَّارِ ۝ ذَٰلِكَ بِأَنَّهُمْ شَاقُّوا اللَّهَ وَرَسُولَهُ ۖ وَمَنْ
يُشَاقِّ اللَّهَ فَإِنَّ اللَّهَ شَدِيدُ الْعِقَابِ ۝ مَا قَطَعْتُمْ
مِنْ لِينَةٍ أَوْ تَرَكْتُمُوهَا قَائِمَةً عَلَىٰ أُصُولِهَا فَبِإِذْنِ
اللَّهِ وَلِيُخْزِيَ الْفَاسِقِينَ ۝ وَمَا أَفَاءَ اللَّهُ عَلَىٰ رَسُولِهِ
مِنْهُمْ فَمَا أَوْجَفْتُمْ عَلَيْهِ مِنْ خَيْلٍ وَلَا رِكَابٍ
وَلَٰكِنَّ اللَّهَ يُسَلِّطُ رُسُلَهُ عَلَىٰ مَنْ يَشَاءُ ۚ وَاللَّهُ عَلَىٰ
كُلِّ شَيْءٍ قَدِيرٌ ۝ مَا أَفَاءَ اللَّهُ عَلَىٰ رَسُولِهِ مِنْ أَهْلِ
الْقُرَىٰ فَلِلَّهِ وَلِلرَّسُولِ وَلِذِي الْقُرْبَىٰ وَالْيَتَامَىٰ وَ
الْمَسَاكِينِ وَابْنِ السَّبِيلِ كَيْ لَا يَكُونَ دُولَةً بَيْنَ
الْأَغْنِيَاءِ مِنْكُمْ ۚ وَمَا آتَاكُمُ الرَّسُولُ فَخُذُوهُ وَمَا
نَهَاكُمْ عَنْهُ فَانْتَهُوا ۚ وَاتَّقُوا اللَّهَ ۖ إِنَّ اللَّهَ شَدِيدُ
الْعِقَابِ ۝ لِلْفُقَرَاءِ الْمُهَاجِرِينَ الَّذِينَ أُخْرِجُوا
مِنْ دِيَارِهِمْ وَأَمْوَالِهِمْ يَبْتَغُونَ فَضْلًا مِنَ اللَّهِ
وَرِضْوَانًا وَيَنْصُرُونَ اللَّهَ وَرَسُولَهُ ۚ أُولَٰئِكَ هُمُ
الصَّادِقُونَ ۝ وَالَّذِينَ تَبَوَّءُوا الدَّارَ وَالْإِيمَانَ
مِنْ قَبْلِهِمْ يُحِبُّونَ مَنْ هَاجَرَ إِلَيْهِمْ وَلَا يَجِدُونَ
فِي صُدُورِهِمْ حَاجَةً مِمَّا أُوتُوا وَيُؤْثِرُونَ عَلَىٰ
أَنْفُسِهِمْ وَلَوْ كَانَ بِهِمْ خَصَاصَةٌ ۚ وَمَنْ يُوقَ شُحَّ
نَفْسِهِ فَأُولَٰئِكَ هُمُ الْمُفْلِحُونَ ۝ وَالَّذِينَ جَاءُوا
مِنْ بَعْدِهِمْ يَقُولُونَ رَبَّنَا اغْفِرْ لَنَا وَلِإِخْوَانِنَا
الَّذِينَ سَبَقُونَا بِالْإِيمَانِ وَلَا تَجْعَلْ فِي قُلُوبِنَا
غِلًّا لِلَّذِينَ آمَنُوا رَبَّنَا إِنَّكَ رَءُوفٌ رَحِيمٌ ۝

బెదురు పుట్టించాడు. తత్ఫలితంగా వారు తమ ఇళ్లను తమ చేతులారా నాశనం చేసుకున్నారు. విశ్వాసుల చేతుల ద్వారా కూడా నాశనం చేయించుకున్నారు. కనుక కళ్లున్న ప్రజలారా! గుణపాఠం నేర్చుకోండి. 3. ఒకవేళ అల్లాహ్ దేశబహిష్కార విషయాన్ని వారి నొసట వ్రాసి ఉండకపోతే, ప్రపంచంలోనే ఆయన వారిని శిక్షించి ఉండేవాడు. పరలోకంలో వారి కొరకు నరక శిక్ష ఉండనే ఉంది. 4. వారు అల్లాహ్‌నూ, ఆయన ప్రవక్తనూ వ్యతిరేకించి నందువల్లనే ఇదంతా జరిగింది. అల్లాహ్‌ను ఎవడు వ్యతిరేకించినా, వాడిని అల్లాహ్ చాల కఠినంగా శిక్షిస్తాడు. 5. మీరు ఏ ఖర్జూరపు చెట్లను నరికివేశారో లేక ఏ ఖర్జూరపు చెట్లను వాటి వ్రేళ్లపై యధాతథంగా ఉండనిచ్చారో, ఇదంతా అల్లాహ్ అజ్ఞతోనే జరిగింది. దుర్మార్గులను అవమానపరచేందుకు (ఇచ్చాడు). 6. ఏ ఆస్తులను అల్లాహ్, వారి అధీనంలో నుండి తీసుకుని తన ప్రవక్త వైపునకు తరలించాడో, అవి మీరు మీ గుఱ్ఱాలనూ, ఒంటెలనూ పరుగెత్తించగా లభించినటువంటి ఆస్తులు కావు. అల్లాహ్ తన ప్రవక్తలకు తాను కోరిన వారిపై ఆధిపత్యాన్ని ప్రసాదిస్తాడు. అల్లాహ్ ప్రతిదానిపై అధికారం కలిగి ఉన్నాడు. 7. అల్లాహ్ ఇతర గ్రామా ప్రజలనుండి దేనినయితే తన ప్రవక్తవైపునకు మరలిస్తాడో, అందులో అల్లాహ్‌కు, ప్రవక్తకు, బంధువులకు, అనాథులకు, నిరు పేదలకు బాటసారులకు హక్కు ఉన్నది. అది మీ ధనికుల మధ్యనే తిరగకుండా ఉండేందుకు ఇలా నిర్ణయించబడింది. దైవప్రవక్త మీకు ఇచ్చిన దాన్ని తీసుకోండి, ఆయన మిమ్మల్ని నిషేధించిన దాని జోలికిపోకండి. అల్లాహ్‌కు భయపడండి, అల్లాహ్ కఠినంగా శిక్షించేవాడు. 8. తమ ఇళ్లనుండి, తమ ఆస్తిపాస్తుల నుండి తరమివేయబడిన నిరుపేద శరణార్థులకు కూడ హక్కు ఉంది. వారు అల్లాహ్ అనుగ్రహాన్నీ, ఆయన ప్రసన్నతనూ కోరుకుంటున్నారు. ఇంకా వారు అల్లాహ్‌కూ, ఆయన ప్రవక్తకూ సహాయపడేందుకు సదా సంసిద్ధంగా ఉంటారు. వారే ఋజువర్తనులు. 9. ఈ శరణార్థుల రాకకు పూర్వమే, విశ్వసించి వలసకేంద్రంలో స్థిరపడిన వారికి కూడ హక్కుఉంది. వారు తమ వద్దకు వలస వచ్చిన వారిని ప్రేమిస్తారు వారు తమ మనస్సులలో భావించరు. వారు స్వయంగా అగత్యం కలవారైనప్పటికీ, తమ కంటే ఇతరులకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు. వాస్తవానికి హృదయలోభత్వం నుండి రక్షింపబడినవారే సాఫల్యం పొందేవారు. 10. వారి తరువాత వచ్చిన వారికి కూడ హక్కుంది. వారు ఇలా అంటారు, "ఓ ప్రభూ! మమ్మల్నీ, మాకు పూర్వం విశ్వసించిన మా సోదరులందరినీ, క్షమించు, మా హృదయాలలో విశ్వాసుల పట్ల ఎలాంటి ద్వేషాన్నీ కలిగించకు. మా ప్రభూ! నీవు చాలా కనికరించేవాడవు, కరుణామయుడవూను."

**వాక్యాల సంబంధం :-** ఈ వాక్యాల్లో బనీ నజీర్ యాదుల బహిష్కరణ గురించి సూచించడం జరిగింది. వాగ్దాన భంగం, హత్యా ప్రయత్నాల కుట్రలవల్ల వారిని బహిష్కరించడం జరిగింది. ఈ విధంగా వీరిని ఖైబర్ పంపడం జరిగింది. ఈ సంఘటన 4వ హిజ్రీలో జరిగింది. కపటాకారులకు వారిద్వారా గుణపాఠం నేర్చుకోమని మందలించడం జరిగింది. మీకు కూడా వారిగతే పడుతుందని హెచ్చరించడం జరిగింది.

**1-10 వాక్యాల వ్యాఖ్యానం :-**

1. ఈ సూరహ్ యూదుల వర్గమైన బనూ నజీర్ గురించి అవతరించ బడింది. అందువల్ల దీన్ని సూరహ్ బనీనజీర్ అని కూడా అంటారు. (బుఖారీ)

2. మదీనా చుట్టూ యూదుల మూడు తెగలు ఉండేవి. బనూనజీర్, బనూ ఖురైజ, బనూ ఖైన్‌ఖాహ్. ప్రవక్త(స) మదీనా వలసపోయిన తరువాత వారితో ఒప్పందం కుదుర్చుకున్నారు. కాని వీరు కుట్రలు పన్నే వారు. ముస్లిములకు వ్యతిరేకంగా మక్కా అవిశ్వాసులతో సంబంధాలు కలిగి ఉండేవారు. ఒకసారి ప్రవక్త(స) వీరి వద్దకు వెళ్ళారు. ఒక పెద్ద బండరాతిని పడవేసి ప్రవక్త(స) నుచంపే ప్రయత్నం చేసారు. వహీద్వారా ప్రవక్త(స) కు ఈ విషయం తెలిసిపోయి తప్పించుకున్నారు. తిరిగి వచ్చిన తరువాత వారిపై సైన్యం సిద్ధంచేసి దాడి చేసారు. వారుతమ కోటల్లోనే బందీలయ్యారు. చివరికి చేసేది లేక బహిష్కరణకు ఒప్పుకున్నారు. ఆతరువాత వీరు ఖైబర్ వెళ్ళి స్థిరపడ్డారు ఆతరువాత ఉమర్(ర) తన ప్రభుత్వకాలంలో వారిని రెండవసారి దేశ బహిష్కరణకు గురిచేసారు.

5. మహమ్మద్ బిన్ ఇస్ హాఖ్ ప్రకారం ప్రవక్త(స) బనూనజీర్‌ను చుట్టు ముట్టిన తరువాత వారిని అవమానపరచడానికి, ఆధిక్యతను చూపటానికి వారి కొన్ని ఖర్జూరం చెట్లను నరికించారు అప్పుడు వారు మీరు భూమి పై ఉపద్రవాదాన్ని సృష్టించకండని ఆదేశించి మరిమీరు చేస్తున్న దేమిటని ఎదురు ప్రశ్నవేసారు. అప్పుడు అల్లాహ్(త) ఈవాక్యాన్ని అవతరింపజేసాడు అంటే ప్రవక్త సహచరులు తీసుకున్న చర్య సరైనదని, ఇది అల్లాహ్ ఆదేశానుసారం జరిగిందని అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త(స) శత్రువులను నీచ పరాభావానికి గురిచేయడం జరిగిందని పేర్కొబడింది.

బనూ నజీర్ ప్రజలు విడిచి వెళ్ళిన ఇతర ధన సంపదలను కూడా యుద్ధధనంతో పాటు పంచిపెట్టాలని ప్రవక్త సహచరులు అభిప్రాయ పడ్డారు. పోరాడకుండా లభించిన వాటిని అందరిలో పంచి పెట్టటం జరుగదు. ప్రవక్త(స) ఇష్టా ఇష్టాలపై ఆధారపడి ఉంటుంది. అని తెలియజేయడం జరిగింది. కాని ఇప్పుడు అంతా యుద్ధ ధనంగానే పరగణించడం జరిగింది.

ఆతరువాత వాక్యం చివర ప్రవక్త(స) ఏమి ఇచ్చినా, ఇన్నక పోయినా ఆయన పట్ల సంతృప్తికరంగా ఉండాలని ఆదేశించడం జరిగింది. దీన్నను సరించ చాలామంది పండితులు ప్రవక్త(స) ఆదేశం దైవా దేశంగా భావిస్తారు.

8. ఈ వాక్యంలో అందరికంటే ముందు వలస వచ్చిన పేద ముస్లిములు అర్హులు, వీరు అల్లాహ్ ప్రీతి కోసం తమ ఆస్తిపాస్తులను వదలి త్యాగం చేసారు. వీరు ఏమీ లేనిస్థితిలో మదీనాచేరుకున్నారు. అంటే వీరు చేసిన వాగ్దానాన్ని చేసి చూపారు. దైవప్రీతినే వీరు లక్ష్యంగా ఎన్నుకున్నారు.

9. అల్లాహ్(త) అన్సారులను వీరికి సోదరులుగా చేసాడు. వారువీరి పట్ల త్యాగ నిరతితో ప్రవర్తిచారు. అన్సారులుకూడా నోటితో ఉచ్చరించిన దాన్ని చేతలతో రుజూ వు చేసారు. తమకు ఎన్ని కష్టాలు నష్టాలు వచ్చినా వలసవచ్చిన సోదరులు సుఖంగా ఉండాలని కోరుకునేవారు. వీరిలో అబూతల్హా అన్సారి ప్రముఖులు. తాము తమ పిల్లలూ ఆకలితో అలమటిస్తున్నా వీరు అతిథికి కడుపునిండా తిని పించారు. (బుఖారీ ముస్లిమ్)

**11 - 24 వాక్యాల అనువాదం :-**

11. కపటవైఖరి అవలంబించిన వారిని నీవు చూడలేదా? వీరు గ్రంథ ప్రజలలోని అవిశ్వాసులైన తమ సోదరులతో ఇలా అంటారు,"ఒకవేళ మిమ్మల్ని బహిష్కరించటం జరిగితే, మేము కూడ మీతో పాటు వస్తాము. మీ వ్యవహారంలో మేము ఎవరిమాటైనా ఎంత మాత్రం వినము. ఒకవేళ మీతో యుద్ధం

أَلَمْ
تَرَ إِلَى الَّذِينَ نَافَقُوا يَقُولُونَ لِإِخْوَانِهِمُ الَّذِينَ
كَفَرُوا مِنْ أَهْلِ الْكِتَابِ لَئِنْ أُخْرِجْتُمْ لَنَخْرُجَنَّ
مَعَكُمْ وَلَا نُطِيعُ فِيكُمْ أَحَدًا أَبَدًا وَإِنْ
قُوتِلْتُمْ لَنَنْصُرَنَّكُمْ وَاللَّهُ يَشْهَدُ إِنَّهُمْ لَكَاذِبُونَ ۝

జరిగితే, మీకు మేము సహాయపడతాము." కాని వీరు పరమ అసత్యవాదులు; దీనికి అల్లాహ్‌యే సాక్షి 12. వారు గనక బహిష్కరింప బడితే, వీరు వారితోపాటు ఎంతమాత్రం వెళ్లరు. ఒకవేళ వారితో యుద్ధం జరిగితే, వీరు వారికి ఏమాత్రం సహాయపడరు. ఒకవేళ వీరు వారికి సహాయపడినా, వెన్నుచూపి పారిపోతారు. ఆ తరువాత ఎక్కడి నుండే ఎలాంటి సహాయాన్నీ పొందలేరు. 13. వీరి హృదయాలలో అల్లాహ్ భయంకంటే మీ భయమే ఎక్కువగా ఉంది; ఎందుకంటే వీరు బుద్ధిహీనులు. 14. వీరు ఎన్నడూ ఒకచోట గుమిగూడి (బహిరంగమైదానంలో) మిమ్మల్ని ఎదుర్కోలేరు. ఒకవేళ పోరాడినా, కోటల రక్షణగల వాడలలో కూర్చుండిగానీ లేదా ప్రాకారాల వెనుక దాగి ఉండిగానీ పోరాడుతారు. వీరు పరస్పరం తీవ్రంగా కలహించుకుంటారు. వీరు కలసికట్టుగా ఉన్నారని నీవు భావిస్తున్నావు. కాని వీరి మనస్సులు పరస్పరం చీలిపోయి ఉన్నాయి. వీరు బద్ధిహీనులు కావటం వల్లనే వీరి స్థితి ఇలా తయారయింది. 15. వీరికి కొంతకాలం ముందు, తాము చేసిన దాని ఫలితాన్ని చవి చూసిన ప్రజలమాదిరిగానే వీరూ ఉన్నరు. వీరికి బాధాకరమైన శిక్షపడుతుంది. 16. వీరి దృష్టాంతం షైతాన్ దృష్టాంతం మాదిరిగా ఉంది; ప్రారంభంలో వాడు మానవునితో, "సత్యాన్ని తిరస్కరించు" అని అంటాడు. తీరా మానవుడు సత్యాన్ని తిరస్కరిస్తే, వాడు, "నీపట్ల నాకు ఏవిధమైన బాధ్యతాలేదు. సకల లోకాల ప్రభువైన అల్లాహ్ అంటే నాకు భయంగాంది" అని అంటాడు. 17. తరువాత ఆ ఇద్దరి పర్యవసానం, శాశ్వతంగా నరకానికి పోవటమే. దుర్మార్గులకు లభించే ప్రతిఫలం ఇదే. 18. ఓ విశ్వాసులారా! అల్లాహ్‌కు భయపడండి. ప్రతి వ్యక్తీ తాను రేపటి కొరకు ఏమి నమకూర్చుకున్నాడో చూసుకోవాలి. అల్లాహ్‌కు భయపడుతూ ఉండండి, నిశ్చయంగా అల్లాహ్‌కు మీరు చేసేపనులన్నీ తెలుసు. 19. అల్లాహ్‌ను మరచిపోయిన వారిలా మీరూ అయిపోకండి. అల్లాహ్ వారిని తమను తాము మరచిపోయేలా చేశాడు. వారే దుర్మార్గులు. 20. నరకానికి పోయేవారూ స్వర్గానికి పోయేవారూ ఎన్నటికీ సమానం కాలేరు. అసలు స్వర్గానికి పోయేవారే సాఫల్యవంతులు.

21. ఒకవేళ మేము ఈ ఖుర్ ఆన్‌ను ఏ పర్వతంపైనైనా అవతరింపజేస్తే, అది అల్లాహ్ భయంవల్ల క్రుంగిపోయి, బ్రద్దలైపోవటాన్ని నీవు చూస్తావు. ప్రజలు ఆలోచించాలని మేము ఈ దృష్టాంతాలను వారి ముందు ఉంచుతున్నాము. 22. ఆయనే అల్లాహ్; ఆయన తప్ప ఆరాధ్యుడెవ్వడూ లేడు; దృశ్యాదృశ్య విషయాలన్నీ ఎరిగినవాడు. ఆయనే కరుణామయుడు,

لَئِنْ أُخْرِجُوا لَا يَخْرُجُونَ مَعَهُمْ ۚ وَلَئِن قُوتِلُوا لَا
يَنصُرُونَهُمْ وَلَئِن نَّصَرُوهُمْ لَيُوَلُّنَّ الْأَدْبَارَ ثُمَّ لَا
يُنصَرُونَ ﴿١٢﴾ لَأَنتُمْ أَشَدُّ رَهْبَةً فِي صُدُورِهِم
مِّنَ اللَّهِ ۚ ذَٰلِكَ بِأَنَّهُمْ قَوْمٌ لَّا يَفْقَهُونَ ﴿١٣﴾ لَا
يُقَاتِلُونَكُمْ جَمِيعًا إِلَّا فِي قُرًى مُّحَصَّنَةٍ أَوْ مِن
وَرَاءِ جُدُرٍ ۚ بَأْسُهُم بَيْنَهُمْ شَدِيدٌ ۚ تَحْسَبُهُمْ جَمِيعًا
وَقُلُوبُهُمْ شَتَّىٰ ۚ ذَٰلِكَ بِأَنَّهُمْ قَوْمٌ لَّا يَعْقِلُونَ ﴿١٤﴾
كَمَثَلِ الَّذِينَ مِن قَبْلِهِمْ قَرِيبًا ۖ ذَاقُوا وَبَالَ أَمْرِهِمْ
وَلَهُمْ عَذَابٌ أَلِيمٌ ﴿١٥﴾ كَمَثَلِ الشَّيْطَانِ إِذْ قَالَ
لِلْإِنسَانِ اكْفُرْ فَلَمَّا كَفَرَ قَالَ إِنِّي بَرِيءٌ مِّنكَ إِنِّي
أَخَافُ اللَّهَ رَبَّ الْعَالَمِينَ ﴿١٦﴾ فَكَانَ عَاقِبَتَهُمَا أَنَّهُمَا فِي
النَّارِ خَالِدَيْنِ فِيهَا ۚ وَذَٰلِكَ جَزَاءُ الظَّالِمِينَ ﴿١٧﴾
يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا اتَّقُوا اللَّهَ وَلْتَنظُرْ نَفْسٌ
مَّا قَدَّمَتْ لِغَدٍ ۖ وَاتَّقُوا اللَّهَ ۚ إِنَّ اللَّهَ خَبِيرٌ بِمَا
تَعْمَلُونَ ﴿١٨﴾ وَلَا تَكُونُوا كَالَّذِينَ نَسُوا اللَّهَ فَأَنسَاهُمْ
أَنفُسَهُمْ ۚ أُولَٰئِكَ هُمُ الْفَاسِقُونَ ﴿١٩﴾ لَا يَسْتَوِي
أَصْحَابُ النَّارِ وَأَصْحَابُ الْجَنَّةِ ۚ أَصْحَابُ الْجَنَّةِ هُمُ
الْفَائِزُونَ ﴿٢٠﴾ لَوْ أَنزَلْنَا هَٰذَا الْقُرْآنَ عَلَىٰ جَبَلٍ
لَّرَأَيْتَهُ خَاشِعًا مُّتَصَدِّعًا مِّنْ خَشْيَةِ اللَّهِ ۚ
وَتِلْكَ الْأَمْثَالُ نَضْرِبُهَا لِلنَّاسِ لَعَلَّهُمْ
يَتَفَكَّرُونَ ﴿٢١﴾ هُوَ اللَّهُ الَّذِي لَا إِلَٰهَ إِلَّا هُوَ ۖ
عَالِمُ الْغَيْبِ وَالشَّهَادَةِ ۖ هُوَ الرَّحْمَٰنُ الرَّحِيمُ ﴿٢٢﴾

కృపాశీలుడు. 23. ఆయనే అల్లాహ్, ఆయన తప్ప ఆరాధ్యుడెవ్వడూ లేడు. ఆయన చక్రవర్తి, ఎంతో పరిశుద్ధుడు, సురక్షితుడు, శాంతి ప్రదాత, సంరక్షకుడు, సర్వాధికుడు, తన ఉత్తరువులను తిరుగులేని విధంగా అమలు పరచేవాడు, ఎల్లప్పుడూ గొప్పవాడుగా ఉండేవాడు. ప్రజలు కల్పించే దైవత్వపు భాగస్వామ్యం వర్తించని పరిశుద్ధుడు. 24. అల్లాహ్, సృష్టివ్యూహాన్ని రచించేవాడు, దానిని అమలుపరచేవాడు, ఆపై దాని ప్రకారం రూపకల్పన చేసేవాడు. ఆయనకు మంచి పేర్లు ఉన్నాయి. ఆకాశాలలోనూ, భూమిలోనూ ఉన్న ప్రతివస్తువూ ఆయనను స్మరిస్తోంది. ఆయన సర్వాధికుడు, వివేక వంతుడూను.

هُوَ اللّٰهُ الَّذِیْ لَاۤ اِلٰهَ اِلَّا هُوَۚ اَلْمَلِكُ الْقُدُّوْسُ
السَّلٰمُ الْمُؤْمِنُ الْمُهَیْمِنُ الْعَزِیْزُ الْجَبَّارُ الْمُتَكَبِّرُؕ
سُبْحٰنَ اللّٰهِ عَمَّا یُشْرِكُوْنَ۝ هُوَ اللّٰهُ الْخَالِقُ الْبَارِئُ
الْمُصَوِّرُ لَهُ الْاَسْمَآءُ الْحُسْنٰىؕ یُسَبِّحُ لَهٗ مَا فِی
السَّمٰوٰتِ وَالْاَرْضِۚ وَهُوَ الْعَزِیْزُ الْحَكِیْمُ۝

<u>వాక్యాల సంబంధం :-</u> బనూనజీర్‌ని బహిష్కరించిన తరువాత కపటాకారులు బనూఖురైజ ప్రజలను మేము మీవెంట ఉన్నామని సమ్మించడం మొదలు పెట్టారు. ఒకవేళ మిమ్మల్ని బహిష్కరిస్తే మేము మీవెంట ఉంటామని, మీపై దాడి జరిగితే మీ తరుపునుండి పోరాడుతామని నమ్మించారు. వీరివి వట్టినోటి మాటలేనని, వీరు షైతాన్‌ను అనుసరిస్తున్నారని, షైతాన్ మానవున్ని పాపకార్యంవైపు ప్రేరేపిస్తాడని పాపకార్యం చేసిన వెంటనే ఎటువంటి సంబంధం లేనట్లుగా ప్రవర్తిస్తాడని హెచ్చరించడం జరిగింది. ఎల్లప్పుడు పరలోకాన్ని గుర్తుంచాలని ముస్లిములను దండించడం, కపటాకారులను హెచ్చరించడం జరిగింది. ఇతరుల్లా అల్లాహ్‌ను మరువరాదని, పర్యవసానాన్ని మరచి ఏమరపాటు కుగురై ఉండరాదని హెచ్చరించడం జరిగింది. భూమ్యాకాశాల్లో తేడా ఉన్నట్లు స్వర్గవాసులకు నరకవాసులకు చాలతేడా ఉంది. సాఫల్యం స్వర్గవాసులకే వరిస్తుంది. అన్ని విధాలా మీకు లాభం చేకూర్చడం జరిగింది. ఖుర్ఆన్ ప్రభావంవల్ల కొండలు కూడా నుజ్జునుజ్జు అయిపోతాయి. అలాంటిది మీ హృదయాలు ప్రభావితం కాలేదంటే అవి రాళ్ళుకన్నా కఠినంగా మారిపోయాయి అన్నమాట. అని స్పష్టపరచబడింది.

<u>11-24 వాక్యాల వాఖ్యానం :-</u>

11. ఈ వాక్యంలో బనూనజీర్, వారి బహిష్కరణ గురించి పేర్కొనడం జరిగింది. ప్రవక్త(స) వారిని చుట్టుముట్టినపుడు కపటాకారులు వారిని మీరునిలకడగా ఉండండి కోటలనుడి బయటికిరాకండి మేము వారిని మీ పైదాడి చేయనివ్వమని ఒకవేళ యుద్ధం సంభవించినా మీతో కలసియుద్ధం చేస్తామని, మదీనా వెళ్ళ వలసి వచ్చినా, మీతో పాటు మదీనా వస్తామని వర్తమానం పంపారు. కాని తరువాత ఈ వాగ్దానాల్లో దేనినీ వారు పూర్తిచేయలేదు. ఎటువంటి సహాయము అందించలేదు.

18. వ్యాఖ్యాన కర్తల ప్రకారం ఈ వాక్యం ఆత్మవిమర్శను గురించి ప్రోత్సహిస్తుంది. రహస్యంగాను, బహిరంగంగానూ అల్లాహ్‌కు భయపడుతూ ఉండాలి. విధులను నిర్వర్తిస్తూ ఉండాలి. నిషిద్ధాలకు దూరంగా ఉండాలి. ఎల్లప్పుడు పరలోకం కొరకు పాటుపడాలి. అల్లాహ్ చూస్తున్నాడనీ, ఏ విషయము ఆయనకు కనుమరుగైలేదని భావిస్తూ జీవించాలి.

21. ఖుర్ఆన్ గొప్ప గ్రంథమని, దీన్ని విని ప్రజలు భయభీతులు కలిగి ఉండాలని, వారిపై అల్లాహ్ భయం ఆవరించి ఉండాలనిపేర్కొనడం జరిగింది. ప్రజలు దీన్ని పఠించి, విని, అనుసరించి తమ్ముతాము సరిదిద్దు కోవాలి. ఒక్క వీర్యపుచుక్క ద్వారా జన్మించిన మానవుడు చాలా బలహీనుడు, అయితే ఈ మానవుడే తన బలహీనతను మరిచి గర్వంగా అహంకారంగా ప్రవర్తిస్తున్నాడు. మానవునికి ఇది ఎంత మాత్రం శ్రయస్కరం కాదు.

22,23. ఈ రెండు వాక్యాల్లో అల్లాహ్(త) తన గొప్పతనాన్ని, ఆధిక్యతను, గొప్పగుణాలను గురించి చర్చించాడు. దైవభీతిలేకుండా మీరు ఎలా జీవిస్తున్నారని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాడు. ఎందుకంటే ఆయినే సృష్టికర్త, పాలకుడు, పోషకుడు, ఏకైక ఆరాధ్యుడు. గోచర అగోచరాలను ఎరిగినవాడు. అల్లాహ్ తప్ప ఇతరులెవ్వరూ ఆరాధ్యులు కారు. ఆయన అక్కరలేని వాడు, అందరూ ఆయన అక్కర గలవారే సద్గుణాలన్ని ఆయనకే చెందుతాయి. భూమ్యాకాశాల్లో ఏకైక పాలకుడు ఆయనే.

## సూరతుల్ ముమ్తహినహ్ పరిచయం

ఈ సూరహ్ మదీనాలో అవతరించబడింది. ఇందులో 13 వాక్యాలు 2 రుకూలు ఉన్నాయి. ఉమ్మెకుల్సూమ్‌ను పరీక్షించే నిమిత్తం అవతరించ బడింది. అలీబిన్ అబీతాలిబ్ ఉల్లేఖన :- హుదైబియహ్ ఒప్పందం తరువాత మక్కా అవిశ్వాసులు దాన్ని పాటించలేదు. అప్పుడు ప్రవక్త(స) మక్కాపై దండయాత్రకై ఆదేశాలు జారి చేసారు. మక్కాను జయించే నిర్ణయాన్ని కొందరి ముందు పెట్టారు. హాతిబ్ బిన్ అబీబల్తహ్ మక్కాకు చెందిన వారు కారు. వేరే ప్రాంతంనుండి వచ్చి ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ ద్వారా అక్కడ స్థిరపడ్డారు. ఇతను కూడా మదీనాకు వలసవచ్చిన వారిలో ఉన్నారు. కాని అతని సంతానం, అతని సోదరుడు, చిన్నాన్న మొదలైన వారు అక్కడే ఉంటున్నారు. ఒకవేళ ముస్లిములు మక్కాపై దాడి చేస్తే తన బంధువులను సంతానాన్ని అవిశ్వాసులు రక్షించుకుంటారని, అందువల్ల వారికి లేఖ వ్రాద్దామని నిర్ణయించుకున్నారు. అతను ఈ ఉత్తరాన్ని సారహ్ అనే పేరుగల అవిశ్వాసస్త్రీకి ఇచ్చి పంపారు. దైవవాణిద్వారా ప్రవక్త(స)కు ఈ విషయం తెలిసింది. ప్రవక్త(స) వెంటనే అలీ, అబూ మర్‌సద్ జుబేర్‌లను ఉత్తరం తీసుకోవలసిందిగా ఆదేశించి పంపారు. అంతేద కాక ఆస్త్రీమీకు రౌజె ఖాఖ్‌లో కలుస్తుందని, ఆమె ఉత్తరం ఇచ్చివేస్తే ఆమెను వదలి వేయమని సూచించారు. అనేక విధాలుగా ఆమెను హెచ్చరించిన తర్వాత ఆమె తన వెంట్రుకలలో నుండి ఆఉత్తరాన్ని తీసి ఇచ్చింది. అందులో హాతిబ్ ప్రవక్త(స) యొక్క నిర్ణయాలను గురించి మక్కా అవిశ్వాసులకు తెలియజేసారు.

ప్రవక్త(స) నీవిలా ఎందుకు చేసావు? అని హాతిబ్‌ను అడిగారు. దానికి అతను ఓ ప్రవక్తా! నాగురించి తొందరపడవద్దని విన్నవించుకున్నాడు. ఆతరువాత ఉత్తరం వ్రాయడానికి నల కారణాన్ని తెలిపి, నేను ఇస్లాం నుత్యజించ లేదని విన్నవించుకున్నాడు. అప్పుడు ప్రవక్త(స) ఇతడు సత్యం పలుకుతున్నాడు అని అన్నారు. దానికి ఉమర్(ర) ప్రవక్తా! మీరు కోరితే ఇతని తల నరికివేస్తాను అని అన్నారు. దానికి ప్రవక్త(స) అతను బద్ర్ యుద్ధంలో పాల్గొన్నాడు, బద్ర్‌లో పాల్గొన్న వారందరినీ అల్లాహ్(త) క్షమించి వేసాడు. అని అన్నారు. అది విన్న ఉమర్ కళ్ళ నుండి ఆశ్రువులు రాయి, అంతా అల్లాహ్, ఆయన ప్రవక్తకే తెలుసు అని అన్నారు. ఈ సంఘటన తరువాత ప్రారంభ వాక్యాలు అవతరించ బడ్డాయి. వీటిలో అల్లాహ్ శత్రువులను తమ శత్రువువులుగా చేసుకోరాదని వారించడం జరిగింది. మీరు వారికి ప్రవక్త(స) రహస్యాలను గురించి తెలుపుతున్నారు వారు సత్యాన్నే తిరస్కరిస్తున్నారు. వీరే ప్రవక్త(స)నూ, మిమ్మల్ని మీ ఇళ్ళనుండి గెంటి వేసారు ఎందుకంటే మీరు మీ ప్రభువును విశ్వసించారుగనుక ఈ అవిశ్వాసులు మీ స్నేహానికి తగరు. వీరి స్నేహంకోసం మీరు ప్రవక్త(స) రహస్యాలను వీరికి అందిస్తారా? మీరహస్య బహిరంగ విషయాలన్ని నాకు తెలుసు అని పేర్కొనడం జరిగింది.

అదేవిధంగా మక్కా అవిశ్వాసులతో సంబంధాలు త్రెంచుకోవాలని కూడా ఆదేశించడం జరిగింది. ఎందుకంటే వీరితో స్నేహసంబంధాలు కలిగి ఉండటం విశ్వాసానికి విఘాతం కలిగిస్తుంది. వీరికి ఇబ్రాహీమ్ (అ) యొక్క ఆదర్శాన్ని గురించి బోధించటం జరిగింది. అసవసర బంధాల్ని త్యజించి ప్రవక్త(స) తోగట్టిసంబంధాలు కలిగి ఉండండి. అని ఉపదేశించడం జరిగింది.

**1 - 13 వాక్యాల అనువాదం :-**

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

1 ఓ విశ్వాసులారా! మీరు గనక నామార్గంలో జిహాద్ చేయటానికీ, నా ప్రసన్నతను పొందటానికీ బయలు దేరినపుడు నాకూ, మీకూ శత్రువులైన వారితో స్నేహం చేయకండి అసలు మీరు వారితో స్నేహం ఎలా చేస్తారు; మీ వద్దకు వచ్చిన సత్యాన్ని వారు విశ్వసించటానికి నిరాకరించారు కదా! కేవలం మీరు మీ ప్రభువైన అల్లాహ్‌ను విశ్వసించారనే నేరంపై వారు దైవప్రవక్తనూ, స్వయంగా మిమ్మల్నీ దేశబహిష్కరణకు గురిచేశారు. ఇదీ వారి వైఖరి. ఇలాంటి వారికి మీరు రహస్యంగా

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تَتَّخِذُوْا عَدُوِّيْ وَعَدُوَّكُمْ
اَوْلِيَآءَ تُلْقُوْنَ اِلَيْهِمْ بِالْمَوَدَّةِ وَقَدْ كَفَرُوْا بِمَا
جَآءَكُمْ مِّنَ الْحَقِّ ۚ يُخْرِجُوْنَ الرَّسُوْلَ وَاِيَّاكُمْ
اَنْ تُؤْمِنُوْا بِاللّٰهِ رَبِّكُمْ ۗ اِنْ كُنْتُمْ خَرَجْتُمْ جِهَادًا فِيْ
سَبِيْلِيْ وَابْتِغَآءَ مَرْضَاتِيْ ۖ تُسِرُّوْنَ اِلَيْهِمْ بِالْمَوَدَّةِ ۖ
وَاَنَا اَعْلَمُ بِمَآ اَخْفَيْتُمْ وَمَآ اَعْلَنْتُمْ ۗ وَمَنْ يَّفْعَلْهُ
مِنْكُمْ فَقَدْ ضَلَّ سَوَآءَ السَّبِيْلِ ۝١ اِنْ يَّثْقَفُوْكُمْ

స్నేహ సందేశం పంపుతారా? వాస్తవానికి మీరు రహస్యంగా చేసేది, బహిరంగంగా చేసేది అంతా నాకు బాగా తెలుసు మీలో అలా ఎవరు చేసినా అతను నిశ్చయంగా ఋజుమార్గం తప్పిపోయినట్లే. 2. వారి వైఖరి ఎలా ఉందంటే; ఒకవేళ మీపై అదుపు సాధిస్తే, వారు మీకు విరోధులైపోయి, చేష్టలతో, మాటలతో మిమ్మల్ని వేధిస్తారు. మీరు ఎలాగైనా సరే అవిశ్వాసులై పోవాలని వారు కోరుతున్నారు. 3. ప్రళయం నాడు మీ బంధుత్వాలు గానీ, మీ సంతానం గానీ ఏ విధంగానూ పనికిరావు. ఆరోజున అల్లాహ్ మీ మధ్య ఎడబాటు కలిగిస్తాడు; ఆయనే మీ కర్మలను చూసేవాడు. 4. ఇబ్రాహీమ్‌లో ఆయన సహచరులలో మీకై ఒక మంచి ఆదర్శం ఉన్నది. వారు తమ జాతివారితో స్పష్టంగా ఇలా అన్నారు, "మీపట్ల, దేవుణ్ణి వదలి మీరు పూజించే ఇతర దైవాల పట్ల మేము పూర్తిగా విసిగిపోయాము. మేము మిమ్మల్ని తిరస్కరించాము. మీరు ఏకైక ప్రభువైన అల్లాహ్‌ను విశ్వసించనంతవరకు మాకూ మీకూ మధ్య విరోధ, విద్వేషాలు ఉండిపోతాయి. అయితే ఇబ్రాహీమ్ తన తండ్రితో ఇలా అనటం, "నేను మీ మన్నింపు కొరకు తప్పకుండా అల్లాహ్‌కు విన్నవిస్తాను. మీ కొరకు అల్లాహ్ నుండి మరేదీ పొందే అధికారం నాకు లేదు. "మా ప్రభూ! మేము నిన్నే నమ్ముకున్నాము, నీవైపునకే మేము మరలాము, నీ సన్నిధికే మేము మరలిరావలసి ఉన్నది. ప్రభూ! మమ్మల్ని అంశం కొరకు పరీక్షా విషయంగా చేయకు. ప్రభూ! మా తప్పులను మన్నించు, నిస్సందేహంగా నీవే మహాశక్తి సంపన్నుడవు, గొప్ప వివేకవంతుడవూను." 6. వారి జీవన సరళిలోనే మీకూ, అల్లాహ్‌నూ, అంతిమదినాన్ని నమ్ముకున్న ప్రతి వ్యక్తికీ గొప్ప ఆదర్శం ఉన్నది. ఎవడైనా దీనికి విముఖుడైతే, అల్లాహ్ ఏ అవసరమూ లేనివాడు, స్వతహాగా ప్రశంసనీయుడు. 7. మీరు ఈనాడు ఎవరితో విరోధం కొని తెచ్చుకున్నారో, వారికీ మీకూ మధ్య ఎప్పుడో ఒకప్పుడు అల్లాహ్, ప్రేమను కలిగించటం అసంభవమేమీ కాదు. అల్లాహ్ సర్వశక్తివంతుడు; ఇంకా ఆయన క్షమించేవాడు, కరుణించేవాడూను. 8. ఎవరైతే ధర్మం విషయంలో మీతో యుద్ధం చేయలేదో, మిమ్మల్ని మీ ఇళ్లనుండి వెళ్లగొట్టలేదో, వారి పట్ల మీరు మంచితనంతో, న్యాయంతో వ్యవహరించటాన్ని అల్లాహ్ నిరోధించడు. అల్లాహ్ న్యాయం చేసేవారిని ప్రేమిస్తాడు. 9. ఎవరు మీతో ధర్మం విషయంలో యుద్ధం చేశారో, మిమ్మల్ని మీ ఇళ్లనుండి బహిష్కరించారో, మిమ్మల్ని బహిష్కరించటంలో పరస్పరం సహకరించుకున్నారో వారితో మీరు స్నేహం చేయటాన్ని మాత్రం అల్లాహ్ వారిస్తున్నాడు.

يَكُونُوا لَكُمْ أَعْدَاءً وَيَبْسُطُوا إِلَيْكُمْ أَيْدِيَهُمْ
وَأَلْسِنَتَهُمْ بِالسُّوءِ وَوَدُّوا لَوْ تَكْفُرُونَ ۝ لَنْ تَنْفَعَكُمْ
أَرْحَامُكُمْ وَلَا أَوْلَادُكُمْ ۚ يَوْمَ الْقِيَامَةِ ۚ يَفْصِلُ بَيْنَكُمْ ۚ
وَاللَّهُ بِمَا تَعْمَلُونَ بَصِيرٌ ۝ قَدْ كَانَتْ لَكُمْ أُسْوَةٌ
حَسَنَةٌ فِي إِبْرَاهِيمَ وَالَّذِينَ مَعَهُ ۚ إِذْ قَالُوا
لِقَوْمِهِمْ إِنَّا بُرَآءُ مِنْكُمْ وَمِمَّا تَعْبُدُونَ مِنْ
دُونِ اللَّهِ كَفَرْنَا بِكُمْ وَبَدَا بَيْنَنَا وَبَيْنَكُمُ
الْعَدَاوَةُ وَالْبَغْضَاءُ أَبَدًا حَتَّىٰ تُؤْمِنُوا بِاللَّهِ وَحْدَهُ
إِلَّا قَوْلَ إِبْرَاهِيمَ لِأَبِيهِ لَأَسْتَغْفِرَنَّ لَكَ وَمَا
أَمْلِكُ لَكَ مِنَ اللَّهِ مِنْ شَيْءٍ ۖ رَبَّنَا عَلَيْكَ تَوَكَّلْنَا
وَإِلَيْكَ أَنَبْنَا وَإِلَيْكَ الْمَصِيرُ ۝ رَبَّنَا لَا تَجْعَلْنَا
فِتْنَةً لِلَّذِينَ كَفَرُوا وَاغْفِرْ لَنَا رَبَّنَا ۖ إِنَّكَ أَنْتَ
الْعَزِيزُ الْحَكِيمُ ۝ لَقَدْ كَانَ لَكُمْ فِيهِمْ أُسْوَةٌ حَسَنَةٌ
لِمَنْ كَانَ يَرْجُو اللَّهَ وَالْيَوْمَ الْآخِرَ ۚ وَمَنْ يَتَوَلَّ
فَإِنَّ اللَّهَ هُوَ الْغَنِيُّ الْحَمِيدُ ۝ عَسَى اللَّهُ أَنْ يَجْعَلَ
بَيْنَكُمْ وَبَيْنَ الَّذِينَ عَادَيْتُمْ مِنْهُمْ مَوَدَّةً ۚ وَاللَّهُ
قَدِيرٌ ۚ وَاللَّهُ غَفُورٌ رَحِيمٌ ۝ لَا يَنْهَاكُمُ اللَّهُ عَنِ
الَّذِينَ لَمْ يُقَاتِلُوكُمْ فِي الدِّينِ وَلَمْ يُخْرِجُوكُمْ
مِنْ دِيَارِكُمْ أَنْ تَبَرُّوهُمْ وَتُقْسِطُوا إِلَيْهِمْ ۚ إِنَّ
اللَّهَ يُحِبُّ الْمُقْسِطِينَ ۝ إِنَّمَا يَنْهَاكُمُ اللَّهُ عَنِ
الَّذِينَ قَاتَلُوكُمْ فِي الدِّينِ وَأَخْرَجُوكُمْ مِنْ
دِيَارِكُمْ وَظَاهَرُوا عَلَىٰ إِخْرَاجِكُمْ أَنْ تَوَلَّوْهُمْ ۚ
وَمَنْ يَتَوَلَّهُمْ فَأُولَٰئِكَ هُمُ الظَّالِمُونَ ۝ يَا أَيُّهَا
الَّذِينَ آمَنُوا إِذَا جَاءَكُمُ الْمُؤْمِنَاتُ مُهَاجِرَاتٍ
فَامْتَحِنُوهُنَّ ۖ اللَّهُ أَعْلَمُ بِإِيمَانِهِنَّ ۖ فَإِنْ عَلِمْتُمُوهُنَّ

అటువంటి వారితో స్నేహం చేసేవారే దుర్మార్గులు. 10. విశ్వసించిన స్త్రీలు మీ వద్దకు పలసవచ్చినప్పుడు పరీక్షించి తెలుసుకోండి. వారి విశ్వాసం ఎంత వాస్తవమైనదో అల్లాహ్‌యే బాగా ఎరుగును. తరువాత, వారు విశ్వసించినవారే అని మీకు తెలిస్తే, వారిని అవిశ్వాసుల వద్దకు తిరిగి పంపకండి. వారూ అవిశ్వాసులకు ధర్మసమ్మతం కారు, అవిశ్వాసులూ వారికి ధర్మసమ్మతం కారు, అవిశ్వాసులైన వారి భర్తలు వారికిచ్చిన 'మహర్' వారికి తిరిగి ఇచ్చి వెయ్యండి. మీరు వారికి ఇవ్వవలసిన మహర్ వారికి ఇచ్చివేస్తే, అప్పుడు మీరు వారిని వివాహమాడటంలో దోషం లేదు. స్వయంగా మీరు కూడ అవిశ్వాసులైన స్త్రీలను మీ వివాహబంధంలో ఆపి ఉంచకండి. అవిశ్వాసులైన మీ భార్యలకు మీరు ఇచ్చిన మహర్‌ను అడిగి వెనక్కి తీసుకోండి. అలాగే అవిశ్వాసులు విశ్వాసినులైన తమ భార్యలకు ఇచ్చిన మహర్‌ను వారు తిరిగి తీసుకోవచ్చు, ఇది అల్లాహ్ ఆజ్ఞ. ఆయన మీ మధ్య తీర్పు చేస్తున్నాడు. ఆయన సర్వమూ తెలిసినవాడు వివేకవంతుడూను. 11. ఒకవేళ అవిశ్వాసినులైన మీ భార్యల మహర్‌లోని కొంతభాగమేదైనా అవిశ్వాసుల నుండి మీకు తిరిగి లభించకపోతే, తరువాత మీ వంతు వచ్చినప్పుడు, ఎవరి భార్యలైతే అవైపున ఉండిపోయారో, వారికి వారు ఇచ్చి ఉన్నంత మహర్ మొత్తాన్ని చెల్లించండి. మీరు విశ్వసించిన దేవునికి భయపడుతూ ఉండండి. 12. ఓ ప్రవక్తా! విశ్వసించిన స్త్రీలు బైఅత్ చేయటానికి నీ వద్దకు వచ్చి, తాము ఎవరినీ అల్లాహ్‌కు సాటిగా కల్పించము అనీ, దొంగతనం చేయము అనీ, వ్యభిచారం చేయము అనీ, తమ సంతానాన్ని హత్యచేయము అనీ, తమ కాళ్లూ చేతుల మధ్య ఏ అపనిందనూ కల్పించి తీసుకురాము అనీ, ధర్మ సమ్మతమైన మంచి విషయాలలో మీకు అవిధేయత చూపము అనీ ప్రమాణంచేస్తే, వారి నుండి బైఅత్ తీసుకో; వారిని క్షమించు అని అల్లాహ్‌ను ప్రార్థించు. నిశ్చయంగా అల్లాహ్ ఎంతో క్షమించే వాడు, కరుణించేవాడూను. 13. ఓవిశ్వాసులారా! అల్లాహ్ ఆగ్రహానికి గురి అయిన వారిని స్నేహితులుగా చేసుకోకండి. సమాధులలో పడి ఉన్న అవిశ్వాసులు నిరాశచెందినట్లుగా, వారు పరలోకంపట్ల నిరాశచెందారు.

مُؤْمِنٰتٍ فَلَا تَرْجِعُوْهُنَّ اِلَى الْكُفَّارِ ۭ لَا هُنَّ حِلٌّ
لَّهُمْ وَلَا هُمْ يَحِلُّوْنَ لَهُنَّ ۭ وَاٰتُوْهُمْ مَّآ اَنْفَقُوْا ۭ
وَلَا جُنَاحَ عَلَيْكُمْ اَنْ تَنْكِحُوْهُنَّ اِذَآ اٰتَيْتُمُوْهُنَّ
اُجُوْرَهُنَّ ۭ وَلَا تُمْسِكُوْا بِعِصَمِ الْكَوَافِرِ وَسْـَٔلُوْا مَآ
اَنْفَقْتُمْ وَلْيَسْـَٔلُوْا مَآ اَنْفَقُوْا ۭ ذٰلِكُمْ حُكْمُ اللّٰهِ ۭ
يَحْكُمُ بَيْنَكُمْ ۭ وَاللّٰهُ عَلِيْمٌ حَكِيْمٌ ۝ وَاِنْ فَاتَكُمْ
شَيْءٌ مِّنْ اَزْوَاجِكُمْ اِلَى الْكُفَّارِ فَعَاقَبْتُمْ فَاٰتُوا
الَّذِيْنَ ذَهَبَتْ اَزْوَاجُهُمْ مِّثْلَ مَآ اَنْفَقُوْا ۭ وَاتَّقُوا
اللّٰهَ الَّذِيْٓ اَنْتُمْ بِهٖ مُؤْمِنُوْنَ ۝ يٰٓاَيُّهَا النَّبِيُّ اِذَا
جَاۗءَكَ الْمُؤْمِنٰتُ يُبَايِعْنَكَ عَلٰٓي اَنْ لَّا يُشْرِكْنَ
بِاللّٰهِ شَـيْـــًٔا وَّلَا يَسْرِقْنَ وَلَا يَزْنِيْنَ وَلَا يَقْتُلْنَ
اَوْلَادَهُنَّ وَلَا يَاْتِيْنَ بِبُهْتَانٍ يَّفْتَرِيْنَهٗ بَيْنَ اَيْدِيْهِنَّ
وَاَرْجُلِهِنَّ وَلَا يَعْصِيْنَكَ فِيْ مَعْرُوْفٍ فَبَايِعْهُنَّ وَ
اسْتَغْفِرْ لَهُنَّ اللّٰهَ ۭ اِنَّ اللّٰهَ غَفُوْرٌ رَّحِيْمٌ ۝ يٰٓاَيُّهَا
الَّذِيْنَ اٰمَنُوْا لَا تَتَوَلَّوْا قَوْمًا غَضِبَ اللّٰهُ عَلَيْهِمْ قَدْ يَىِٕسُوْا
مِنَ الْاٰخِرَةِ كَمَا يَىِٕسَ الْكُفَّارُ مِنْ اَصْحٰبِ الْقُبُوْرِ ۝

<u>వాక్యాల సంబంధం :-</u> వలసపోయిన తరువాత కూడా అవిశ్వాసులతో రహస్యసంబంధాలు కలిగి ఉన్న బలహీన ముస్లిములను హెచ్చరించడం జరిగింది. అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తకు ద్రోహం తలపెడితే తీర్పుదినం నాడు విపత్కర పరిణామాల్ని ఎదుర్కోవలసివస్తుందని మందలించడం జరిగింది. ఆరోజు బంధుమిత్ర సంబంధాలన్నీ సమాప్తమవుతాయని గుర్తు చేయబడింది. ఇబ్రాహీఈమ్ (అ) అల్లాహ్ కొరకు వలసవెళ్ళారు. అల్లాహ్ కొరకు బంధువులను, మిత్రులను అందరినీ వదులుకున్నారు.

అదేవిధంగా మక్కానుండి వలస వచ్చిన స్త్రీలను పరీక్షించుకోనంత వరకు ముస్లిముల్లో చేర్చరాదని, ఆదేశించడం జరిగింది ఇస్లాం కొరకు వలసవచ్చిన స్త్రీలతో ఇస్లాం పై జీవితం గడుపుతామని వాగ్దానం తీసుకోమని ప్రవక్త(స) ను ఆదేశించడం జరిగింది. చివరగా యూదులతో, అవిశ్వాసులతో స్నేహసంబంధాలు ఉంచరాదని, ఇద్దరి పర్యవసానం ఒకటే అని స్పష్టపరచబడింది.

1–13 వాక్యాల వ్యాఖ్యానం :–

వాఖ్యాన కర్తల, ఉల్లేఖన కర్తల యొక్క అభిప్రయం ప్రకారం దీని ప్రారంభ వాక్యాలు హాతిబ్ బిన్ అబీ బల్త గురించి అవతరించ బడ్డాయి. వీరు బద్ర్‌సంగ్రామంలో పాల్గొన్ను వారిలో, మొట్ట మొదట వలసపోయిన వారిలో ఒకరు. హుదైబియహ్ ఒప్పందం తరువాత మక్కా అవిశ్వాసులు వాగ్దానభంగానికి పాల్పడ్డారు. అప్పుడు ప్రవక్త(స) మక్కాపై దండయాత్ర చేసే కఠిన నిర్ణయం తీసుకున్నారు. యుద్ధానికి సిద్ధం కమ్మని ముస్లిములను ఆదేశించారు. అయితే ఇది మక్కాపై అని చాలా కొద్ది మందికే తెలియ పర్చడం జరిగింది. హాతిబ్ బిన్ అబీబల్త మక్కాకు చెందిన వారుకారు. వేరే ప్రాంతం నుండి, ఉస్మాన్ బిన్ అప్ఫాన్ ద్వారా వచ్చి స్థిర పడ్డారు. అతను మాత్రం మక్కానుండి మదీనాకు వలస పోయారు. కాని అతని సంతానం, సోదరులు పిన తండ్రి ఇంకా మక్కాలోనే ఉన్నారు. ఒకవేళ ముస్లిములు మక్కాపై దండ యాత్ర చేస్తే అక్కడి ముస్లిములు తమ బంధువులను కాపాడుకుంటారు. కాని మాబంధువులను ఖురైష్ ప్రజలు రక్షించాలంటే వారికి ఏదోవిధంగా సహకరించాలి అనే ఆలోచన అతనికి తట్టింది. (బుఖారీ, ముస్లిమ్, అహమద్) అప్పుడు అతను సారహ్ అనే స్త్రీకి రహస్య ఉత్తరం ఇచ్చి మక్కా పంపాడు. ఈ సంగతి దైవవాణి ద్వారా ప్రవక్త(స) కు తెలిసింది. ప్రవక్త(స) వెంటనే అలీ(ర), అబూమర్సద్, జబేర్ బిన్ అవ్వామ్‌లను పంపారు. ఇంకా ఆమె మీకు రౌజఖాఖ్‌లో కలుస్తుందని ఒకవేళ ఆమె ఉత్తరం ఇచ్చివేస్తే విడిచి పెట్టమని, లేదా చంపివేయమని సూచించారు. వారు ఆమెను రౌజఖఖ్‌లో పట్టుకున్నార.. అనేక విధాలుగా హెచ్చరించిన తరువాత ఆమె తన జడలో దాచి ఉంచిన ఉత్తరాన్ని తీసి ఇచ్చింధి. అందులో హాతిబ్ ప్రవక్త(స) పథకాలను గురించి అవిశ్వాసులకు తెలియ పరిచారు. నీవిలా ఎందుకు చేసావని అతన్ని ప్రవక్త(స) ప్రశ్నించారు. అప్పుడు అతను ఓ అల్లాహ్ ప్రవక్తా! నాగురించి తొందర పడకండి అని, ఉత్తరం వ్రాయడానికి గల కారణాన్ని విన్నవించుకున్నారు

ప్రవక్త(స) తన అను చరులతో ఇతను సత్యం పలుకుతున్నాడు అని అన్నారు. అప్పుడు ఉమర్(ర) ప్రవక్త(స)తో మీరు ఆజ్ఞా పిస్తే ఇతని మెడ నరికివేస్తాను. అని అన్నారు. దానికి ఇతను బద్ర్‌యుద్ధంలో పాల్గొన్నాడు. అందులో పాల్గొన్న వారందరి గురించి అల్లాహ్‌కు బాగా తెలుసు అని ప్రవక్త(స) బదులిచ్చారు. అదివిని ఉమర్(ర) కన్నీళ్ళు కార్చి, అల్లాహ్, ఆయన ప్రవక్త కేబాగా తెలుసు అని అన్నారు.

వాక్యం చివర అవిశ్వాసులతో స్నేహసంబంధాలు కలిగి ఉన్నవారు మార్గభ్రష్టులౌతారు అని విశదపర్చబడింది. అల్లాహ్(త) ఖుర్‌ఆన్‌లో అనేకచోట్ల అవిశ్వాసులతో, విగ్రహారాధకులతో, యూదులు మరియు క్రైస్తవులతో స్నేనహసంబంధాలు కలిగి ఉండరాదని కఠినంగా హెచ్చరించారు. (అల్‌మాయిదహ్ – 149), (అన్నిసా – 144.)

3. మీరు ఏసంతానం, బంధువులకోసం అవిశ్వాసులతో స్నేహం చేయదలిచారోవారు తీర్పుదినంనాడు నరకాగ్ని శిక్షనుండి మిమ్మల్ని కాపాడలేరు ఆరోజు ఒకరినుండి ఇంకొకరు వేరైపోతారు ఎవరూ ఎవరికీ పనికిరారు. అలాంటప్పుడు ఇతరులకోసం మీపరలోకాన్ని ఎందుకు నాశనం చేసుకుంటారు. మీరు చేస్తున్న వన్ని అల్లాహ్‌కు తెలుసు ఆయనకు భయపడుతూ ఆయన కుప్రీతి కలిగించే కార్యాల్నే చేస్తూ ఉండండి. అని హిత భోధ చేయబడింది.

4. విగ్రహారాధకులకు చాల దూరంగా ఉండాలని హెచ్చరిస్తూ, ఇబ్రాహీమ్, అతని అనుచుల జీవితాన్ని ఆదర్శంగా ఎన్ను కొమ్మని ఆదేశించాడు. వారు అల్లాహ్ శత్రువులతో సంబంధాలు త్రెంచుకోవటంలో ఏమాత్రం వెనుకాడలేదు. బంధువు గురించి కూడా ఆలోచించకుండా తెగించి ప్రకటించారు. మీరు బహుదైవారాధకులని, మేము ఏకదైవా రాధకులమని స్పష్టంగా తెలియపరిచారు. అయితే ఇబ్రాహీమ్ తన తండ్రితో మీగురించి అల్లాహ్‌తో దుఆ చేస్తానని వాగ్దానం చేసారు. కాని తన తండ్రి విశ్వసించడనే విషయం తెలిసిన తరువాత తన తండ్రి గురించి దుఆ చేయడం. మానివేసారు.

10. హుదైబియహ్ ఒప్పందంలో "మక్కా అవిశ్వాసి ఇస్లాం స్వీకరించి మదీనా వలసపోతే ప్రవక్త(స) అతన్ని మక్కా

పంపివేయాలి. ఒక వేళ మదీనా నుండి మక్కా వెళ్ళి పోతే తిరిగి పంపడంజరుగదు అనే ఒప్పందం కూడా ఉండేది. అయితే ఇందులో స్త్రీల గురించి ఏమీ పేర్కొనబడలేదు. ఆతరువాత ఉమ్మె కుల్‌సూమ్ బిన్‌తె ఉఖ్బ బిన్ అబీ ముయీత్, ఇంకా ఇతర ముస్లిం స్త్రీలు మక్కా నుండి మదీనా వలస పోయారు అప్పుడు 10,11, వాక్యాలు అవతరించ బడ్డాయి. వీటి ప్రకారం ప్రవక్త(స) వారిని తిరిగి పంపలేదు.

ఇటువంటి స్త్రీలను పరీక్షించాలని, అయితే వాస్తవం అల్లాహ్‌కే తెలుసునని, వారు విశ్వాసులని తేలితే వారిని వారి అవిశ్వాస భర్తలవద్దకు పంపరాదని ఎందుకంటే ఇప్పుడు విశ్వాసస్త్రీ అవిశ్వాసపురుషునికి ధర్మసమ్మతం కాదని, విశ్వాసం వారిద్దరిమధ్య ఉన్న సంబంధాలను తెంచి వేసిందని ఆదేశించబడింది. అదేవిధంగా ప్రవక్త సహచరులకు కూడా తమ అవిశ్వాసభార్యలతో సంబంధాలు త్రెంచి వేసిందని ఆదేశించబడింది. అదేవిధంగా ప్రవక్త సహచరులకు కూడా తమ అవిశ్వాస భార్యలతో సంబంధాలు త్రెంచుకోమని, ఇకముందు, అవిశ్వాస స్త్రీలను వివాహమాడరాదని ఆదేశించడం జరిగింది. ఈ వాక్యం అవతరించిన తర్వాత ఉమర్(ర), తల్‌హా బిన్ ఉబేదుల్లాహ్(ర) తమ అవిశ్వాస భార్యలను విడాకులు ఇచ్చి వేసారు.

10. అల్లాహ్ ఆదేశం :- ఒకవేళ స్త్రీ మార్గ భ్రష్టతకు గురైఅ, విశ్వాసులవద్దకు వెళ్ళి పోతే, అవిశ్వాసిని పెళ్ళాడితే, ఆవిశ్వాసభర్త మహ్‌ర్‌ను మొదటి ముస్లిం భర్తకు తిరిగి ఇవ్వకపోతే, తరువాత ముస్లిములకు, అవిశ్వాసులకు యుద్ధం జరిగితే, అందులో ముస్లిములు యుద్ధధనం పొందితే దాని నుండి ముస్లిం భర్త ఇచ్చిన మహ్‌ర్‌ను తిరిగి ఇచ్చివేయాలి.

ప్రవక్త(స) అనుచరుల భార్యలు మార్గభ్రష్టత్వానికి గురై అవిశ్వాసుల వద్దకు వెళ్ళిపోతే, ముస్లిములకు యుద్ధ ధనం లభిస్తే ముందు అను చరులకు వారి మహ్‌ర్‌ను తిరిగి ఇచ్చివేయడం జరిగేది. ఆతరువాత మిగిలిన యుద్ధధనాన్ని అందరికీ పంచి పెట్టటం జరిగేది. (తైసీరుర్రహ్మాన్)

11. దీన్ని స్త్రీల వాక్యం అని కూడా అంటారు. ఇందులో ఫతహ్ మక్కా సందర్భంగా అల్లాహ్(త) ప్రవక్త(స)కు స్త్రీలతో వాగ్దానం తీసుకును అనుమతి ఇచ్చాడు ప్రవక్త(స) సఫా కొండపై కూర్చొని స్త్రీలతో వాగ్దానం తీసుకున్నారు. అనేక మందిస్త్రీలు తండోపతండాలుగా ఇస్లాం స్వీకరించారు.

ఆయిషహ్(ర) ఉల్లేఖన :- స్త్రీలు మక్కానుండి మదీనా వలసి వచ్చేవారు ప్రవక్త(స) వారి విశ్వాసాన్ని పరీక్షించేవారు. ఎవరి పట్ల సంతృప్తి చెందితే వారితో నేను నీతో వాగ్దానం తీసుకున్నాను అని పలికే వారు అల్లాహ్ సాక్షి! ఆయన స్త్రీ చేతిపై తన చేతిని ఏనాడూ పెట్టలేదు.

అల్లాహ్(త) తన ప్రవక్తను. స్త్రీలతో అల్లాహ్‌కు సాటి కల్పించం, దొంగ తనం చేయం, వ్యభిచారానికి పాల్పడం, తమసంతానాన్ని చంపం అనే విషయాల పై వాగ్దానం తీసుకోమని ఆదేశించాడు. (తైసీరుర్రహ్మాన్)

12. ఇందులో అల్లాహ్(త) విశ్వాసులను అవిశ్వాసులతో స్నేహ సంబంధాలు ఉంచరాదని, స్నేహం చేసి అల్లాహ్ ఆగ్రహానికి గురికారాదని హెచ్చరించాడు. కొందరు వాఖ్యాన కర్తలు ఈ వాక్యం యూదులకే వర్తిస్తుందని అభిప్రాయపడుతున్నారు. అయితే ఈ వాక్యం అవిశ్వాసులందరికీ వస్తుంది. అనే దివాస్తవం. (తైసీరుర్రహ్మాన్)

## సూరహ్ సఫ్ పరిచయం

సూరహ్ సఫ్ మదీనాలో అవతరించ బడింది. ఇందులో 14 వాక్యాలు, 2 రుకూలు ఉన్నాయి. ఇందులో తమ విశ్వాసాన్ని ధృడపరచుకోవాలని, అల్లాహ్ మార్గంలో ప్రాణాలకు తెగించికృషి చేయాలని ప్రోత్సహించడం జరిగింది. ఇందులో విశ్వాస బలహీనులను కపటాకారులను సత్యవిశ్వాసులను కూడా ఉద్దేశించడం జరిగింది. వివిధ చోట్ల వివిధ రకాలుగా ప్రవర్తించే వారు అల్లాహ్ ఆగ్రహానికి గురవుతారని, అల్లాహ్ మార్గంలో సీసపు గోడలా నిలబడేవారే అల్లాహ్ దృష్టిలో ప్రియభక్తులని తెలియపర్చటం జరిగింది.

ఆతరువాత మూసా(అ), ఈసా(అ) పట్ల బనీ ఇస్రాయీల్ ప్రవర్తనను గురించి పేర్కొనడం జరిగింది. అంతే కాక బనీ ఇస్రాయీల్‌లా కాకుడదని ముస్లిములను హెచ్చరించ బడింది. ఆతరువాత ఉభయలోకాల్లో సాఫల్యమార్గం ఒక్కటే అని అది అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తను విశ్వసించడం, అల్లాహ్ మార్గంలో ధన ప్రాణాలతో పోరాడటం అని బోధించబడింది. ఈసా(అ) సహచరులు ఆయనకు సహకరించినట్లు మీరూ సహకరించాలని ముస్లిములను ఉపదేశించబడింది.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
سَبَّحَ لِلّٰهِ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ ۚ وَهُوَ الْعَزِيْزُ
الْحَكِيْمُ (1) يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لِمَ تَقُوْلُوْنَ مَا لَا
تَفْعَلُوْنَ (2) كَبُرَ مَقْتًا عِنْدَ اللّٰهِ اَنْ تَقُوْلُوْا مَا لَا
تَفْعَلُوْنَ (3) اِنَّ اللّٰهَ يُحِبُّ الَّذِيْنَ يُقَاتِلُوْنَ فِيْ
سَبِيْلِهٖ صَفًّا كَاَنَّهُمْ بُنْيَانٌ مَّرْصُوْصٌ (4) وَاِذْ
قَالَ مُوْسٰى لِقَوْمِهٖ يٰقَوْمِ لِمَ تُؤْذُوْنَنِيْ وَقَدْ تَّعْلَمُوْنَ
اَنِّيْ رَسُوْلُ اللّٰهِ اِلَيْكُمْ ۗ فَلَمَّا زَاغُوْٓا اَزَاغَ اللّٰهُ
قُلُوْبَهُمْ ۗ وَاللّٰهُ لَا يَهْدِي الْقَوْمَ الْفٰسِقِيْنَ (5) وَاِذْ
قَالَ عِيْسَى ابْنُ مَرْيَمَ يٰبَنِيْٓ اِسْرَآءِيْلَ اِنِّيْ رَسُوْلُ
اللّٰهِ اِلَيْكُمْ مُّصَدِّقًا لِّمَا بَيْنَ يَدَيَّ مِنَ التَّوْرٰىةِ
وَمُبَشِّرًاۢ بِرَسُوْلٍ يَّاْتِيْ مِنْۢ بَعْدِي اسْمُهٗٓ اَحْمَدُ ۗ
فَلَمَّا جَآءَهُمْ بِالْبَيِّنٰتِ قَالُوْا هٰذَا سِحْرٌ مُّبِيْنٌ (6) وَمَنْ
اَظْلَمُ مِمَّنِ افْتَرٰى عَلَى اللّٰهِ الْكَذِبَ وَهُوَ يُدْعٰٓى
اِلَى الْاِسْلَامِ ۗ وَاللّٰهُ لَا يَهْدِي الْقَوْمَ الظّٰلِمِيْنَ (7)
يُرِيْدُوْنَ لِيُطْفِـُٔوْا نُوْرَ اللّٰهِ بِاَفْوَاهِهِمْ ۗ وَاللّٰهُ
مُتِمُّ نُوْرِهٖ وَلَوْ كَرِهَ الْكٰفِرُوْنَ (8) هُوَ الَّذِيْٓ اَرْسَلَ
رَسُوْلَهٗ بِالْهُدٰى وَدِيْنِ الْحَقِّ لِيُظْهِرَهٗ عَلَى
الدِّيْنِ كُلِّهٖ وَلَوْ كَرِهَ الْمُشْرِكُوْنَ (9)

**1 – 9 వాక్యాల అనువాదం :-**

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

1. ఆకాశాలలోనూ, భూమిలోనూ ఉన్న ప్రతి వస్తువూ అల్లాహ్‌నే స్తుతిస్తోంది. ఆయన ఆధిక్యత కలవాడు, వివేకవంతుడూను. 2. ఓ విశ్వాసులారా! మీరు చేయలేని విషయాన్ని చేస్తాము అని ఎందుకు చెపుతారు? 3. మీరు చేయని దానిని చేస్తాము అని చెప్పటం అల్లాహ్ దృష్టిలో అత్యంత అయిష్టమైన విషయం. 4. అసలు అల్లాహ్‌కు ఆయన మార్గంలో సీసంతో పోసిన గోడవలె దృఢమైనబారులు తీరీ నిలబడి పోరాడే వారంటేనే ఇష్టం. 5. మూసా తన జాతివారితో అన్న ఈ విషయాన్ని జ్ఞాపకం తెచ్చుకో; "ఓ నాజాతి ప్రజలారా! మీరు నన్ను ఎందుకు వేధిస్తున్నారు? నేను మీ వద్దకు అల్లాహ్‌చే పంపబడిన ప్రవక్తనని మీకు తెలియదా!" ఆ తరువాత వారు వక్రమార్గాన్ని అవలంబించినప్పుడు, అల్లాహ్ కూడా వారి హృదయాలను వక్రీకరించాడు. అల్లాహ్ దుర్మార్గులకు సన్మార్గం చూపడు. 6. మర్యమ్ కుమారుడు ఈసా అనిన మాటలను జ్ఞాపకం తెచ్చుకో, "ఓ ఇస్రాయీల్ సంతతి వారలారా! నేను మీ వద్దకు అల్లాహ్‌చే పంపబడిన సందేశహరుణ్ణి; నాకు పూర్వం వచ్చిన తౌరాత్ గ్రంథాన్ని ధృవపరుస్తున్నాను; నా తరువాత అహ్మద్ అనే ప్రవక్త రాబోతున్నాడు అనే శుభవార్తను అందజేస్తున్నాను. 6. అయితే ఆయన వారి వద్దకు స్పష్టమైన సూచనలను తెచ్చినప్పుడు, వారు ఇది పూర్తిగా మాయాజాలమే అని అన్నారు. 7. ఇక ఇస్లామ్ సందేశం అందజేయబడుతున్నప్పటికీ, అల్లాహ్‌పై అపనిందలు మోపేవాడి కంటే పరమ దుర్మార్గుడెవడు? 8. అటువంటి దుర్మార్గులకు అల్లాహ్ సన్మార్గం చూపడు. వారు అల్లాహ్ జ్యోతిని తమనోటితో ఊది ఆర్పగోరుతున్నారు. కాని అవిశ్వాసులకు ఎంత అయిష్టంగా ఉన్నా సరే అల్లాహ్ తన జ్యోతిని పూర్తిగా వ్యాపింపజేయటానికే నిర్ణయించుకున్నాడు. ఆయనే తన ప్రవక్తకు మార్గదర్శకత్వాన్నీ, సత్య ధర్మాన్నీ ఇచ్చి పంపాడు, దానిని సకల ధర్మాలపై ఆధిక్యం వహించే ధర్మంగా చేయటానికి; ఇది బహుదైవారాధకులకు ఎంత అయిష్టమైనా సరే.

**వాక్యాలసంబంధం :-** కొందరు ముస్లిములు జిహాద్ విధించబడకముందు అల్లాహ్‌కు ఏ సత్కార్యం ప్రియమైనదో తెలిస్తే మేము దాన్ని ఆచరించే వాళ్ళం అని అన్నారు. అప్పుడు అల్లాహ్ (త) దైవవాణి ద్వారా తన ప్రవక్తకు అల్లాహ్‌కు అన్నిటికంటే ఇష్టమైన సత్కార్యం అల్లాహ్ మార్గంలో చేయడం అని తెలియ పరిచాడు కాని జిహాద్‌కు సిద్ధం కమ్మని ఆదేశించినపుడు వారు వెనుకడు గులేసారు. అప్పుడు ఈవాక్యాలు అవతరించబడ్డాయి. అంతేకాక విశ్వాసవాగ్దానం చేసిన తర్వాత అల్లాహ్ మార్గంలో కృషిచేయనివారు వాస్తవంగా యాదుల అడుగుజాడలపై నడుస్తున్నారు. అని విమర్శించడం జరిగింది. ఈసా(అ) పట్లకూడా వారు ఇలాగే ప్రవర్తించారు. తౌరాతులోని భవిష్యవాణి ప్రకారమే

ఈసా(అ) ఉద్భవించారు. ఆతరువాత అస్లాం అల్లాహ్ వెలుగని దీన్ని ఎవరూ ఆర్పలేరని, ఇది ఇతర ధర్మాలపై ఆధిక్యత పొందుతుందని పేర్కొనడం జరిగింది.

**<u>1-9 వాక్యాల వ్యాఖ్యానం :-</u>**

2. జిహాద్ ఆదేశాలు రాకముందు కొందరు ముస్లిములు అల్లాహ్‌కు ఇష్టమైన సత్కార్యం ఏమిటో తెలిస్తే మేము చేస్తాం అని అనేవారు. ఆవెంటనే అల్లాహ్(త) దైవవాణి ద్వారా అల్లాహ్‌పై విశ్వాసం, అల్లాహ్ మార్గంలో కృషి అని తన ప్రవక్తకు తెలియజేసాడు. జిహాద్ ఆదేశాలు రాగానే ఆముస్లిములు దాన్ని భారంగా భావించారు. అప్పుడు ఈ వాక్యం అవతరించబడింది. విశ్వాస వాగ్దానం చేసిన తరువాత విశ్వాసి అసత్యం పలుకరాదు, వాగ్దాన భంగం చేయరాదు. ఆదేశించిన విధంగా ఆచరించాలి. చేయని సత్కార్యం గురించి గొప్పలు చెప్పుకోకూడదు. అదేవిధంగా చేయ ఉద్దేశ్యం లేని దాన్ని గురించి వాగ్దానాలు చేయరాదు.

5. మూసా(అ) దైవప్రవక్త అని తెలిసికూడా బనీఇస్రాయీల్ అతన్ని నోటి ద్వారా హాని తలపెట్టేవారు. శారీరకలోపాలు ఉన్నవాడని విమర్శించేవారు. అయితే అతనిలో ఎటువంటి లోపమూ ఉండేది కాదు. (అహ్‌సనుల్ బయాన్)

6. అంటే తెలిసిన తరువాత కూడా సత్యాన్ని తిరస్కరించారు సత్యాన్ని కాదని అసత్యాన్ని, మంచిని కాదని చెడును, విశ్వాసాన్ని కాదని ఆవిశ్వాసాన్ని అనుసరించారు. అందువల్లే అల్లాహ్(త) వారిని శాశ్వతంగా రుజుమార్గానికి దూరంచేసాడు. ఇది అల్లాహ్ సాంప్రదాయం. ఎల్లప్పుడూ వక్ర మార్గాన్ని అనురిస్తూ ఉంటే హృదయలపై సీలువేయ బడటం భాయం దీనికి అలవాటు పడినవారు దానికి అనర్హులౌతరు. దీన్ని ఎవరూ మార్చలేరు. అదేవిధంగా అల్లాహ్ మార్గ భ్రష్టత్వానికి గురిచేసిన వారిని ఎవరూ రుజుమార్గం చూపలేరు. (అహ్‌సనుల్ బయాన్)

7. అల్లాహ్ పై అసత్యాలు అంటగట్టే వాడికంటే దుర్మార్గుడు ఎవడూ లేడు. వాడిని సత్యంవైపు, ఏకత్వం వైపు పిలిచినా సరే. మీరే చెప్పండి ఇటువంటి వారికి రుజుమార్గం ఎలా లభిస్తుంది. కళ్ళు ఉండికూడా చూడని వాడు అంధునికంటే పరమనీచుడు. (ఇబ్నెకసీర్)

8. వారు అసత్యం ద్వారా సత్య దీపికను ఆర్పివేయాలని కోరుతున్నారు. గాలి ద్వారా సూర్యకాంతిని ఆర్పివేయాలని ప్రయత్నించినట్లు. అయితే దుర్మార్గుల కుట్రలవల్ల, రహస్య సమాలోచనల వల్ల ఇస్లామ్ వెలుగుఎలా నాశనం కాగలదు?. ఇస్లాం పరిపూర్ణ ధర్మంగా విలసిల్లుతుంద నేది అల్లాహ్(త) తుదినిర్ణయం. అవిశ్వాసుల కళ్ళు ఈర్ష్యకుగురైతే గురికానివ్వండి. (ఇబ్నెకసీర్)

**<u>10-14 వాక్యాల అనువాదం</u>**

يَاَيُّهَا الَّذِيْنَ
اٰمَنُوْا هَلْ اَدُلُّكُمْ عَلٰى تِجَارَةٍ تُنْجِيْكُمْ مِّنْ عَذَابٍ
اَلِيْمٍ ۝ تُؤْمِنُوْنَ بِاللّٰهِ وَرَسُوْلِهٖ وَ تُجَاهِدُوْنَ
فِيْ سَبِيْلِ اللّٰهِ بِاَمْوَالِكُمْ وَاَنْفُسِكُمْ ؕ ذٰلِكُمْ خَيْرٌ
لَّكُمْ اِنْ كُنْتُمْ تَعْلَمُوْنَ ۝ يَغْفِرْ لَكُمْ ذُنُوْبَكُمْ
وَيُدْخِلْكُمْ جَنّٰتٍ تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ وَ
مَسٰكِنَ طَيِّبَةً فِيْ جَنّٰتِ عَدْنٍ ؕ ذٰلِكَ الْفَوْزُ
الْعَظِيْمُ ۝ وَاُخْرٰى تُحِبُّوْنَهَا نَصْرٌ مِّنَ اللّٰهِ وَ فَتْحٌ
قَرِيْبٌ ؕ وَبَشِّرِ الْمُؤْمِنِيْنَ ۝ يَاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا

10. ఓ విశ్వాసులారా! మిమ్మల్ని వ్యధాభరితమైన శిక్ష నుండి రక్షించే వ్యాపారమేమిటో నేను మీకు తెలుపనా? 11. విశ్వసించండి అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తను; పోరాడండి అల్లాహ్ మార్గంలో మీ సంపదలను, మీ ప్రాణాలను ధారపోసి. మీరు గనక గ్రహిస్తే, ఇదే మీకు మేలైనది. 12. అప్పుడు అల్లాహ్ మీ పాపాలను క్షమిస్తాడు, మిమ్మల్ని సెలయేళ్ళు ప్రవహించే వనాలలో ప్రవేశింపజేస్తాడు. అంతేకాదు శాశ్వతమైన ఆ స్వర్గవనాలలో మీకు ఎంతో అందమైన గృహాలను ప్రసాదిస్తాడు. ఇదే గొప్ప సాఫల్యం. 13. మీరు కోరుకుంటున్న ఇతర వస్తువులు కూడా మీకు అనుగ్రహిస్తాడు - అవి అల్లాహ్ నుండి పొందే సహాయం మరియు త్వరలో లభించబోయే విజయం. ఓ ప్రవక్తా! ఈ శుభవార్తను విశ్వాసులకు అందజేయ్యి. 14. ఓ విశ్వాసులారా! మర్యమ్ కుమారుడు ఈసా, హవారీలతో అన్నట్లు మీరు అల్లాహ్‌కు

كُونُوٓا أَنصَارَ ٱللَّهِ كَمَا قَالَ عِيسَى ٱبْنُ مَرْيَمَ
لِلْحَوَارِيِّـۧنَ مَنْ أَنصَارِىٓ إِلَى ٱللَّهِ ۖ قَالَ ٱلْحَوَارِيُّونَ
نَحْنُ أَنصَارُ ٱللَّهِ ۖ فَـَٔامَنَت طَّآئِفَةٌ مِّنۢ بَنِىٓ إِسْرَٰٓءِيلَ
وَكَفَرَت طَّآئِفَةٌ ۖ فَأَيَّدْنَا ٱلَّذِينَ ءَامَنُوا۟ عَلَىٰ
عَدُوِّهِمْ فَأَصْبَحُوا۟ ظَٰهِرِينَ ۝

సహాయకులుకండి. వారితో ఈసా ఇలా అన్నాడు, "అల్లాహ్ వైపునకు అని నాకు సహాయపడేవారు ఎవరైనా ఉన్నారా?" దానికి హవారీలు, "మేము ఉన్నాము అల్లాహ్‌కు సహాయకులం" సమాధానమిచ్చారు. అప్పుడు ఇస్రాయీల్ సంతతిలోని ఒక వర్గం విశ్వసించింది, మరొక వర్గం తిరస్కరించింది. తరువాత మేము విశ్వసించిన వారిని వారి శత్రువులకు వ్యతిరేకంగా బల పరిచాము. వారే ఆధిక్యం వహించారు.

<u>వాక్యాల సంబంధం :-</u> అల్లాహ్ మార్గంలో కృషిచేసేవారిని అల్లాహ్(త) ప్రేమిస్తాడనిపై వాక్యాల్లో పేర్కొనడం జరిగింది. వీరు ఉక్కు గోడలాస్థిరంగా ఉండి పోరాడుతారు. ఇప్పుడు ఈవాక్యాల్లో అల్లాహ్(త) విశ్వాసులకు అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తను విశ్వసించి అల్లాహ్ మార్గంలో ధన ప్రాణాలకు తెగించి పోరాడటమే సాఫల్య రహస్యం అని సూచించాడు అంతే కాక ఈవాక్యాల్లో విశ్వాస బలహీనులకు రుజుమార్గాన్ని అవలంభించమని సూచించబడింది. చివరగా ఈసా(అ) యొక్క అనుచరులమార్గాన్ని అవలంభించమని సందేశం ఇవ్వబడింది.

<u>10-14 వాక్యాల వ్యాఖ్యానం :-</u>

10. పైన ఇబ్నె అబ్బాస్ ఉల్లేఖన :- పేర్కొనడం జరిగింది. కొందరు ముస్లిములు గొప్ప సత్కార్యాలు ఏవి అని తెలుసుకోగోరారు. అప్పుడు ఈ సూరాలోని అనేక వాక్యాలు అవతరించ బడ్డాయి. ఈ వాక్యంలో అల్లాహ్(త) సత్కార్యాలను వ్యాపారంగా ఉదహరించాడు ఎందుకంటే వ్యాపారం వల్ల లాభం కలుగుతుంది. అదే విధంగా సత్కార్యాలవల్ల నరక శిక్ష నుండి విముక్తి లభిస్తుంది.

13. అంటే ఒకవేళ మీరు అల్లాహ్ మార్గంలో పోరాడితే, ఆయన ధర్మం కొరకు పోరాడితే అల్లాహ్ కూడా మీకు సాఫల్యం ప్రసాదిస్తాడు. (22 - 20)ను చూడండి. (ఇబ్నెకసీర్)

అంటే ఈవాక్యం మక్కా విజయానికి కొన్ని దినములు ముందు అవతరించబడింది. అంటే విశ్వాసులను అవిశ్వాసులకు వ్యతిరేకంగా ప్రోత్సహించడమే. వారిని సమర్ధించడమే అందువల్లే విశ్వాసులకు శుభవార్త తెలియ పర్చమని తన ప్రవక్తను ఆదేశించడం జరిగింది. ఈ విధంగా అల్లాహ్ చేసిన వాగ్దానం తప్పక నెరవేరుతుంది. (తైసీరుర్రహ్మాన్)

14. ఈవాక్యంలో అల్లాహ్(త) ముస్లిములను ఎల్లప్పుడూ తమ ప్రాణాల ద్వారా, ధన సంపదల ద్వారా, పలుకుల ద్వారా, చేతుల ద్వారా దైవధర్మానికి సహాయ సహకారాలు అందించవలసిందిగా ఇంకా దాన్ని అల్లాహ్(త) మన కొరకు అవతరింపజేసాడు ఈసా(అ) అనుచరులు దైవధర్మానికి సహాయ పడతామని వాగ్దానం చేసారు. వాళ్ళు కూడా అనేక విధాలుగా తమ ప్రవక్తకు సహాయ పడ్డారు. ఇక్కడ ప్రవక్త(స)ను ఖురైషులు తిరస్కరించారు. మదీనా వారు సహాయం చేసారు. మీరు మదీనా వలస వస్తేమేము మీకు అనేక విధాలుగా సహాయం అందిస్తామని వాగ్దానం చేసారు. అందువల్లే వారికి అల్లాహ్(త) అన్సార్లు అని నామకరణం చేసాడు. ఇది వీరి బిరుదు అయిపోయింది. వీరికి విజయం ప్రాప్తించింది సాఫల్యం సిద్ధించింది.

ఇందులో విశ్వాసులకు సాఫల్య శుభవార్త ఇవ్వబడిందని అనేక వ్యాఖ్యాన కర్తల అభిప్రాయం. అయితే షరతు ఏమిటంటే సత్య ధర్మసంస్థాపనకు తోడ్పడాలి విభేదాలకు దూరంగా ఉండాలి. (తైసీరుర్రహ్మాన్)

## <u>సూరహ్ జుముఅహ్ పరిచయం</u>

సూరహ్ జుముఅహ్ మదీనాలో అవతరించబడింది. ఇందులో 11 వాక్యాలు రెండు రుకూలు ఉన్నాయి. ఈ సూరహ్ ప్రారంభవాక్యాల్లో ఇబ్రాహీమ్(అ)దుఆను గురించి సూచించడం జరిగింది. వారి ప్రార్థనా ఫలితమే ప్రవక్త(స)ను దైవప్రవక్తగా పంపించాడు. ఇందులో కొంతమంది ముస్లిములను హెచ్చరించడం జరిగింది. వీరు ప్రాపంచిక వ్యాపార నిమిత్తం ప్రవక్త(స) పట్ల అగౌరవంగా ప్రవర్తించారు. ముస్లిములు సాఫల్యం పొందాలంటే యుదులను, అవిశ్వాసులను అనుకరించరాదని హెచ్చరిండం జరిగింది.

1 – 11 వాక్యాల అనువాదం :-

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

1. ఆకాశాలలోని ప్రతివస్తువూ, భూమిలోని ప్రతి వస్తువూ అల్లాహ్‌ను స్తుతిస్తోంది. ఆయన విశ్వసార్వభౌమాట్టు, ఎంతో పరిశుద్ధుడు, అత్యంత శక్తిమంతుడు, వివేకవంతుడు. 2. ఆయనే నిరక్షరాస్యులలో ఒక ప్రవక్తను స్వయంగా వారి నుండే ప్రభవింపజేసాడు. ఆ ప్రవక్త వారికి ఆయన వాక్యాలను వినిపిస్తున్నాడు, వారి జీవితాలను తీర్చిదిద్దుతున్నాడు, వారికి గ్రంథాన్నీ, వివేకాన్నీ బోధిస్తున్నాడు. వాస్తవానికి దీనికి పూర్వం వారు పూర్తిగా మార్గం తప్పి ఉన్నారు. 3. ఇంకా వారితో చేరని ఇతరుల కొరకు కూడ అల్లాహ్ అత్యంత శక్తిమంతుడు, వివేకవంతుడూను. 4. ఇది ఆయన అనుగ్రహం, తాను కోరినవారికి దానిని ప్రసాదిస్తాడు ఆయన గొప్ప అనుగ్రహశాలి. 5. తౌరాత్ గ్రంథబాధ్యతా భారం మోపబడినప్పటికీ, దానిని మోయనివారు, పుస్తకాల బరువును మోసే గాడిదను పోలి ఉన్నారు. అల్లాహ్ వాక్యాలను తిరస్కరించిన వారి పోలిక దీనికంటె కూడ ఘోరమైనది. ఇటువంటి దుర్మార్గులకు అల్లాహ్ సన్మార్గం చూపడు. 6. వారితో ఇలా అను, "యూదులైపోయిన ప్రజలారా! ఒకవేళ మిగతా ప్రజలందరికంటే మీరు మాత్రమే అల్లాహ్‌కు ప్రియమైనవారు అనే గర్వం మీకు ఉంటే, చావును కోరుకోండి. మీ ప్రగల్భాలు, నిజమేఅయితే, ఈ పని చెయ్యండి. 7. "కాని వారు తాము చేసుకున్న అకృత్యాల కారణంగా చావును ఎన్నటికీ కోరుకోరు. అల్లాహ్ ఈ దుర్మార్గులను బాగా ఎరుగును. 8. వారికి ఇలా చెప్పు, "ఏ చావు నుండి మీరు పారి పోతున్నారో, అది మీకు తప్పకుండా వచ్చి తీరుతుంది. ఆ తరువాత మీరు రహస్య విషయాలు, బహిరంగ విషయాలు అన్నింటినీ ఎరిగిన వారి ముందు హాజరుపరచబడతారు. అప్పుడు ఆయన మీకు మీరేమేమి చేస్తూఉండేవారో అవన్నీ తెలుపుతాడు." 9. విశ్వాసులారా! శుక్రవారం నాడు నమాజుకై పిలిచినప్పుడు, అల్లాహ్ సంస్మరణవైపునకు పరుగెత్తండి; క్రయ విక్రయాలను వదలిపెట్టండి. మీరు గ్రహించగలిగితే, ఇదే మీకు అత్యంత శ్రేయస్కరమైనది. 10. అపై నమాజు ముగిసిన తరువాత భూమి పై వ్యాపించండి. అల్లాహ్ అనుగ్రహాన్ని అన్వేషించండి; అల్లాహ్ అత్యధికంగా స్మరిస్తూ ఉండండి, బహుశా మీకు సాఫల్యభాగ్యం కలుగవచ్చు. 11 వారు, వ్యాపారం, వినోదక్రీడలు జరుగుతూ ఉండగా చూచి అటువైపు పరుగెత్తారు; నిన్ను నిలబడి ఉన్న స్థితిలో వదలివెళ్లారు. వారితో ఇలా అను, "వినోదక్రీడల కంటే, వ్యాపారం కంటే అల్లాహ్ వద్ద ఉన్నదే శ్రేష్ఠమైనది. అల్లాహ్ అందరికంటే మేలైన ఉపాధిప్రదాత.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

يُسَبِّحُ لِلّٰهِ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ الْمَلِكِ
الْقُدُّوْسِ الْعَزِيْزِ الْحَكِيْمِ ۝ هُوَ الَّذِيْ بَعَثَ فِي
الْاُمِّيّٖنَ رَسُوْلًا مِّنْهُمْ يَتْلُوْا عَلَيْهِمْ اٰيٰتِهٖ وَيُزَكِّيْهِمْ
وَيُعَلِّمُهُمُ الْكِتٰبَ وَالْحِكْمَةَ ۗ وَاِنْ كَانُوْا مِنْ قَبْلُ
لَفِيْ ضَلٰلٍ مُّبِيْنٍ ۝ وَّاٰخَرِيْنَ مِنْهُمْ لَمَّا يَلْحَقُوْا بِهِمْ ۭ
وَهُوَ الْعَزِيْزُ الْحَكِيْمُ ۝ ذٰلِكَ فَضْلُ اللّٰهِ يُؤْتِيْهِ
مَنْ يَّشَاۗءُ ۭ وَاللّٰهُ ذُو الْفَضْلِ الْعَظِيْمِ ۝ مَثَلُ
الَّذِيْنَ حُمِّلُوا التَّوْرٰىةَ ثُمَّ لَمْ يَحْمِلُوْهَا كَمَثَلِ الْحِمَارِ
يَحْمِلُ اَسْفَارًا ۭ بِئْسَ مَثَلُ الْقَوْمِ الَّذِيْنَ كَذَّبُوْا
بِاٰيٰتِ اللّٰهِ ۭ وَاللّٰهُ لَا يَهْدِي الْقَوْمَ الظّٰلِمِيْنَ ۝
قُلْ يٰٓاَيُّهَا الَّذِيْنَ هَادُوْٓا اِنْ زَعَمْتُمْ اَنَّكُمْ اَوْلِيَاۗءُ
لِلّٰهِ مِنْ دُوْنِ النَّاسِ فَتَمَنَّوُا الْمَوْتَ اِنْ كُنْتُمْ
صٰدِقِيْنَ ۝ وَلَا يَتَمَنَّوْنَهٗٓ اَبَدًۢا بِمَا قَدَّمَتْ اَيْدِيْهِمْ ۭ
وَاللّٰهُ عَلِيْمٌۢ بِالظّٰلِمِيْنَ ۝ قُلْ اِنَّ الْمَوْتَ الَّذِيْ
تَفِرُّوْنَ مِنْهُ فَاِنَّهٗ مُلٰقِيْكُمْ ثُمَّ تُرَدُّوْنَ اِلٰى عٰلِمِ
الْغَيْبِ وَالشَّهَادَةِ فَيُنَبِّئُكُمْ بِمَا كُنْتُمْ تَعْمَلُوْنَ ۝
يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْٓا اِذَا نُوْدِيَ لِلصَّلٰوةِ مِنْ يَّوْمِ
الْجُمُعَةِ فَاسْعَوْا اِلٰى ذِكْرِ اللّٰهِ وَذَرُوا الْبَيْعَ ۭ ذٰلِكُمْ
خَيْرٌ لَّكُمْ اِنْ كُنْتُمْ تَعْلَمُوْنَ ۝ فَاِذَا قُضِيَتِ
الصَّلٰوةُ فَانْتَشِرُوْا فِي الْاَرْضِ وَابْتَغُوْا مِنْ فَضْلِ
اللّٰهِ وَاذْكُرُوا اللّٰهَ كَثِيْرًا لَّعَلَّكُمْ تُفْلِحُوْنَ ۝ وَاِذَا
رَاَوْا تِجَارَةً اَوْ لَهْوَا ۨانْفَضُّوْٓا اِلَيْهَا وَتَرَكُوْكَ
قَاۗىِٕمًا ۭ قُلْ مَا عِنْدَ اللّٰهِ خَيْرٌ مِّنَ اللَّهْوِ وَمِنَ
التِّجَارَةِ ۭ وَاللّٰهُ خَيْرُ الرّٰزِقِيْنَ ۝

**వాక్యాల సంబంధం :-** ఇబ్రాహీమ్(అ) యొక్క దుఆల ప్రభావం వల్లనే మీలో నుండే ఒకరిని దైవప్రవక్తగా పంపడం జరిగిందని గుర్తు చేయబడింది. ఇలా కేవలం మిమ్మల్ని అజ్ఞానాంధకారాల నుండి బయటికి తీయటానికే చేయబడింది. ఈ సువర్ణవకాశాన్ని గుర్తించాలని ఉపదేశించ బడింది ఆతరువాత ముస్లిములను ప్రవక్తను అగౌరవ పర్చరాదని హితోపదేశం చేయిబడింది. అయితే అప్పటికి కొంత మంది ముస్లిములు ఇస్లాంలో ప్రవేశించి ఉన్నారు. కాని ఇంకా ఇస్లాంను అర్థం చేసుకోలేదు. ఇస్లాంలో ప్రవేశించిన వ్యక్తి తన ప్రాణాలను, సంపదలను అన్నీటినీ అల్లాహ్‌కు సమర్పించి ఉంటాడు. యూదుల మహాపరాధం వల్ల అల్లాహ్ వారిని శపించాడు ముస్లిములను యూదల అడుగుజాడల్లో నడవకూడదని ఆదేశించడం జరిగింది.

**1-11 వాక్యాల వ్యాఖ్యానం :-**

1. ఈ విశ్వసంలోని సమస్త ప్రణులు అల్లాహ్ గొప్పతనాన్ని కొనియాడుతున్నాయి. (17-44)ని చూడండి. (ఇబ్నెకసీర్)

2. ఉమ్మీలు అంటే నిరక్షరాస్యులు, వీరిలో చాలా మంది చాదువురాని వారు అంటే అందరివైపు పంపబడ్డారు. అయితే ప్రత్యేకంగా వీరి కొరకు అని అర్థం. (అహ్‌సనుల్ బయాన్)

3. నానుండి మూడు తరాల తర్వాత వారిలో కొంత మంది ఎటువంటి విచారణ లేకుండా స్వర్గంలో ప్రవేశిస్తారు. ఆతరువాత అల్లాహ్ గౌరవనీయుడని, వివెకవంతుడనీ, పేర్కొన్నారు. (ఇబ్నె అబీహాతిమ్)

5. యుదులు తౌరాతును పఠించారు. దాన్ని కంఠస్తం చేసుకున్నారు. కాని దాన్ని అనుసరించలేదు. ప్రవక్త(స) దైవ దౌత్యాన్ని గురించి అందులో పేర్కొనడం జరిగింది. ఆయన చిహ్నాలను గురించి కూడా పేర్కొనడం జరిగింది. ఆయన్ను విశ్వసించమని కూడా గుచ్చి చెప్పడం జరిగింది. ఆయన సత్య ప్రవక్త అని వారికి తెలుసు. కొన్ని ఈర్ష్యాద్వేషాల వల్ల విశ్వసించ లేదు. అందువల్లే వారిని గాడిదలుగా వర్ణించడం జరిగింది. వాళ్ళ వద్ద గొప్పగొప్ప గ్రంథాలు ఉండేవి కాని వాటిలో ఏమందో? వారికి తెలిసేదికాదు. అయితే ఈ ఉదాహరణ. ఇలాంటి వారందరికీ వర్తిస్తుంది. (తైసీరుర్రహ్మాన్)

8. అల్లాహ్(త) ప్రవక్త(స) ద్వారా యుదులను మీరు పాపకార్యాలను చేస్తూ చావుకు భయపడుతున్నారు అయితే అదివచ్చి మీకు అల్లాహ్ ముందు నిలబెడుతుంది. ఆతరువాత మిమ్మల్ని విచారించడం జరుగుతుందని హెచ్చరించడం జరిగింది. (తైసీరుర్రహ్మాన్)

9. మదీనాలో కొందరు ముస్లిములు జుమ సమయంలో కూడా వ్యాపారాన్ని కొనసాగించేవారు. అల్లాహ్(త) జుమహ్‌కొరకు ప్రత్యేకశ్రద్ధ వహించాలని ఆదేశించాడు. అజాన్ అయిన వెంటనే ప్రాపంచిక వ్యవహారాలను వదలి జుమహ్‌లో పాల్గొన వలసిందిగా ఆదేశిస్తూ ఇందులోనే మీకు లాభం ఉందని గుర్తుచేసాడు.

10. జుమనమాజు తర్వాత సంపాదన అర్జించడం ధర్మ సమ్మతం చేయబడింది. జుమ తర్వాత మస్జిద్ ద్వారం వద్దనిలబడి అకాక్ బిన్ మాలిక్ ఓ అల్లాహ్ నేనునీ పిలుపుపై హాజరయ్యాను. నీవిధిని పూర్తి చేసాను. నీ ఆదేశాను సారం ఆహార సంపాదనకు బయలు దేరాను. నన్ను అనుగ్రహించు. ఎందుకంటే నీవే ఆహారం ప్రసాదించే వాళ్ళలో గొప్ప వాడవు అని ప్రార్థించేవారు. (ఇబ్నె అబీహాఅతిమ్). అదేవిధంగా వ్యాపారంలో నిమగ్నమయి కూడా అల్లాహ్‌ను ప్రార్థిస్తూ ఉండాలి. ప్రాపంచిక స్వలాభాలకు పరలోక గొప్పలాభాలను త్యజించరాదు. (ఇబ్నెకసీర్)

11. దీన్ని గురించి బుఖారీ, ముస్లిమ్‌లలో ఉల్లేఖనలు ఉన్నాయి. జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ ఉల్లేఖన :- ఒకసారి ప్రవక్త(స) ఖుత్బా ఇస్తున్నారు. అసమయంలో ఒక వ్యాపారవర్గం ఆహారధాన్యాలను తీసుకువచ్చింది. అది గ్రహించిన మసిద్‌లో ఉన్న వారిలో ఒకరి తర్వాత ఒకరు బయటికి వెళ్ళ సాగారు. చివరికి 12 మంది మిగిలిపోయారు. వారిలో అబూబకర్, ఉమర్‌లు కూడా ఉన్నారు. అప్పుడు ఈ వాక్యం అవతరించింది.

## సూరతుల్ మునాఫిఖూన్ పరిచయం

సూరతుల్ మునాఫి ఖూన్ మదీనాలో అవతరించింది. ఇందులో 11 వాక్యాలు, 2 రుకూలు ఉన్నాయ ఈ సూరహ్‌లో కపటాకారుల గురించి ప్రస్తావించబడింది. మేము విశ్వాసులము అని ప్రజలను నమ్మించేవారు. ప్రవక్త(స) జుమ ఖుత్బా ఇస్తున్నా తమకు తోచినపుడు వెళ్ళిపోయే వారు ఈ సూరహ్‌లో వారి హృదయాలలో ఏముంది తెలియజేయడం జరిగింది. ప్రమాణాలుచేసి ప్రవక్తను నమ్మిస్తున్నారు. అయితే వీరి ప్రమాణాలు అసత్యాలని అల్లాహ్ బట్టబయలు చేసాడు. వీరు తమ ప్రమాణాలను రక్షణ కవచాలుగా ఉపయోగిస్తున్నార. వారు ధన ప్రాణాలు కోరుతూ ఇస్లాం స్వీకరించారు అందువల్లే అల్లాహ్ వారి హృదయాలను మూసివేసాడు. ఇప్పుడు వారు ఆలోచించలేరు అర్థంచేసుకోనూ లేరు.

### 1 – 11 వాక్యాల అనువాదం :-

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

1. ఓ ప్రవక్తా! ఈ కపటులు నీ వద్దకు వచ్చినప్పుడు, "మీరు నిశ్చయంగా అల్లాహ్ ప్రవక్తలే అని మేము సాక్ష్యమిస్తున్నాము" అని అంటారు. అవును, నీవు నిజంగానే ఆయన ప్రవక్తవు అని అల్లాహ్‌కు తెలుసు. కాని ఈ కపటులు వచ్చి అసత్యవాదులని అల్లాహ్ సాక్ష్యమిస్తున్నాడు. 2. వారు తమ ప్రమాణాలను డాలుగా చేసుకున్నారు. మరియు ఈ విధంగా వారు అల్లాహ్ మార్గం అవలంభించకుండా స్వయంగానూ ఆగిపోతున్నారు, లోకాన్ని కూడ ఆపుతున్నారు. వారు చేస్తున్న చేష్టలు ఎంతనీచమైనవి. 3. దీనికంతటికీ కారణం, వారు విశ్వసించిన తరువాత తిరస్కరించటమే. అందుకని వారి హృదయాలపై ముద్రవేయబడింది; ఇక వారు దేనినీ అర్థం చేసుకోరు. 4. వారిని చూస్తే, వారి రూపాలు నీకు ఎంతో అద్భుతంగా ఉన్నట్లు కనిపిస్తాయి. వారు మాట్లాడితే నీవు వారి మాటలను వింటూనే ఉండిపోతావు. కాని వారసలు గోడకు ఆనించబడిన కొయ్యదుంగలవంటివారు. ప్రతి అరుపును వారు తమకు వ్యతిరేకమైనదిగా భావిస్తారు. వారు ఆగర్భశత్రువులు, వారికి దూరంగా ఉండండి. అల్లాహ్ వారిని నాశనం చేయుగాక! వారు ఎలా పెడమార్గం వైపునకు మరలించబడుతున్నారు! 5. వారితో, "రండి, అల్లాహ్ ప్రవక్త మీకొరకు మన్నింపు ప్రార్థన చేస్తాడు" అని పిలిచినపుడు, వారు తల విదిలిస్తారు. వారు పొగరుబోతుతనంతో రాకుండా ఆగిపోవటాన్ని నీవు చూస్తావు. 6. ఓ ప్రవక్తా! నీవు వారి కొరకు మన్నింపు ప్రార్థన చేసినా, చేయకపోయినా, వారి విషయంలో ఒక్కటే; అల్లాహ్ వారిని ఎంతమాత్రం మన్నించడు. అల్లాహ్ దుర్మార్గులకు ఎన్నటికీ సన్మార్గం చూపడు. 7. వారే ఇలా అనేది; "ప్రవక్త అనుచరుల కోసం ఖర్చు పెట్టటం ఆపెయ్యండి అప్పుడు వారు చెల్లాచెదురై పోతారు." వాస్తవానికి భూమిలో, ఆకాశాలలో ఉన్న నిధులకు

سُوْرَةُ الْمُنٰفِقُوْنَ مَدَنِيَّةٌ

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

إِذَا جَاءَكَ الْمُنٰفِقُوْنَ قَالُوْا نَشْهَدُ إِنَّكَ لَرَسُوْلُ اللّٰهِ ۘ
وَاللّٰهُ يَعْلَمُ إِنَّكَ لَرَسُوْلُهٗ ۗ وَاللّٰهُ يَشْهَدُ إِنَّ
الْمُنٰفِقِيْنَ لَكٰذِبُوْنَ ۝ اِتَّخَذُوْٓا أَيْمَانَهُمْ جُنَّةً
فَصَدُّوْا عَنْ سَبِيْلِ اللّٰهِ ۗ إِنَّهُمْ سَآءَ مَا كَانُوْا
يَعْمَلُوْنَ ۝ ذٰلِكَ بِأَنَّهُمْ اٰمَنُوْا ثُمَّ كَفَرُوْا فَطُبِعَ عَلٰى
قُلُوْبِهِمْ فَهُمْ لَا يَفْقَهُوْنَ ۝ وَإِذَا رَأَيْتَهُمْ تُعْجِبُكَ
أَجْسَامُهُمْ ۗ وَإِنْ يَّقُوْلُوْا تَسْمَعْ لِقَوْلِهِمْ ۗ كَأَنَّهُمْ
خُشُبٌ مُّسَنَّدَةٌ ۗ يَحْسَبُوْنَ كُلَّ صَيْحَةٍ عَلَيْهِمْ ۗ هُمُ
الْعَدُوُّ فَاحْذَرْهُمْ ۗ قٰتَلَهُمُ اللّٰهُ ۖ أَنّٰى يُؤْفَكُوْنَ ۝ وَ
إِذَا قِيْلَ لَهُمْ تَعَالَوْا يَسْتَغْفِرْ لَكُمْ رَسُوْلُ اللّٰهِ
لَوَّوْا رُءُوْسَهُمْ وَرَأَيْتَهُمْ يَصُدُّوْنَ وَهُمْ مُّسْتَكْبِرُوْنَ ۝
سَوَآءٌ عَلَيْهِمْ أَسْتَغْفَرْتَ لَهُمْ أَمْ لَمْ تَسْتَغْفِرْ
لَهُمْ ۗ لَنْ يَّغْفِرَ اللّٰهُ لَهُمْ ۗ إِنَّ اللّٰهَ لَا يَهْدِي
الْقَوْمَ الْفٰسِقِيْنَ ۝ هُمُ الَّذِيْنَ يَقُوْلُوْنَ لَا تُنْفِقُوْا
عَلٰى مَنْ عِنْدَ رَسُوْلِ اللّٰهِ حَتّٰى يَنْفَضُّوْا ۗ وَلِلّٰهِ
خَزَآئِنُ السَّمٰوٰتِ وَالْأَرْضِ وَلٰكِنَّ الْمُنٰفِقِيْنَ لَا
يَفْقَهُوْنَ ۝ يَقُوْلُوْنَ لَئِنْ رَّجَعْنَآ إِلَى الْمَدِيْنَةِ

لَيُخْرِجَنَّ الْاَعَزُّ مِنْهَا الْاَذَلَّ ؕ وَلِلّٰهِ الْعِزَّةُ وَلِرَسُوْلِهٖ
وَلِلْمُؤْمِنِيْنَ وَلٰكِنَّ الْمُنٰفِقِيْنَ لَا يَعْلَمُوْنَ ۝ يٰۤاَيُّهَا
الَّذِيْنَ اٰمَنُوْا لَا تُلْهِكُمْ اَمْوَالُكُمْ وَلَاۤ اَوْلَادُكُمْ
عَنْ ذِكْرِ اللّٰهِ ۚ وَمَنْ يَّفْعَلْ ذٰلِكَ فَاُولٰٓئِكَ
هُمُ الْخٰسِرُوْنَ ۝ وَاَنْفِقُوْا مِنْ مَّا رَزَقْنٰكُمْ مِّنْ
قَبْلِ اَنْ يَّاْتِيَ اَحَدَكُمُ الْمَوْتُ فَيَقُوْلَ رَبِّ لَوْلَاۤ
اَخَّرْتَنِيْۤ اِلٰۤى اَجَلٍ قَرِيْبٍ ۙ فَاَصَّدَّقَ وَاَكُنْ مِّنَ
الصّٰلِحِيْنَ ۝ وَلَنْ يُّؤَخِّرَ اللّٰهُ نَفْسًا اِذَا جَآءَ اَجَلُهَا ؕ
وَاللّٰهُ خَبِيْرٌۢ بِمَا تَعْمَلُوْنَ ۝

యజమాని అల్లాహ్‌యే. కాని ఈ కపటులు గ్రహించరు. 8. వారు ఇంకా ఇలా అంటారు, "మనం మదీనా నగరానికి తిరిగి వెళ్లిన తరువాత, మనలోని గౌరవనీయులునీచులను అక్కణ్ణించి వెళ్లగొట్టాలి. వాస్తవానికి గౌరవం అనేది అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకు, విశ్వాసులకు మాత్రమే చెల్లుతుంది. కాని ఈ కపటులు అది ఎరుగరు. 9. ఓ విశ్వాసులారా! మీ సిరిసంపదలూ, మీ సంతానమూ మిమ్మల్ని అల్లాహ్ సంస్మరణ నుండి మరల్చరాదు. ఎవరైతే ఇలా మరల్చబడతారో వారే నష్టానికి గురి అయ్యేవారు. 10. మీలో ఎవరికైనా మరణ సమయం సమీపించి, అతను, "ఓ నా ప్రభూ! నీవు నాకు మరికొంత వ్యవధి ఎందుకివ్వలేదు; నేను దానధర్మాలు చేసి సజ్జనులలో కలిసిపోయేవాణ్ణికదా?" అని వాపోయేపరిస్థితి రాకముందే మేము మీకు ఇచ్చిన ఉపాధినుండి ఖర్చు పెట్టండి. 11. కాని ఎవరి ఆచరణ వ్యవధి అయినా ముగిసిపోయే సమయం ఆసన్నమైనప్పుడు, అల్లాహ్ ఇక అతనికి ఎంతమాత్రం అదనపు వ్యవధి ఇవ్వడు. మీరు చేస్తున్నదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు.

<u>వాక్యాల సంబంధం :-</u> కపటాకారులు ప్రాపంచిక వ్యామోహంలో పడి ఉన్నారని, అందువల్లే సత్యానికి చేరువగా ఉన్నా సత్యాన్ని స్వీకరించ లేక పోతున్నారని. ఆతరువాత కపటాకారుల్లా ప్రాపంచిక వ్యామోహంలో పడి దైవాన్ని మరచిపోరాదని ముస్లిములను హెచ్చరించడం జరిగింది. ఈనాడు అల్లాహ్ ప్రసాదించిన ధనా న్ని అల్లాహ్ మార్గంలో ఖర్చు చేయకపోతే మరణానంతరం పశ్చాత్తా పపడినా ఏంలాభం ఉండదని హెచ్చరించడం జరిగింది. మొదటి రుకూలో కాపట్యానికి కారణం వివరించడం జరిగింది. రెండవ రుకూలో దీన్నుండి తప్పించుకునే ఉపాయం తెలియ జేయబడింది.

<u>1-11 వాక్యాల వ్యాఖ్యానం :-</u>

1- ఓ ప్రవక్తా! కపటకారులు మీ సభల్లో ముస్లిముల్లా ప్రవేశిస్తున్నారు. తమ్ముతాము ముస్లిముల్లా ప్రకటిస్తున్నారు ఈ విధంగా మిమ్మల్ని మోసం చేస్తున్నారు. వారు బహిరంగ పరుస్తున్నది వారి అంతర్యంలో లేదు. (తైసీరుర్రహ్మాన్)

2. వీరు ఎన్ని ప్రమాణాలు చేసినా వారి మాటల్ని సమ్మకండి. వీరి పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించబడింది. వీరు ఇస్లాంను, ముస్లిములను హాని తలపెట్టాలని ప్రయత్నిస్తున్నారు. అంతేకాక వీరు రుజుమార్గానికి దూరంగా ఉంటూ ఇతరులనూ రుజుమార్గానికి దూరం చేస్తున్నారు. వీరు చేస్తున్నవి మహాపాపకార్యాలు. (తైసీరుర్రహ్మాన్)

4. వారి మాటలు ఎంత ఆకర్షణీయమైనవిగా ఉంటాయంటే వినే వాడు వారి వలలోచిక్కు కుంటాడు. అయితే వారి కుట్రలన్నీ బలహీనమైనవే వీరు సామాన్య సంఘటనలకే బెదిరిపోతారు. (33-19) (ఇబ్నెకసీర్)

5. కొంత మంది ప్రవక్త(స) వద్దకు వెళ్ళి క్షమాపణ కోరమని అబ్దుల్లాహ్ బిన్ ఉబయ్‌కి సలహాఇచ్చారు. దానికి అహంకారంగా ప్రవర్తిస్తూ నమాజ్ చదివాను, జకాత్ ఇచ్చాను ఇంకా ముహమ్మద్‌కి సజ్దా చేయడమే మిగిలి ఉంది. అని అన్నాడు అప్పుడు ఈనాలుగు వాక్యాలు అవతరించబడ్డాయి. వీటిలో ఇలాంటి వారి గురించే పేర్కొనడం జరిగింది. (తైసీరుర్రహ్మాన్)

6. అల్లాహ్(త) వారి అవిశ్వాసానికి, కాపట్యానికి తగిన పర్యవసానం గురించి పేర్కొన్నాడు. వారి గురించి నీవు ప్రార్థించినా, ప్రార్థించక పోయినా ఒకటే అని అల్లాహ్(త) తన ప్రవక్తను తెలియపరిచాడు. అంతే కాక ఇటువంటివారికి

అల్లాహ్ రుజామార్గం చూపడని తెలిపాడు. (తైసీరుర్రహ్మాన్)

8. కపటాకారుల నాయకుడు ఇలా అన్నాడు :- అల్లాహ్ ప్రమాణంగా మదీనా వెళ్ళి మనలోని గౌరవనీయుడు మనలోని నీచుడ్ని బహిష్కరిస్తాడు. అయితే గౌరవం కేవలం అల్లాహ్ చేతుల్లోనే ఉందని, అల్లాహ్ ఆయన ప్రవక్తకే, విశ్వాసులకే చెందుతుందని వాడికి తెలియదు. (తైసీరుర్రహ్మాన్)

9. ఎల్లప్పుడు అల్లాహ్‌ను ప్రార్థిస్తూ ఉండమని ముస్లిములను ఆదేశించటం జరిగింది. దన, పుత్రప్రేమలో పడి దైవవిధేయతకు దూరం కారాదని హెచ్చరించబడింది. ఇలా ప్రవర్తించిన వారికి తీర్పు దినం నాడు వారి వల్లే నష్టం వాటిల్లుతుంది. (ఇబ్నెకసీర్)

10. మరణానికి ముందే దైవ మార్గంలో ఖర్చు చేయమని చావువస్తే ఎవరూ ఆపలేరని, అప్పుడు విచారించడం ఏమీ లాభం చేకూర్చ దని ఉపదేశించడం జరిగింది. (ఇబ్నెకసీర్)

11. వారి ఈ కోరిక ఎన్నడూ తీరదు. చావు వస్తే ఒక్క సేకండు కూడా ఆలస్యం జరుగదు. అల్లాహ్‌కు మీరు చేస్తున్నదంతా తెలుసు. అందువల్లే తీర్పుదినంనాడు మీరు చేసిన సత్కార్యాలకు పూర్తి ప్రతి ఫలం ఇవ్వడం జరుగుతుంది. (తైసీరుర్రహ్మాన్)

## సూరతుత్తగాబున్ పరిచయం

ఈసూరహ్ మదీనాలో అవతరించబడినది. ఇందులో 18 వాక్యాలు, 2 రుకూలు ఉన్నాయి ఈ సూరహ్‌లో విశ్వాసం, విధేయత, సందేశం, ఉత్తమ గుణాలు మొదలైన వాటిని గురించి పేర్కొనడం జరిగింది. అదేవిధంగా ప్రాపంచిక జీవితం శాశ్వత జీవితం కాదని, పరలోక జీవితమే శాశ్వతమైనదని గుర్తు చేయడం జరిగింది. సాఫల్యం కోరేవారు అల్లాహ్, ఆయన ప్రవక్త ప్రీతికొరకు ఎలాంటి త్యాగానికైనాసిద్ధం కావాలి. ఇందులో ఎవరినీ పట్టించుకోరాదు. ఒక్కోసారి భార్యాబిడ్డలే ఈ మార్గంలో ఆటంకాలుగా తయారవుతారు. వారి ప్రేమ దాన్నుండి దూరం చేస్తుంది. ఇటువంటి విషయాల పట్ల అప్రమత్తంగా ఉండాలి అని పేర్కొనడం జరిగింది.

**1 – 18 వాక్యాల అనువాదం :-**

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

1. ఆకాశాలలో ఉన్న ప్రతివస్తువూ, భూమిలో ఉన్న ప్రతివస్తువూఅల్లాహ్‌నే స్తుతిస్తోంది. విశ్వసామ్రాజ్యాధిపత్యమూ అయనదే, స్తోత్రమూ ఆయనకే. ఆయనకు ప్రతివస్తువుపై అధికారం ఉన్నది. 2. ఆయనే మిమ్మల్ని సృష్టించాడు, అయినా మీలో కొందరు అవిశ్వాసులుగానూ, మరికొందరు విశ్వాసులుగానూ ఉన్నారు. అల్లాహ్ మీరు చేస్తున్నదంతా చూస్తున్నాడు. 3. ఆయన భూమినీ, ఆకాశాలనూ సత్యం ఆధారంగా సృష్టించాడు, మీకు ఒక రూపాన్ని కల్పించాడు, దానిని చాలా అందంగా రూపొందించాడు. చివరకు మీరు ఆయనవైపునకే మరలవలసి ఉన్నది. 4. భూమిలోనూ, ఆకాశాల్లోనూ ఉన్న ప్రతి వస్తువును గురించి ఆయనకు తెలుసు. మీరు దాచేదీ, మీరు వెల్లడిచేసేదీ, అంతా ఆయనకు తెలుసు. ఆయన హృదయాల స్థితిని సైతం ఎరుగును. 5. పూర్వం సత్యాన్ని తిరస్కరించి, తమ కర్మల దుష్ఫలితాలను చవి చూసిన వారి వృత్తాంతం నీకు చేరలేదా? ముమ్ముందు వారి కొరకు బాధాకరమైన శిక్ష ఉన్నది. 6. ఈ పర్యవసానానికి

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ

يُسَبِّحُ لِلّٰهِ مَا فِى السَّمٰوٰتِ وَمَا فِى الۡاَرۡضِ‌ۚ لَهُ
الۡمُلۡكُ وَلَهُ الۡحَمۡدُ‌ وَهُوَ عَلٰى كُلِّ شَىۡءٍ قَدِيۡرٌ (1)
هُوَ الَّذِىۡ خَلَقَكُمۡ فَمِنۡكُمۡ كَافِرٌ وَّمِنۡكُمۡ مُّؤۡمِنٌ‌ؕ
وَاللّٰهُ بِمَا تَعۡمَلُوۡنَ بَصِيۡرٌ (2) خَلَقَ السَّمٰوٰتِ وَ
الۡاَرۡضَ بِالۡحَـقِّ وَصَوَّرَكُمۡ فَاَحۡسَنَ صُوَرَكُمۡ‌ۚ
وَاِلَيۡهِ الۡمَصِيۡرُ (3) يَعۡلَمُ مَا فِى السَّمٰوٰتِ وَالۡاَرۡضِ
وَيَعۡلَمُ مَا تُسِرُّوۡنَ وَمَا تُعۡلِنُوۡنَ‌ؕ وَاللّٰهُ عَلِيۡمٌۢ
بِذَاتِ الصُّدُوۡرِ (4) اَلَمۡ يَاۡتِكُمۡ نَبَؤُا الَّذِيۡنَ كَفَرُوۡا
مِنۡ قَبۡلُ فَذَاقُوۡا وَبَالَ اَمۡرِهِمۡ وَلَهُمۡ عَذَابٌ
اَلِيۡمٌ (5) ذٰلِكَ بِاَنَّهٗ كَانَتۡ تَّاۡتِيۡهِمۡ رُسُلُهُمۡ
بِالۡبَيِّنٰتِ فَقَالُوۡۤا اَبَشَرٌ يَّهۡدُوۡنَنَا فَكَفَرُوۡا وَ
تَوَلَّوْا وَّاسۡتَغۡنَى اللّٰهُ‌ؕ وَاللّٰهُ غَنِىٌّ حَمِيۡدٌ (6) زَعَمَ

వారు అర్హులు కావటానికి కారణం ఏమిటంటే; వారి వద్దకు వారి ప్రవక్తలు స్పష్టమైన ప్రమాణాలనూ, సూచనలనూ తీసుకుని వచ్చినప్పటికీ, వారు, "మానవులు మాకు మార్గదర్శకత్వం చూపగలరా?" అని అన్నారు. ఈవిధంగా వారు విశ్వసించకుండా తిరస్కరించారు, తమ ముఖాలను తిప్పుకున్నారు. అప్పుడు అల్లాహ్ కూడ వారిని నిర్లక్ష్యం చేశాడు. అసలు అల్లాహ్ ఎవరి అవసరమూ లేనివాడు, తనకు తానే స్తోత్రానికి అర్హుడు. 7. అవిశ్వాసులు తాము మరణించిన పిదప మళ్లీ లేపబడటం అనేది ఎంత మాత్రం జరుగదు అని పెద్ద సవాలు విసిరారు. వారితో ఇలా అను, "కాదు, నా ప్రభువుసాక్షిగా! మీరు తప్పకుండా లేపబడతారు. తరువాత, మీరు ఏమి చేశారో అదంతా మీకు తప్పకుండా తెలియజేయటం జరుగుతుంది. ఇలా చేయటం అల్లాహ్‌కు చాల సులభం." 8 కనుక అల్లాహ్‌నూ, ఆయన ప్రవక్తనూ, మేము అవతరింపజేసిన కాంతినీ విశ్వసించండి. మీరు చేసేదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు. 9. సమావేశపు రోజున ఆయన మీ అందరినీ సమీకరిస్తాడు. అది ప్రజల మధ్య పరస్పర జయాపజయాల రోజు అవుతుంది. ఎవరైతే అల్లాహ్‌ను విశ్వసించి, సత్కార్యాలు చేస్తాడో, అల్లాహ్ అతని పాపాలను ప్రక్షాళన చేస్తాడు. అతనిని సెలయేళ్ళు ప్రవహించే స్వర్గ వనాలలో ప్రవేశింపజేస్తాడు. వారు శాశ్వతంగా వాటిలోనే ఉంటారు. ఇదే గొప్ప విజయం. 10. ఇక ఎవరు తిరస్కరించారో, మా వాక్యాలను తృణీకరించారో, వారు నరకవాసులవుతారు. అందులోనే వారు శాశ్వతంగా ఉంటారు; అది బహుచెడ్డ నివాసం. 11. ఏ అపద అయినా అల్లాహ్ అనుమతి లేనిదే ఎన్నటికీ రాదు. ఎవడు అల్లాహ్‌ను విశ్వసిస్తాడో, అల్లాహ్ అతని హృధయానికి మార్గదర్శకత్వం ప్రసాదిస్తాడు. అల్లాహ్‌కు ప్రతివస్తువును గురించీ తెలుసు. 12. అల్లాహ్‌కు విధేయత చూపండి ప్రవక్తకు విధేయత చూపండి. కాని ఒకవేళ మీరు విధేయతకు విముఖులైతే, మాప్రవక్తపై సత్యాన్ని స్పష్టంగా అందజేసే బాధ్యత తప్ప మరొకటి లేదు. 13. ఆయన అల్లాహ్; అయన తప్ప మరొక దేవుడు లేడు. కనుక విశ్వాసులు అల్లాహ్‌పైనే ఆధారపడాలి. 14. ఓవిశ్వాసులారా! మీ భార్యలలో, మీ సంతానంలో కొందరు మీకు శత్రువులు; వారి విషయంలో అప్రమత్తంగా ఉండండి. ఒకవేళ మీరు ఉపేక్షించి, మన్నిస్తే అల్లాహ్ క్షమించేవాడు కరుణించేవాడూను. 15. మీ సిరి సంపదలూ, మీ సంతానమూ మీకొక పరీక్ష, అల్లాహ్ వద్దనే గొప్ప ప్రతిఫలం ఉంది. 16.

الَّذِيْنَ كَفَرُوْٓا اَنْ لَّنْ يُّبْعَثُوْا ۚ قُلْ بَلٰى وَرَبِّيْ
لَتُبْعَثُنَّ ثُمَّ لَتُنَبَّؤُنَّ بِمَا عَمِلْتُمْ ۚ وَ ذٰلِكَ عَلَى
اللّٰهِ يَسِيْرٌ ۝ فَاٰمِنُوْا بِاللّٰهِ وَرَسُوْلِهٖ وَالنُّوْرِ الَّذِيْٓ
اَنْزَلْنَا ۚ وَ اللّٰهُ بِمَا تَعْمَلُوْنَ خَبِيْرٌ ۝ يَوْمَ يَجْمَعُكُمْ
لِيَوْمِ الْجَمْعِ ذٰلِكَ يَوْمُ التَّغَابُنِ ۚ وَمَنْ يُّؤْمِنْ
بِاللّٰهِ وَيَعْمَلْ صَالِحًا يُّكَفِّرْ عَنْهُ سَيِّاٰتِهٖ
وَ يُدْخِلْهُ جَنّٰتٍ تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ
خٰلِدِيْنَ فِيْهَآ اَبَدًا ۚ ذٰلِكَ الْفَوْزُ الْعَظِيْمُ ۝ وَ
الَّذِيْنَ كَفَرُوْا وَكَذَّبُوْا بِاٰيٰتِنَآ اُولٰٓئِكَ اَصْحٰبُ
النَّارِ خٰلِدِيْنَ فِيْهَا ۚ وَبِئْسَ الْمَصِيْرُ ۝ مَآ اَصَابَ
مِنْ مُّصِيْبَةٍ اِلَّا بِاِذْنِ اللّٰهِ ۚ وَمَنْ يُّؤْمِنْ بِاللّٰهِ
يَهْدِ قَلْبَهٗ ۚ وَاللّٰهُ بِكُلِّ شَيْءٍ عَلِيْمٌ ۝ وَ اَطِيْعُوا
اللّٰهَ وَ اَطِيْعُوا الرَّسُوْلَ ۚ فَاِنْ تَوَلَّيْتُمْ فَاِنَّمَا
عَلٰى رَسُوْلِنَا الْبَلٰغُ الْمُبِيْنُ ۝ اَللّٰهُ لَآ اِلٰهَ اِلَّا هُوَ ۚ
وَعَلَى اللّٰهِ فَلْيَتَوَكَّلِ الْمُؤْمِنُوْنَ ۝ يٰٓاَيُّهَا
الَّذِيْنَ اٰمَنُوْٓا اِنَّ مِنْ اَزْوَاجِكُمْ وَ اَوْلَادِكُمْ عَدُوًّا
لَّكُمْ فَاحْذَرُوْهُمْ ۚ وَاِنْ تَعْفُوْا وَتَصْفَحُوْا وَ تَغْفِرُوْا
فَاِنَّ اللّٰهَ غَفُوْرٌ رَّحِيْمٌ ۝ اِنَّمَآ اَمْوَالُكُمْ وَ
اَوْلَادُكُمْ فِتْنَةٌ ۚ وَاللّٰهُ عِنْدَهٗٓ اَجْرٌ عَظِيْمٌ ۝
فَاتَّقُوا اللّٰهَ مَا اسْتَطَعْتُمْ وَاسْمَعُوْا وَ اَطِيْعُوْا
وَاَنْفِقُوْا خَيْرًا لِّاَنْفُسِكُمْ ۚ وَمَنْ يُّوْقَ شُحَّ
نَفْسِهٖ فَاُولٰٓئِكَ هُمُ الْمُفْلِحُوْنَ ۝ اِنْ تُقْرِضُوا
اللّٰهَ قَرْضًا حَسَنًا يُّضٰعِفْهُ لَكُمْ وَيَغْفِرْ لَكُمْ ۚ

కనుక మీకు సాధ్యమైనంతవరకు అల్లాహ్‌కు భయపడుతూ ఉండండి. వినండి, విధేయత చూపండి; మీ సంపదను ఖర్చుపెట్టండి. ఇది మీకే శ్రేయస్కరం. తమ హృదయలోభత్వం నుండి రక్షణ పొందినవారే సాఫల్యం పొందేవారు, 17. మీరు గనక అల్లాహ్‌కు మంచి రుణాన్ని ఇస్తే ఆయన మీకు దానిని ఎన్నోరెట్లు పెంచి తిరిగి ఇస్తాడు; మీ పొరపాట్లను మన్నిస్తాడు. అల్లాహ్ ఎంతో విలువనిచ్చేవాడు, వివేకవంతుడూను; 18. గోచర అగోచరాలను ఎరిగిన వాడూ, శక్తి సంపన్నుడు, మహా వివేకవంతుడూను.

وَاللّٰهُ شَكُوْرٌ حَلِيْمٌ ۙ عٰلِمُ الْغَيْبِ وَالشَّهَادَةِ الْعَزِيْزُ الْحَكِيْمُ ۧ

<u>వాక్యాల సంబంధం :-</u> ఈవాక్యాల్లో అల్లాహ్(త) మానవున్ని అనవసరంగా సృష్టించ లేదని పేర్కొనడం జరిగింది. అల్లాహ్‌యే ఈవిశ్వానికి సృష్టికర్త, పాలకుడు, పోషకుడు, ఆయనకు అన్ని తెలుసు. అల్లాహ్ ప్రతి ఒక్కరివట్ల వారికి తగిన విధంగా ప్రవర్తిస్తాడు ఎందుకంటే ప్రవక్తలను తిరస్కరించిన జాతులన్నిటిని అల్లాహ్ నాశనం చేసివేసాడు. అదేవిధంగా వచ్చే కష్టనష్టాలన్నీ అల్లాహ్ ఆదేశాను సారమేవస్తాయి. వీటి కారణంగా విశ్వాసులు అల్లాహ్ అవిధేయతకు పాల్పడరాదు. ఎల్లప్పుడూ అల్లాహ్‌నే నమ్ముకోవాలి అల్లాహ్ తప్పకుండా సహాయం చేస్తాడు. కొన్ని సందర్భాలో భార్య బిడ్డలే అల్లాహ్ విధేయతకు అటంకం అవుతారు అందువల్ల వీరి పట్ల అప్రమత్తంగా ఉండాలి.

<u>1-18 వాక్యాల వ్యాఖ్యానం :-</u>

2. అల్లాహ్(త) మానవున్ని గొప్ప ఆకారంలో సృష్టించాడు అతనిలో గొప్ప గొప్ప గుణాలను ఉంచాడు. అయితే వారిలో కొందరు సత్యాన్ని తిరస్కరించి ధిక్కారణకు గురవుతున్నారు. కొందరు అల్లాహ్‌ను విశ్వసిస్తున్నారు. వీరందరూ అల్లాహ్‌నే స్వీకరించి ఉండవలసింది. అల్లాహ్ అనుగ్రహాలను పొంది ఆయనకే కృతజ్ఞులై ఉండ వలసింది. కాని వారు అనేక వర్గాలుగా విడిపోయారు. వాక్యం చివర అల్లాహ్(త) ప్రజలారా! మీరు చేస్తున్నదంతా అల్లాహ్‌కు తెలుసు రవ్వంతైనా అల్లాహ్‌కు కనుమరుగై లేదు. ఆయన తప్పకుండా మీ కర్మలకు తగిన ప్రతిఫలం ప్రసాదిస్తాడు. అని పేర్కొనడం జరిగింది. (తైసీరుర్రహ్మాన్)

3. ఆయనే భూమ్యా కాశాలను సృష్టించాడు, మీ ముఖాలను అందమైన విధంగా తీర్చిదిద్దాడు.

7. ప్రళయం సంభవించడం, మానవులందరూ తిరిగి లేపబడటం, విచారించడం యదార్థం. ప్రజలారా మీకొరకు అల్లాహ్ ఆయన ప్రవక్తలోనే లాభం ఉంది. ఖుర్ఆన్‌ను విశ్వసించండి. దాని వెలుగు అంధకారాలను తొలగించివేస్తుంది. దాని ద్వారా మానవుడు స్వరాన్ని చేరుకుంటాడు. మనం చేస్తున్నదంతా అల్లాహ్‌కు తెలుసునని నమ్మాలి తీర్పుదినం నాడు నరకశిక్ష నుండి తప్పించు కోవాలంటే విశ్వాసం, సత్కార్యాలను అనుసరించాలి. (తైసీరుర్రహ్మాన్)

9. తీర్పుదినం నాడు మానవులందరూ ఒకే మైదానంలో హాజరౌతారు. దైవదూతపిలువగానే అందరూ అతని పిలుపును వింటారు ప్రతిఒక్కరి దృష్టిచివరి వరకు చేరుతుంది. (హూద్ - 103)ను చూడండి. (అహ్సనుల్‌బయాన్)

11. ఇబ్నె అబ్బాస్ ప్రకారం కష్టనష్టాలవల్ల మానవుని విశ్వాసం అధికమవుతుంది. తృఢమైన నమ్మకం ఏర్పడుతుంది. ధృఢమైన నమ్మకం ఏర్పడుతుంది. వచ్చే ఆపదరాకుండా ఉండదు. రానిది వచ్చి ఉండదు. (ఇబ్నెకసీర్)

13. అంటే అల్లాహ్ ఒక్కడే. అల్లాహ్ అక్కరలేని వాడు. ఆయన తప్ప ఇతరులెవ్వరూ ఆరాధనకు అర్హులుకారు. అంటే ఆయన ఏకత్వాన్ని స్వీకరించండి నిర్మలమైన మనస్సుతో ఆయన్నే ఆరాధించండి. ఆయనే నమ్ముకోండి. (9-73) (ఇబ్నెకసీర్)

15. అల్లాహ్ మార్గంలో ధనం ఖర్చు చేయమని ప్రోత్సహిస్తూ మీరు అవుగా చేసే ఆసత్కార్యాలకు మిమ్మల్ని అనేకరెట్లు అధికం చేసి ఇవ్వడం జరుగుతుందని గుర్తుచేయడం జరిగింది. అంతేకాక మీ పాపాలను మన్నించడం కూడా జరుగుతుంది. ఎందుకంటే చిన్న సత్కార్యం చేసినా దానికి అధిక ప్రతి ఫలాన్ని ప్రసాదిస్తాడు ఆఅల్లాహ్.

(తైసీరుర్రహ్మాన్)

## సూరతుత్తలాఖ్ పరిచయం

ఈ సూరహ్ మదీనాలో అవతరించబడింది. ఇందులో 12 వాక్యాలు, 2 రుకూలు ఉన్నాయి. దీని మొదటి వాక్యంలో తలాఖ్ రెండు సార్లు అని పేర్కొనడం జరిగింది. ఇందులో తలాఖ్ ఆదేశాలు ఉన్నాయి. అందుకే దీని పేరు అత్తలాఖ్ అని పెట్టబడింది. అబ్దుల్లాహ్ బిన్ మస్ ఊద్ దీన్ని చిన్న సూరతున్నీసా అని పేర్కొన్నారు. ఇబ్నె అబీహాతిమ్ అనస్ బిన్ మాలిక్ ద్వారా ఇలా ఉల్లేఖించారు:- ప్రవక్త(స) హఫ్సా(ర)ను తలాఖ్ ఇచ్చివేసారు. ఆమెతన తల్లి దండ్రుల వద్దకు వెళ్ళి పోయారు. అప్పుడు ఈ వాక్యం అవతరించింది. ఆమెను తిరిగి తీసుకురమ్మని ప్రవక్త(స)ను ఆదేశించడం జరిగింది. ఎందుకంటే ఆమె అల్లాహ్ ప్రియభక్తురాలు. స్వర్గంలోని ప్రవక్త(స) భార్యల్లో ఆమె ఒకరు. (మజ్మ ఉజ్జవాయిత్ 4-331.) (తైసీరుర్రహ్మాన్)

ముస్లిములారా ఈసూరాలో ఉన్న అల్లాహ్ ఆదేశాలు అల్లాహ్ హద్దులు. వీటిని అధిగమించడం మీకు భావ్యంకాదు వీటిని అధిగమించిన వాడు తనపై అత్యాచారం చేసుకుంటాడు. అల్లాహ్ వారిని శిక్షకు గురిచేస్తాడు.

### 1 - 12 వాక్యాల అనువాదం :-

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

1. ఓ ప్రవక్తా! మీరు గనక స్త్రీలకు విడాకులివ్వవసి వస్తే, వారి విర్ణీతగడువు కొరకు విడాకులివ్వండి, మరియు నిర్ణీత గడవు కాలాన్ని కచ్చితంగా లెక్క పెట్టండి; మీ ప్రభువైన అల్లాహ్‌కు భయపడండి. వారేదైనా స్పష్టమైన చెడుకు పాల్పడితే తప్ప, మీరూ వారిని వారి ఇళ్ళనుండి వెళ్ళగొట్టకూడదు, స్వయంగా వారు కూడ పోకూడదు. ఇవి అల్లాహ్ నిర్ణయించిన హద్దులు. ఎవడు అల్లాహ్ నిర్ణయించిన హద్దులను అతిక్రమిస్తాడో, అతడు స్వయంగా తనకు తానే అన్యాయం చేసుకుంటాడు. మీకు తెలియదు, బహుశా దీని తరువాత అల్లాహ్ ఏదైనా అనుకూల మార్గం చూపించవచ్చు. 2. తరువాత వారి నిర్ణీత గడవు కాలం ముగిసినప్పుడు, వారిని ఉత్తమమైన దీతిలో (మీ వివాహ బంధంలో) ఆపి ఉంచండి లేదా ఉత్తమమైన రీతిలో వారి నుంచి విడిపొండి. మీలో న్యాయశీలురైన ఇద్దరు వ్యక్తులను సాక్షులగా పెట్టుకోండి. (ఓ సాక్షులారా) అల్లాహ్ కొరకు ఉన్నది ఉన్నట్లుగా సాక్ష్యం చెప్పండి. అల్లాహ్‌ను, అంతిమ దినాన్ని విశ్వసిస్తున్న ప్రతి వానికి ఈ విషయాలు బోధించబడుతున్నాయి. ఎవడు అల్లాహ్‌కు భయపడుతూ పని చేస్తాడో, అతనికి అల్లాహ్ కష్టాలనుడి గట్టెక్కే మార్గం చూపుతాడు. 3. ఇంకా అతని ఊహకు కూడ అందనటువంటి మార్గం ద్వారా, అతనికి ఉపాధి ప్రసాదిస్తాడు. అల్లాహ్‌ను నమ్ముకున్నవానికి అల్లాహ్‌యేచాలు. అల్లాహ్ తన పనిని పూర్తి చేసి తీరుతాడు. అల్లాహ్ ప్రతిదానికి ఒక విధి నిర్ణయించి ఉంచాడు. 4. మీ స్త్రీలలో ఎవరైనా ఋతుక్రమం విషయంలో ఆశ వదలుకుంటే వారి విషయంలో మీకేదైనా అనుమానం కలిగితే, అప్పుడు వారి నిర్ణీత గడువు మూడుమాసాలు. ఇదే

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

يٰٓاَيُّهَا النَّبِيُّ اِذَا طَلَّقْتُمُ النِّسَآءَ فَطَلِّقُوْهُنَّ
لِعِدَّتِهِنَّ وَاَحْصُوا الْعِدَّةَ ۚ وَاتَّقُوا اللّٰهَ رَبَّكُمْ ۚ
لَا تُخْرِجُوْهُنَّ مِنْۢ بُيُوْتِهِنَّ وَلَا يَخْرُجْنَ
اِلَّآ اَنْ يَّاْتِيْنَ بِفَاحِشَةٍ مُّبَيِّنَةٍ ۚ وَتِلْكَ
حُدُوْدُ اللّٰهِ ۚ وَمَنْ يَّتَعَدَّ حُدُوْدَ اللّٰهِ فَقَدْ
ظَلَمَ نَفْسَهٗ ۚ لَا تَدْرِيْ لَعَلَّ اللّٰهَ يُحْدِثُ
بَعْدَ ذٰلِكَ اَمْرًا ۝ فَاِذَا بَلَغْنَ اَجَلَهُنَّ
فَاَمْسِكُوْهُنَّ بِمَعْرُوْفٍ اَوْ فَارِقُوْهُنَّ بِمَعْرُوْفٍ
وَّاَشْهِدُوْا ذَوَيْ عَدْلٍ مِّنْكُمْ وَاَقِيْمُوا
الشَّهَادَةَ لِلّٰهِ ۚ ذٰلِكُمْ يُوْعَظُ بِهٖ مَنْ كَانَ
يُؤْمِنُ بِاللّٰهِ وَالْيَوْمِ الْاٰخِرِ ۚ وَمَنْ يَّتَّقِ اللّٰهَ
يَجْعَلْ لَّهٗ مَخْرَجًا ۝ وَّيَرْزُقْهُ مِنْ حَيْثُ لَا
يَحْتَسِبُ ۚ وَمَنْ يَّتَوَكَّلْ عَلَى اللّٰهِ فَهُوَ حَسْبُهٗ ۚ
اِنَّ اللّٰهَ بَالِغُ اَمْرِهٖ ۚ قَدْ جَعَلَ اللّٰهُ لِكُلِّ شَيْءٍ
قَدْرًا ۝ وَالّٰٓـِٔيْ يَئِسْنَ مِنَ الْمَحِيْضِ مِنْ نِّسَآئِكُمْ
اِنِ ارْتَبْتُمْ فَعِدَّتُهُنَّ ثَلٰثَةُ اَشْهُرٍ ۙ وَّالّٰٓـِٔيْ لَمْ
يَحِضْنَ ۚ وَاُولَاتُ الْاَحْمَالِ اَجَلُهُنَّ اَنْ
يَّضَعْنَ حَمْلَهُنَّ ۚ وَمَنْ يَّتَّقِ اللّٰهَ يَجْعَلْ لَّهٗ
مِنْ اَمْرِهٖ يُسْرًا ۝ ذٰلِكَ اَمْرُ اللّٰهِ اَنْزَلَهٗٓ

అజ్ఞ ఇంకా బుతుక్రమం ప్రారంభం కాని వారికి కూడ వర్తిస్తుంది. గర్భిణీ స్త్రీల నిర్ణీత గడువు వారి కాన్పు అయ్యేవరకు ఉంటుంది. ఎవడు అల్లాహ్‌కు భయపడతాడో, అతని వ్యవహారంలో అల్లాహ్ సౌలభ్యం కలుగజేస్తాడు. 5. ఇది అల్లాహ్ ఆజ్ఞ, దానిని ఆయన మీపై అవతరింపజేశాడు. ఎవడు అల్లాహ్‌కు భయపడతాడో, అల్లాహ్ అతని పాపాలను అతినినుండి దూరం చేస్తాడు; అతనికి గొప్ప ప్రతిఫలం ప్రసాదిస్తాడు. 6. వారిని (నిర్ణీత గడువు) మీరు నివసించే చోటనే ఉంచండి, మీకు ఎలాంటి చోటు లభించినా సరే. వారిని ఇబ్బందులపాలు చేయటానికి వేధించకండి. 6. ఒకవేళ వారు గర్భవతులైతే, వారు ప్రసవించే వరకు వారి కోసం ఖర్చుచేస్తూ ఉండండి. తరువాత ఒకవేళ వారు మీకోసం (బిడ్డకు) పాలు పట్టే పక్షంలో, వారి ప్రతిఫలం వారికి ఇవ్వండి. ఉత్తమ రీతిలో (ప్రతిఫలం వ్యవహారాన్ని) పరస్పర సంప్రదింపుల ద్వారా నిర్ణయించుకోండి. కాని ఒకవేళ మీరు (ప్రతిఫల నిర్ణయంలో) ఒకరినొకరు ఇబ్బందుల పాల్జేసుకుంటే, బిడ్డకు మరొక స్త్రీ ఎవరైనా పాలు పట్టాలి. 7. సంపన్నుడైన వ్యక్తి తన అర్థిక స్తోమతను బట్టి ఖర్చుపెట్టాలి. తక్కువ ఉపాధి ఇవ్వబడిన వ్యక్తి, అల్లాహ్ తనకు ఇచ్చిన ధనం నుండే ఖర్చుపెట్టాలి. అల్లాహ్ ఎవరికి ఎంత ఇచ్చాడో, దానికి మించి ఆయన అతనిపై భారం వేయడు. అల్లాహ్, పేదరికం తరువాత సంపన్న స్థితిని ప్రసాదించకపోడు. 8. ఎన్నో పట్టణాలు తమ ప్రభువు ఆజ్ఞలను, ఆయన ప్రవక్తల అజ్ఞలను ధిక్కరించాయి. అప్పుడు మేము వాటి ప్రజలనుండి కఠినంగా లెక్కతీసుకుని, వారిని తీవ్రంగా శిక్షించాము. 9. వారు తాము చేసిన కర్మలను రుచి చూశారు. వారి పర్యవసానం అంతా నష్టమే. 10. అల్లాహ్ వారి కొరకు కఠిన శిక్షను సిద్ధపరచి ఉంచాడు. కనుక విశ్వాసులైన బుద్ధిమంతులారా! అల్లాహ్‌కు భయపడండి. అల్లాహ్ మీ వద్దకు ఒక హితబోధను పంపాడు, 11. ఒక ప్రవక్తను పంపాడు, అతను మీకు స్పష్టమైన మార్గంచూపే అల్లాహ్ వాక్యాలను వినిపిస్తున్నాడు, విశ్వసించి, సత్కార్యాలు చేసే వారిని చీకట్లనుంచి వెలుగులోకి తీసుకురావటానికి. అల్లాహ్‌ను విశ్వసించి మంచి పనులు చేసేవాణ్ణి అల్లాహ్ సెలయేళ్ళు ప్రవహించే స్వర్గవనాలలో ప్రవేశింపజేస్తాడు. వారు అక్కడ కలకాలం ఉంటారు. అల్లాహ్ అటువంటి వ్యక్తి కొరకు మంచి ఉపాధిని ఉంచాడు. 12. సప్తాకాశాలనూ, అలాంటివే ఎన్నో భూమండలాలనూ సృజించినవాడు అల్లాహ్‌యే. వాటిపై

إِلَيْكُمْ ۚ وَمَنْ يَتَّقِ اللَّهَ يُكَفِّرْ عَنْهُ سَيِّئَاتِهِ
وَيُعْظِمْ لَهُ أَجْرًا ۝ أَسْكِنُوهُنَّ مِنْ حَيْثُ
سَكَنْتُمْ مِنْ وُجْدِكُمْ وَلَا تُضَارُّوهُنَّ لِتُضَيِّقُوا
عَلَيْهِنَّ ۚ وَإِنْ كُنَّ أُولَاتِ حَمْلٍ فَأَنْفِقُوا عَلَيْهِنَّ
حَتَّىٰ يَضَعْنَ حَمْلَهُنَّ ۚ فَإِنْ أَرْضَعْنَ لَكُمْ فَآتُوهُنَّ
أُجُورَهُنَّ ۖ وَأْتَمِرُوا بَيْنَكُمْ بِمَعْرُوفٍ ۖ وَإِنْ
تَعَاسَرْتُمْ فَسَتُرْضِعُ لَهُ أُخْرَىٰ ۝ لِيُنْفِقْ ذُو سَعَةٍ
مِنْ سَعَتِهِ ۖ وَمَنْ قُدِرَ عَلَيْهِ رِزْقُهُ فَلْيُنْفِقْ
مِمَّا آتَاهُ اللَّهُ ۚ لَا يُكَلِّفُ اللَّهُ نَفْسًا إِلَّا مَا آتَاهَا ۚ
سَيَجْعَلُ اللَّهُ بَعْدَ عُسْرٍ يُسْرًا ۝ وَكَأَيِّنْ مِنْ قَرْيَةٍ
عَتَتْ عَنْ أَمْرِ رَبِّهَا وَرُسُلِهِ فَحَاسَبْنَاهَا حِسَابًا
شَدِيدًا وَعَذَّبْنَاهَا عَذَابًا نُكْرًا ۝ فَذَاقَتْ
وَبَالَ أَمْرِهَا وَكَانَ عَاقِبَةُ أَمْرِهَا خُسْرًا ۝
أَعَدَّ اللَّهُ لَهُمْ عَذَابًا شَدِيدًا ۖ فَاتَّقُوا
اللَّهَ يَا أُولِي الْأَلْبَابِ ۚ الَّذِينَ آمَنُوا ۚ
قَدْ أَنْزَلَ اللَّهُ إِلَيْكُمْ ذِكْرًا ۝ رَسُولًا يَتْلُو
عَلَيْكُمْ آيَاتِ اللَّهِ مُبَيِّنَاتٍ لِيُخْرِجَ الَّذِينَ
آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ مِنَ الظُّلُمَاتِ
إِلَى النُّورِ ۚ وَمَنْ يُؤْمِنْ بِاللَّهِ وَيَعْمَلْ
صَالِحًا يُدْخِلْهُ جَنَّاتٍ تَجْرِي مِنْ تَحْتِهَا
الْأَنْهَارُ خَالِدِينَ فِيهَا أَبَدًا ۖ قَدْ أَحْسَنَ
اللَّهُ لَهُ رِزْقًا ۝ اللَّهُ الَّذِي خَلَقَ سَبْعَ
سَمَاوَاتٍ وَمِنَ الْأَرْضِ مِثْلَهُنَّ ۖ يَتَنَزَّلُ
الْأَمْرُ بَيْنَهُنَّ لِتَعْلَمُوا أَنَّ اللَّهَ عَلَىٰ كُلِّ

| | |
|---|---|
| అల్లాహ్ ఆజ్ఞ అవతరిస్తూ ఉంటుంది. అల్లాహ్ ప్రతివస్తువుపై అధికారం కలిగి ఉన్నాడనీ, అల్లాహ్ జ్ఞానం ప్రతివస్తువును పరివేష్టించి ఉన్నదనీ మీరు తెలుసుకోవటానికి. | شَىۡءٍ قَدِيۡرٌ ۙ وَّاَنَّ اللّٰهَ قَدۡ اَحَاطَ بِكُلِّ شَىۡءٍ عِلۡمًا |

**వాక్యాల సంబంధం :-** ఈ వాక్యాల్లో తలాఖ్ ఇచ్చి వెంటనే భార్యను ఇంటి నుండి వెళ్ళ గొట్టకూడదు. దాని నియమని బంధనలను పాటించాలి. వీటిని ప్రతి ఒక్కరూ పాటించాలి. అదేవిధంగా అల్లాహ్ ఆదేశాలను తిరస్కరించిన ప్రతి ఒక్కరినీ అల్లాహ్ శిక్షించాడు. చరిత్రలో ఎన్నోసాక్ష్యాలు ఉన్నాయి. అందువల్ల ముస్లిములు ఆయన ప్రవక్తను అనుసరించాలి. వీటి ద్వారా వారు స్వర్గ సుఖాలకు అర్హులవడానికి.

**1-12 వాక్యాల వ్యాఖ్యానం :-**

1. ఇబ్నె అబీహాతిమ్ అనస్ బిన్ మాలిక్ ద్వారా ఇలా ఉల్లేఖించారు :- ప్రవక్త(స) తన భార్య హఫ్సాకు విడాకులిచ్చారు. ఆమె తన పుట్టింటికి వెళ్ళి పోయింది. అప్పుడు ఈ వాక్యం అవతరించింది. ఆమెను తిరిగి తీసుకురమ్మని ఆదేశించడం జరిగింది. ఎందుకంటే ఆమె ఉపవాసాలుంటుంది. రాత్రి ప్రార్థనలు చేస్తుంది. స్వర్గంలో ప్రవక్త(స) భార్యల్లో ఆమె ఒకరు (మజ్మహజ్జవాయిద్ 336-4). అల్లాహ్(త) తన ప్రవక్తను, ముస్లిం సంఘాన్ని ఉద్దేశించి ఆదేశించాడు. ఏకారణం వల్లనైనా తమ భార్యలకు తలాఖ్ ఇచ్చినపుడు అల్లాహ్ ఆదేశాలను దృష్టిలో ఉంచుకోండి. ధర్మ సమ్మతంగా తలాఖ్ ఇవ్వండి. సంభోగించని మాసంలో ఆమెకు తలాఖ్ ఇవ్వండి. బహిష్టుకాలంలో కూడా తలాఖ్ ఇవ్వరాదు. వీటివల్ల గడువును గుర్తించటం కష్టం అవుతుంది. (తైసీరుర్రహ్మాన్)

3. ఈవాక్యంలో వృద్ధుల, యుక్తవయస్సురాని అమ్మాయిల, గర్భిణీల గడువు తెలియజేయబడింది బహిష్టుకాలం రాని వారికి మూడు నెలల గడువు. ఉమ్మె సల్మాఉల్లేఖన్ :- సబీఅ అస్లమ తన భర్త పరమపదించిన తరువాత కేవలం 40 రోజులుకే బిడ్డను కనెను. ఆతరువాత ప్రవక్త(స) ఆమెకు వివాహంచేసారు. (ముత్త ఫకున్ అలైహి).

చివరిగా అల్లాహ్ ఆదేశాలను అమలుపరిచేవానికి అల్లాహ్(త) అతని సమస్యలను సులభతరం చేస్తాడని అదే విధంగా దైవభీతి గలవారిని స్వర్గంలో ప్రవేశింపజేస్తాడని పేర్కొనడం జరిగింది. (తైసీరుర్రహ్మాన్)

6. మీలో ఎవరైనా తన భార్యకు తలాఖ్ (విడాకులు) ఇస్తే గడువు ముగిసే వరకు తన ఇంటిలోనే ఉంచాలి. ఆమెను హింసించరాదు. (ఇబ్నెకసీర్)

7. విడాకులివ్వబడిన స్త్రీ బిడ్డకు పాలుపెడితే, తల్లీ బిడ్డ ఇద్దరి కొరకు ఖర్చుచేయాలి. ఏదిఏమైనా అల్లాహ్(త) శక్తికి మించి బాధ్యతలు అప్పగించడు.

8. దాసులు అల్లాహ్ ఆదేశాలను తిరస్కరించరాదని హెచ్చరించాడు. చాలా జాతులను ఈ కారణంగానే నాశనం చేయిడం జరిగింది.

## సూరతుత్తహ్రీమ్ పరిచయం

సూరతుత్త హ్రీమ్ మదీనాలో అవతరించింది. ఇందులో 12 వాక్యాలు 2 రుకూలు ఉన్నాయి. ఇందులో కూడా శిక్షణ ఇవ్వటం జరిగింది. అన్ని సమయాల్లోనూ దైవాదేశాలకు కట్టుబడి ఉండాలి. ప్రేమలోనూ ద్వేషంలోనూ అల్లాహ్ నిబంధనలను పాటించాలి.

ఇందులో ఒక సంఘటన గురించి సూచించడం జరిగింది. ప్రవక్త(స) జైనబ్ బిన్తె జహష్ వద్ద చాలా పేపటి వరకు ఉండి తెనె త్రాగేవారు. ఇతర భార్యల్లో కొందరు మీరు ఏదో త్రాగివచ్చారని అన్నారు. దానికి నేను తేనె త్రాగను అని ప్రమాణంచేసారు. అప్పుడు ఈవాక్యం అవతరించింది. దీనికి తోడు ప్రవక్త(స) భార్యలను కూడా హెచ్చరించడం జరిగింది. ఎందుకంటే వీరు ముస్లిములందరికీ ఆదర్శవంతులు. మరి భాధ్యతకూడా ఇతరుల కంటే వారిదే అధికం.

చివరిగా నూహ్(అ) ఫిర్ఔన్ల భార్యలను గురించి, మర్యమ్(అ) గురించి పేర్కొని అల్లాహ్ వద్ద పనికి వచ్చేవి కర్మలని హితబోధచేయబడింది.

## 1 – 12 వాక్యాల అనువాదం :-

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

1. ఓ ప్రవక్తా! అల్లాహ్ నీకొరకు ధర్మసమ్మతం చేసిన దానిని నీవు ఎందుకు నిషేదించుకుంటున్నావు? (ఈ విధంగా) నీవు నీ భార్యల సంతోషం పొందగోరుతున్నావా? అల్లాహ్ క్షమించేవాడు, కరుణించేవాడూను. 2. అల్లాహ్ నీ కొరకు నీ ప్రమాణాల పాటింపు నుండి బయటపడే పద్ధతిని నిర్ణయించాడు. అల్లాహ్ మీ యజమాని, ఆయనే అన్నీ తెలిసినవాడు, వివేచనాపరుడూను. 3. ప్రవక్త ఒక విషయాన్ని తన భార్యలలో ఒకామెకు రహస్యంగా చెప్పాడు. తరువాత ఆమె ఆ రహస్యాన్ని వెల్లడించింది. ప్రవక్తకు అల్లాహ్ ఆ విషయాన్ని తెలియజేశాడు. అప్పుడు ప్రవక్త ఆ విషయాన్ని కొంత తెలియజేసి, కొంత తెలియజేయలేదు. ఆ తరువాత ప్రవక్త ఆమెతో ఈ విషయం ప్రస్తావించినప్పుడు ఆమె "మీకీ విషయం ఎవరు తెలియజేశారు?" అని అడిగింది. అప్పుడు ప్రవక్త, "నాకీ విషయాన్ని అన్నీ తెలిసినవాడు, బాగా ఎరిగినవాడు తెలియజేశాడు" అని చెప్పారు. 4. మీరు ఉభయులు పశ్చాత్తాపపడితే (అది మీకే శ్రేయస్కరం). ఎందుకంటే, మీ హృదయాలు బుజుమార్గం నుండి తొలగిపోయాయి, ఒకవేళ ప్రవక్తకు వ్యతిరేకంగా మీరు ముఠా కట్టితే, తెలుసుకోండి, అల్లాహ్ ఆయన యజమాని. ఇంకా జిబ్రీలు, సజ్జనులైన విశ్వాసులందరూ, 5. దైవదూతలందరూ ఆయన సహచరులు, సహాయకులూను. ఒకవేళ మీ అందరికీ ప్రవక్త విడాకులిస్తే, అల్లాహ్ మీకు బదులుగా ఆయనకు మీ కంటె మంచి భార్యలను ప్రసాదిస్తాడు; వారు నిజమైన ముస్లిమ్‌లుగా, విశ్వాసంకలవారుగా, విధేయత చూపేవారుగా, పశ్చాత్తాప పడేవారుగా, ఆరాధన చేసేవారుగా, ఉపవాసం పాటించే వారుగా ఉంటారు, వారు భర్యవిహీనులైనా లేదా కన్యలైనా కావచ్చు. 6. విశ్వాసులారా! మీరు మిమ్మల్నీ, మీ కుటుంబ సభ్యులనూ మానవులు, రాళ్ళు ఇంధనం కాబోయే అగ్ని నుండి కాపాడుకోండి. దానిపై ఎంతో బలిష్ఠులు, అత్యంత కఠినులు అయిన దైవదూతలు నియమించబడీ ఉంటారు; వారు ఎన్నటికీ అల్లాహ్ ఆజ్ఞను ఉల్లంఘించరు, వారు తమకు ఏ ఆజ్ఞ ఇచ్చినా, దానిని పాటిస్తారు. 7. "అవిశ్వాసులారా! ఈనాడు సాకులు చెప్పకండి, మీరు చేస్తూ ఉండిన చేతలకు తగినట్లుగానే మీకు ప్రతిఫలం ఇవ్వబడుతుంది." 8. ఓవిశ్వాసులారా! చిత్తశుద్ధితో కూడిన పశ్చాత్తాపంతో

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

يٰٓاَيُّهَا النَّبِيُّ لِمَ تُحَرِّمُ مَآ اَحَلَّ اللّٰهُ لَكَ ۚ
تَبْتَغِيْ مَرْضَاتَ اَزْوَاجِكَ ۗ وَاللّٰهُ غَفُوْرٌ
رَّحِيْمٌ ۝ قَدْ فَرَضَ اللّٰهُ لَكُمْ تَحِلَّةَ اَيْمَانِكُمْ ۚ
وَاللّٰهُ مَوْلٰىكُمْ ۚ وَهُوَ الْعَلِيْمُ الْحَكِيْمُ ۝ وَ
اِذْ اَسَرَّ النَّبِيُّ اِلٰى بَعْضِ اَزْوَاجِهٖ حَدِيْثًا ۚ
فَلَمَّا نَبَّاَتْ بِهٖ وَاَظْهَرَهُ اللّٰهُ عَلَيْهِ عَرَّفَ
بَعْضَهٗ وَاَعْرَضَ عَنْ بَعْضٍ ۚ فَلَمَّا نَبَّاَهَا بِهٖ
قَالَتْ مَنْ اَنْۢبَاَكَ هٰذَا ۗ قَالَ نَبَّاَنِيَ الْعَلِيْمُ
الْخَبِيْرُ ۝ اِنْ تَتُوْبَآ اِلَى اللّٰهِ فَقَدْ صَغَتْ
قُلُوْبُكُمَا ۚ وَاِنْ تَظٰهَرَا عَلَيْهِ فَاِنَّ اللّٰهَ هُوَ
مَوْلٰىهُ وَجِبْرِيْلُ وَصَالِحُ الْمُؤْمِنِيْنَ ۚ وَالْمَلٰٓئِكَةُ
بَعْدَ ذٰلِكَ ظَهِيْرٌ ۝ عَسٰى رَبُّهٗٓ اِنْ طَلَّقَكُنَّ
اَنْ يُّبْدِلَهٗٓ اَزْوَاجًا خَيْرًا مِّنْكُنَّ مُسْلِمٰتٍ
مُّؤْمِنٰتٍ قٰنِتٰتٍ تٰٓئِبٰتٍ عٰبِدٰتٍ سٰٓئِحٰتٍ
ثَيِّبٰتٍ وَّاَبْكَارًا ۝ يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا
قُوْٓا اَنْفُسَكُمْ وَاَهْلِيْكُمْ نَارًا وَّقُوْدُهَا النَّاسُ
وَالْحِجَارَةُ عَلَيْهَا مَلٰٓئِكَةٌ غِلَاظٌ شِدَادٌ
لَّا يَعْصُوْنَ اللّٰهَ مَآ اَمَرَهُمْ وَيَفْعَلُوْنَ مَا
يُؤْمَرُوْنَ ۝ يٰٓاَيُّهَا الَّذِيْنَ كَفَرُوْا لَا تَعْتَذِرُوا
الْيَوْمَ ۗ اِنَّمَا تُجْزَوْنَ مَا كُنْتُمْ تَعْمَلُوْنَ ۝
يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا تُوْبُوْٓا اِلَى اللّٰهِ تَوْبَةً
نَّصُوْحًا ۗ عَسٰى رَبُّكُمْ اَنْ يُّكَفِّرَ عَنْكُمْ
سَيِّاٰتِكُمْ وَيُدْخِلَكُمْ جَنّٰتٍ تَجْرِيْ مِنْ
تَحْتِهَا الْاَنْهٰرُ ۙ يَوْمَ لَا يُخْزِى اللّٰهُ النَّبِيَّ
وَالَّذِيْنَ اٰمَنُوْا مَعَهٗ ۚ نُوْرُهُمْ يَسْعٰى بَيْنَ

اَيْدِيْهِمْ وَبِاَيْمَانِهِمْ يَقُوْلُوْنَ رَبَّنَآ اَتْمِمْ لَنَا
نُوْرَنَا وَاغْفِرْ لَنَا ۚ اِنَّكَ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ ۝
يٰٓاَيُّهَا النَّبِيُّ جَاهِدِ الْكُفَّارَ وَالْمُنٰفِقِيْنَ
وَاغْلُظْ عَلَيْهِمْ ۚ وَمَاْوٰىهُمْ جَهَنَّمُ ۚ وَبِئْسَ
الْمَصِيْرُ ۝ ضَرَبَ اللّٰهُ مَثَلًا لِّلَّذِيْنَ كَفَرُوا امْرَاَتَ
نُوْحٍ وَّ امْرَاَتَ لُوْطٍ ۚ كَانَتَا تَحْتَ عَبْدَيْنِ مِنْ
عِبَادِنَا صَالِحَيْنِ فَخَانَتٰهُمَا فَلَمْ يُغْنِيَا
عَنْهُمَا مِنَ اللّٰهِ شَيْئًا وَّقِيْلَ ادْخُلَا النَّارَ
مَعَ الدّٰخِلِيْنَ ۝ وَضَرَبَ اللّٰهُ مَثَلًا لِّلَّذِيْنَ
اٰمَنُوا امْرَاَتَ فِرْعَوْنَ ۘ اِذْ قَالَتْ رَبِّ ابْنِ
لِيْ عِنْدَكَ بَيْتًا فِي الْجَنَّةِ وَنَجِّنِيْ مِنْ
فِرْعَوْنَ وَعَمَلِهٖ وَنَجِّنِيْ مِنَ الْقَوْمِ الظّٰلِمِيْنَ ۝
وَمَرْيَمَ ابْنَتَ عِمْرٰنَ الَّتِيْٓ اَحْصَنَتْ فَرْجَهَا
فَنَفَخْنَا فِيْهِ مِنْ رُّوْحِنَا وَصَدَّقَتْ بِكَلِمٰتِ
رَبِّهَا وَكُتُبِهٖ وَكَانَتْ مِنَ الْقٰنِتِيْنَ ۝

అల్లాహ్ వైపునకు మరలండి, అప్పుడు అల్లాహ్ మీ చెడులను మీ నుండి దూరం చేసి, మిమ్మల్ని సెలయేళ్లు ప్రవహించే స్వర్గవనాలలో ప్రవేశింపజేయవచ్చు. అల్లాహ్ తన ప్రవక్తలనూ ఆయనతో పాటు విశ్వసించిన వారినీ అవమానంపాలు చేయని రోజు అదే. వారి కాంతి వారికి అగ్రభాగంలో, వారికి కుడివైపుగా పరుగెత్తుతూ ఉంటుంది. అప్పుడు వారు ఇలా అంటారు, "ప్రభూ! మా కాంతిని మా కొరకు పరిపూర్ణం చెయ్యి; మమ్మల్ని మన్నించు. నీవు ప్రతి దానిపై అధికారం కలవాడవు." 9. ఓ ప్రవక్తా! అవిశ్వాసులతో, కపటులతో పోరాడు, వారి పట్ల కఠినంగా వ్యవహరించు, వారి నివాసం నరకమవుతుంది, అది అతి చెడ్డ నివాసం. 10. అల్లాహ్ అవిశ్వాసుల విషయంలో, ప్రవక్త నూహ్, ప్రవక్త లూత్ ల భార్యలను ఉదాహరణగా పేర్కొంటున్నాడు. వారు సజ్జనులైన మా ఇద్దరు దాసుల వివాహబంధంలో ఉండేవారు. కాని వారు తమ భర్తలకు ద్రోహం చేశారు. వారు అల్లాహ్‌కు ప్రతిగా ఆ స్త్రీలకు ఏమాత్రం ఉపయోగపడలేకపోయారు. వారిద్దరితో, "వెళ్లండి, అగ్నిలోకి వెళ్లే వారితోపాటు మీరూ వెళ్లండి" అని చెప్పబడింది. విశ్వాసుల 11. విషయంలో అల్లాహ్ ఫిరౌన్ భార్యను ఉదాహరణగా పేర్కొంటున్నాడు. అప్పుడు అమె ఇలా ప్రార్థించారు, "ప్రభూ! నా కొరకు నీ వద్ద స్వర్గంలో ఒక గృహాన్ని నిర్మించు. నన్ను ఫిరౌన్ నుండీ, అతని చేష్టలనుండీ కాపాడు, దుర్మార్గపు జాతి నుండి నాకు విముక్తి కలిగించు." 12. ఇంకా ఇమ్రాన్ కుమార్తె మర్యమ్‌ను కూడ ఉదాహరణగా పేర్కొంటున్నాడు ఆమె తన మానాన్ని కాపాడుకున్నారు. ఆ తరువాత మేము ఆమెలోకి మా తరపునుండి ఆత్మను ఊదాము. ఆమె తన ప్రభువు సూక్తులను, ఆయన గ్రంథాలను ధ్రువపరచారు. ఆమె వినయవిధేయతలు గల వారిలో ఒకరు.

## వాక్యాల సంబంధం :-

ఈవాక్యాల్లో తీర్పుదినంనాడు కేవల విశ్వాసం, సత్కార్యాలు మాత్రమే పనికి వస్తాయని పేర్కొనడం జరిగింది. ప్రారంభంలో ప్రవక్త(స) ను అత్మపరిశీలన చేసుకోవాలని, భార్యలకోసం అధర్మ కార్యాలు చేయకూడదని వారించడం జరిగింది. అదేవిధంగా ప్రవక్త(స) భార్యలను కూడా విచారించడం జరిగింది. ఆదర్శవంతులైన వారే ఇలా ప్రవర్తించడం మంచిది కాదని హెచ్చరించడం జరిగింది.

నూహ్(అ), లూత్(అ)ల భార్యలను గురించి పేర్కొంటూ వీరు ప్రవక్తల భార్యలైనప్పటికీ నరకంలో ప్రవేశిస్తారని, వీరికి వ్యతిరేకంగా మర్యమ్, ఫిర్ఔన్ భార్యను గురించి పేర్కొంటూ వీరు స్వర్గంలో ప్రవేశిస్తారని ఎందుకంటే వీరు దైవభీతిపరులని గుర్తు చేయటం జరిగింది.

## 1-12 వాక్యాల వ్యాఖ్యానం :-

1. దీని అవతరణ గురించి రెండు రకాల హదీసులు ఉన్నాయి. ఒకదాని ప్రకారం ప్రవక్త(స) తనేను తీనపై నిషిద్ధంచేసుకున్నారు. మరోదాని ప్రకారం హఫ్సా(ర) యొక్క బానిస స్త్రీని నిషిద్ధంచేసుకున్నారు.

3. తనపై నిషేధించుకున్న విషయం ఎవరికీ తెలియ పర్చకూడదని అన్నారు. కాని ఆమె ఇతరులకు తెలియ పర్చింది అయితే. అయితే ఈ విషయం అల్లాహ్(త) తన ప్రవక్తకు తెలియ జేసాడు. (తైసీరుర్రహ్మాన్)

5. ఈవాక్యంలో హాఫ్సా(ర), ఆయిషహ్(ర)లను హెచ్చరించడం జరిగింది. అంటే ఒకవేళ మీరు ప్రవక్త(స)ను బాధకుగురిచేస్తే ఆయన మీకు తలాఖ్ ఇవ్వవచ్చు. మీకు బదులుగా ఇతరులు ఆయనకు భార్యలుగా వస్తారు. ఈవాక్యం అవతరించబడిన తరువాత వాళ్ళందరూ సంతోషించారు. పరలోకంలో కూడా వీరు ప్రవక్త(స) భార్యలుగా ఉంటారు. (తైసీరుర్రహ్మాన్)

6. ఇందులో విశ్వాసులకు వారి బాధ్యతను గుర్తు చేయటం జరిగింది. తమ ఇంటి వారికి కూడా మంచిశిక్షణ, విధ్య ఇప్పించాలి ఫలితంగా నరకాగ్ని నుండి తప్పించుకుంటారు. అందువల్లే ప్రవక్త(స) పిల్లలు ఏడు సంవత్సరాలకు చేరగానే వారికి నమాజ్ అలవాటు చేయించమని, 10 సంవత్సరాల తర్వాత చదవకపోతే దండించమని ఆదేశించారు. (అహ్సనుల్‌బయాన్)

7. పశ్చాత్తాపం అంటే చేసిన పాపానికి దూరంగా ఉండాలి, చేసిన దానిపై విచారించాలి. ఇకముందు చేయనని నిశ్చయించుకోవాలి. ఒకవేళ ఇతరుల హక్కులను కొల్ల గొట్టి ఉంటే దాన్ని తొలగించాలి. ఇతరులను హింసించి ఉంటే వారిని క్షమాపణ కోరాలి. కేవలం నోటితో పలికితే ఏమీలాభం లేదు. (అహ్సనుల్‌మయాన్)

9-12- అల్లాహ్(త) విశ్వాసుల, అవిశ్వాసులను గురించి రెండు ఉదాహరణలు ఇచ్చాడు, విశ్వాసంవల్ల ఎటువంటినష్టం కలుగదు. అవిశ్వాసం వల్ల ఎటువంటి లాభం చేకూరదు. అని పేర్కొనడం జరిగింది.

★ ★ ★ ★ ★